

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com


visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 29 ఆగస్టు 2017 | విజయవాడ

సంపుటి 10 | సంచిక 298

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : అష్టమి రా. 2.11, నక్షత్రం : అనూరాధ రా. 11.43, వర్జ్యం తె. 5.54 నుంచి
రాహుకాలం: మ. 3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుంచి 9.08 వరకు, తిరిగి రా.11.00 నుంచి 11.45 వరకు సూర్యోదయం: ఉ. 6.05 గం; సూర్యాస్తమయం: సా. 6.29 గం.



నంద్యాలలో బ్రహ్మాండ విజయం

27,466 ఓట్ల మెజారిటీతో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు

మొత్త ఓట్లు : 2,18,858
భూమాకు : 97,076
శిల్పాకు : 69,610
మెజారిటీ : 27,466

- ఉప ఎన్నికలో అధికార పార్టీదే గెలుపు • సంబరాల్లో మునిగిపోయిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు • తొలి రౌండ్ నుంచే భూమా ఆధిక్యం • నాలుగో రౌండ్‌కే తెలిసిపోయిన ఫలితం • 16వ రౌండ్లో మాత్రమే శిల్పాకు ఆధిక్యం • ప్రజల మన్ననలు పొందలేకపోయిన ప్రతిపక్షం • 1500 ఓట్లు దాటలేకపోయిన కాంగ్రెస్



నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రతిష్టాత్మకమైన నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం తెలుగుదేశం పార్టీని వరించింది. తొలి రౌండ్ నుంచి అధికార పార్టీ అభ్యర్థి ఆధిక్యంలో కొనసాగడంతో విజయం సైకిల్‌దేనని స్పష్టమైంది. దీంతో ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆశలు మిగతా 6లో

కంగ్రాట్స్ భూమా
ప్రధాని మోడీ అభినందన 6లో

అధికార పార్టీలకే అందలం

- ఢిల్లీలో ఆమ్ ఆద్మీ, గోవాలో బీజేపీ, ఏపీలో టీడీపీ • బావన నుంచి ఆప్ అభ్యర్థి రామ్ చంద్ర విజయం • పనాజీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ • వాల్పోయి స్థానంలో విశ్వజిత్ రాణె విజయం • ఢిల్లీ ఫలితాల్లో మూడో స్థానానికి పడిపోయిన కాంగ్రెస్



పనాజీ: దేశరాజధాని ఢిల్లీ, గోవా, ఏపీల్లో జరిగిన ఉపఎన్నికల్లో ఓటర్లు అధికార పార్టీకే పట్టంకట్టారు. ఢిల్లీలోని బావన నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఆమ్‌ఆద్మీ పార్టీ విజయం సాధించింది. గోవాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార బీజేపీ ఘన విజయం సాధించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుదేశం విజయ బావుటా ఎగురవేసింది. ఢిల్లీలోని బావన నియోజకవర్గానికి ఆగస్టు 23న ఉప ఎన్నిక జరిగింది. సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఆప్ అభ్యర్థి రామ్ చంద్ర.. తన సమీప ప్రత్యర్థి, భాజపా అభ్యర్థి వేద్ ప్రకాశ్‌పై 24వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. బావన నియోజకవర్గ ఎమ్మెల్యే వేద్ ప్రకాశ్ ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి వైదొలగి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. వేద్ ప్రకాశ్ తన మిగతా 6లో



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రాతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి కోవింద్

డోక్లామ్ కొలిక్కి

- ద్వైపాక్షిక చర్చల్లో కుదిరిన ఒప్పందం • చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకున్నామని ప్రకటన • ఒకేసారి వెనక్కు పోనున్న రెండు దేశాల సైన్యం • చైనా పర్యటనకు ప్రధాని వెళ్లనున్న నేపథ్యంలో ముగిసిన సమస్య • చైనా బలగాలు సరిహద్దులోనే ఉంటాయి • చైనా విదేశాంగ శాఖ సంచలన వ్యాఖ్య

న్యూఢిల్లీ : రెండు నెలలుగా భారత్, భూటాన్, చైనా సరిహద్దు ప్రాంతమైన డోక్లామ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి ఎట్టకేలకు సమసిపోయింది. ఇక్కడ మోహరించిన భారత్, చైనాల సైన్యం ఒకేసారి వెనక్కు మళ్లేలా ద్వైపాక్షిక చర్చల్లో ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకున్నామని పేర్కొంది. ఇక సాధ్యమైనంత త్వరగా సరిహద్దుల్లోని సైన్యాన్ని రెండు దేశాలూ వెనక్కు పిలుచుకోనున్నాయని తెలిపింది. ఈ నెల జూన్‌లో మిగతా 6లో



అన్నాడిఎంకే నుంచి శశికళ, దినకరన్ సస్పెన్షన్

- తీర్మానాన్ని ఆమోదించిన పార్టీ శాసనసభా పక్షం • వ్యతిరేకించిన దినకరన్ వర్గం • పన్నీర్, పళనిలకు కొత్త తలనొప్పి • 40 మంది ఎమ్మెల్యేల జంప్ • కీలక సమావేశానికి హాజరుకాని దినకరన్ వర్గం

11లో



రేపిస్ట్ గుర్మీత్ రామ్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష

రూ.30 లక్షల జరిమానా : పంచకుల సిబిఐ కోర్టు తీర్పు

- గుర్మీత్ బాబాకు శిక్ష ఖరారు
- తీర్పును వెల్లడించిన సీబీఐ న్యాయస్థానం
- కోర్టులో కన్నీరు పెట్టుకున్న గుర్మీత్ సింగ్
- సేవ చేస్తున్నా వదిలేయండి
- శిక్షనైనా తగ్గించండి
- జడ్జిని వేడుకున్న రాక్ స్టార్ బాబా
- శిక్షను హైకోర్టులో సవాల్ చేస్తాం
- రాక్ స్టార్ బాబా న్యాయవాదులు



రోహతక్ : అత్యాచారం కేసులో దోషిగా తేలిన సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు సీబీఐ న్యాయస్థానం సోమవారం శిక్షను ఖరారు చేసింది. గుర్మీత్ సింగ్‌కు కఠినమైన శిక్ష విధించాలని సీబీఐ తరపు న్యాయవాది వాదించిన నేపథ్యంలో కోర్టు ఆయనకు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ. 30 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ శిక్షను న్యాయమూర్తి జగ్ దీప్ సింగ్ రోహతక్ జైలులో ఏర్పాటు చేసిన కోర్టులో ప్రకటించారు. కాగా, అత్యాచారం కేసులో దోషిగా తేలిన సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు శిక్ష ఖరారు నేపథ్యంలో మరోసారి ఏం జరుగుతుందోనన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. పంజాబ్, హర్యానాలతో పాటు ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో కూడా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తనను తాను దేవుడిగా ప్రకటించుకున్న గుర్మీత్ సింగ్ ఇద్దరు సాధ్వీలపై అత్యాచారానికి పాల్పడినట్లు కోర్టు నిర్ధారించిన విషయం విదితమే. శిక్ష ప్రకటించగానే ఆయన కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం గుర్మీత్ బాబా ఆ కోర్టు హాలు నుంచి బయటకు రానంటే రానని పట్టుబట్టాడు. దీంతో ఆయనను పోలీసులు బలవంతంగా బయటకు తీసుకువచ్చారు. ఆయనకు ప్రస్తుతం జైలులోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మరో వైపు మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

చరిత్రాత్మక గెలుపు

- అభివృద్ధి, సుపరిపాలనే ధ్యేయం • వైసిపి ఓటమితో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు • ఏపీకి న్యాయం చేస్తామనే 2014 ఎన్నికల్లో గెలిపించారు • అవకాశవాద రాజకీయాలతో విశ్వసనీయత రాదు • నంద్యాల ప్రజలు అభివృద్ధిని స్వాగతించారు • కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయం మాదే • మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వెలగపూడి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గెలుపు చారిత్రకమైనదని తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. వెలగపూడి సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో వైకాపా ఓటమితో రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే అభ్యర్థిని నిలపకూడదనే సంప్రదాయం తాను ప్రారంభించిందేనన్నారు. కానీ, వెకాపా నేతలు కావాలనే మిగతా 6లో



అంత ఇంతే!



భయపడి ప్రజలు టిడిపికి వేశారా? లేక కాల్చిపారేయండి, ఉరితీయండి అన్నందుకు వేశారా?

రూ.200 కోట్ల గెలుపిది

- ఆ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రండి
- ఆ ఎన్నికల ఫలితాలనే తాము రెఫరండంగా భావిస్తాం
- నంద్యాలలో బాబుది విజయం అనుకుంటే పొరపాటే
- అధికారం అడ్డుపెట్టుకుని ఉప ఎన్నికలో గెలుపు
- నంద్యాల ఉప ఎన్నికలో రూ.200 కోట్లు ఖర్చు చేశారు
- ఉప పోరులో ఓటమిపై వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మా పార్టీ గుర్తుపై గెలిచి, అనంతరం టీడీపీలో చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలు నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆ ఎన్నికలను రెఫరెండంగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం కోసం టీడీపీ రూ.200 కోట్లు ఖర్చుచేసిందన్నారు. ఈ ఎన్నికల రెఫరాండం కాదన్నారు. కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపొందడటం చంద్రబాబు నాయుడి విజయం అనుకుంటే పొరపాటేనని అన్నారు. ఉప ఎన్నికలో వైసీపీకి ఓటు వేసిన ఓటర్లకు, అలాగే ప్రలోభాలు, మిగతా 6లో



హ్యూస్టన్‌లో భారీ వరదలు

చిక్కుల్లో 200 మంది భారతీయ విద్యార్థులు

- హ్యూస్టన్ యూనివర్సిటీ జలమయం • ఆహారం చేరవేసేందుకు మేము ప్రయత్నించాం • బోట్లను ఉపయోగించడానికి అమెరికా కోస్ట్ గార్డ్ అనుమతి నిరాకరణ • సమస్య పరిష్కార దిశగా హ్యూస్టన్ భారత కాన్సులేట్ జనరల్ • ట్వీట్‌లో వెల్లడించిన సుష్మా స్వరాజ్ • సర్వనాశనమైన మహా నగరం





న్యూఢిల్లీ : హరికేన్ హార్వీ మూలంగా భారీగా కురుస్తున్న వర్షాలతో అమెరికాలోని హ్యూస్టన్ యూనివర్సిటీ జలమయమైంది. మెడ వరకు నీటితో నిండిపోయిన యూనివర్సిటీలో భారతీయ విద్యార్థులు 200 మంది చిక్కుకుపోయారని విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ తెలియజేశారు. అక్కడి పరిస్థితిని ఆమె వరుస ట్వీట్‌ల ద్వారా పంచుకున్నారు. వారికి ఆహారం మిగతా 6లో

రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : కడియం



సంగారెడ్డి,మేజర్‌న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పశువుల మార్కెట్ యార్డ్‌ను ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్ రెడ్డి, స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందే పెట్టుబడి రైతుల ఖాతాలో వేయడానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు చేపడుతుందని వెల్లడించారు. వ్యవసాయ భూముల సర్వేను పటిష్టంగా చేపట్టి ఈ పథకం పక్కదారి పట్టకుండా రైతులు సహకరించాలని కోరారు. రైతులను చైతన్య వంతులుగా చేసి క్రాఫ్ కాలనీలు నిర్మిస్తామని . కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు ప్రాజెక్టులు, పంట పెట్టుబడులను, మిషన భగీరథతో శుద్ధి చేసిన తాగునీరు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, రైతులకు సంవృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంటున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఓటు అడగటానికి అవకాశం లేదని వచ్చే ఎన్నికల్లో అన్ని సీట్లు టీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని పేర్కొన్నారు.

ఉత్సాహంగా టీడీపీ నేతల సంబరాలు

- సచివాలయంలో కేక్ కట్ చేసిన చంద్రబాబు
- పలు జిల్లాల్లో బాణాసంచా కాల్చిన కర్యకర్తలు
- విజయంతో కార్యకర్తల్లో కొత్త జోష్

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఉత్కంఠ రేపిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికలో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారు. 27,466 ఓట్ల ఆధిక్యంతో ఆయన ఘన విజయం సాధించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగి తేలాయి. విజయవాడ, గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక విజయం ప్రజలదేనని అన్నారు. ఓటమి భయంతోనే జగన్ ఏకంగా రెండు వారాల పాటు నంద్యాలలో తిష్ట వేసి ప్రచారం చేశారని అయినా ప్రజలు ఆయన్ను తిరస్కరించారన్నారు. నంద్యాల ఫలితంతో గుంటూరులోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి. నేతలు, కార్యకర్తలు పరస్పరం అభినందించుకుంటూ స్వీట్లు పంచుకున్నారు. కార్యకర్తలు బాణాసంచా కాల్చి తమ హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆనందోత్సవంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రామకృష్ణ, దివ్యాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ కోటేశ్వరరావు, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రిని అభ్యంతరకర వ్యాఖ్యలతో దూషించిన జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. వైకాపా మునిగిపోయే పడవని, ఇప్పటికైనా ఆ నేతలు వైకాపాను వీడి తమ భవిష్యత్తు చూసుకోవాలని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ సూచించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. నంద్యాల ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో గెలుపు సాధించినందుకు గుంటూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ హిదాయత్, గుంటూరు తూర్పు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గిరిధర్ మాజీ ఎమ్మెల్సీ జానీ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుంటూ సందడి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాలలో తమ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాయని ప్రకాశంజిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. నంద్యాల ఉపఎన్నిక కాబట్టి పవన్ కళ్యాణ్ తటస్థంగా ఉంటామ్మి ప్రకటించారని, అలాగే నంద్యాలలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా బీజేపీ మద్దతును కూడా తీసుకోలేదని, అయినా 27 వేల ఓట్ల పై చిలుకుతో టిడిపిని నంద్యాల ప్రజలు గెలిపించారన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం మేరకు రానున్న 2019 ఎన్నికల్లో భాజ్పా, జనసేన పార్టీలతో కలిసి పోటీ చేసే అవకాశం ఉందన్నారు. నంద్యాలలో తెదేపా ఘన విజయం సాధించడంతో జిల్లా కేంద్రం ఒంగోలులోని ఆ పార్టీ



కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని హడావిడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నగరంలో భారీగా ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విజయ సంకేతం చూపిస్తూ కార్యకర్తలు నృత్యాలు చేశారు. జగన్ బాబా బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడండి.. భావితరాన్ని రక్షించండి అంటూ ప్లకార్డులతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి, బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారు

మంత్రి పరిటాల సునీత



అనంతపురం,సూర్యప్రతినిధి: అభ్యర్థిని ప్రకటించిన రోజే టీడీపీ భారీ మెజారిటీతో గెలుస్తుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో కలిగిందని మంత్రి పరిటాల సునీత అన్నారు. సోమవారం మంత్రి సునీతా మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీ గెలుపు వైసీపీకి చెంపపెట్టని అన్నారు. అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని, వైసీపీకి చెందిన ఒక్క కౌన్సిలర్ కూడా గెలవరని ధీమా వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో మంచి మెజారిటీతో టీడీపీ గెలుస్తుందని మంత్రి సునీత ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ఇప్పుడే మేలుకోవాలని, ఎందుకంటే జగన్‌ను నమ్ముకున్న నేతలు కూడా జైలుపాలవ్వడం ఖాయమని ఆమె అన్నారు.

శిద్ధా వెంకటేశ్వరరావుకు మదర్ థెరెసా అవార్డు



ఒంగోలు ,సూర్యప్రతినిధి: జిల్లాలో పలుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శిద్ధా వెంకటేశ్వరరావుకు మదర్ థెరెసా అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా వెంకటేశ్వరరావు అవార్డు అందుకున్నారు. ఈయన రైజ్ కళాశాల ఛైర్మన్‌గా, గ్రానైట్ సంఘం ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.సోమవారం శిద్ధా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చేసిన గుర్తుంపుకు అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

శ్రీహరికోటలో పీఎస్ఎల్వీ-సీ39 రిహార్సల్స్



శ్రీహరికోట,సూర్యప్రతినిధి: స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ కోసం రూపొందించిన నావిక్‌ను బలోపేతం చేసేందుకు ఐఆర్ఎన్ఎస్ఎస్ –1హెచ్ ఉపగ్రహాన్ని రోదసిలోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో సిద్ధమైంది. శ్రీహరికోట సతీష్ థావన్ అంతరిక్ష కేంద్రం రెండో ప్రయోగవేదిక నుంచి పీఎస్ఎల్వీ–సీ39 రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. షార్‌లోని వ్యాబ్‌లో రాకెట్‌తో ఉపగ్రహం అనుసంధానం ముగియడంతో ఆదివారం ఉదయం 6.30 గంటలకు రాకెట్‌ను శాస్త్రవేత్తలు నిర్వహించేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేశారు.సోమవారంపీఎస్ఎల్వీ–సీ రిహార్సల్స్ చేశారు. ఇది విజయవంతమైతే మంగళవారం ఎంఆర్ఆర్, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు ఏర్పాట్లు చేసి ప్రయోగానికి ఆమోదం తెలపనున్నారు. అనంతరం 30వ తేదీ మధ్యాహ్నం 1.59 గంటలకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభిస్తారు. 29 గంటలపాటు కౌంట్‌డౌన్‌ను కొనసాగించి 31వ తేదీ సాయంత్రం 6.59 గంటలకు రాకెట్‌ను ప్రయోగిస్తారు.

రైల్వే కోర్టుకు హాజరైన మంత్రులు

తుది తీర్పు 30కి వాయిదా



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్ రోకోలో పాల్గొన్న పలువురు మంత్రులు సోమవారం రైల్వే కోర్టుకు హాజరయ్యారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు సోమవారం రైల్వే కోర్టుకు హాజరయ్యారు. మౌలాలీ రైల్ రోకో కేసులో ఇప్పటికే మంత్రులు పలుసార్లు కోర్టుకు హాజరైన విషయం తెలిసిందే.సోమవారంనాడు కేసును నాలుగు గంటల పాటు విచారించిన న్యాయమూర్తి తుది తీర్పును ఈ నెల 30వ తేదీకి వాయిదా వేశారు. 2011లో తెలంగాణ ఉద్యమం సమయంలో తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు మౌలాలి రైల్వే స్టేషన్‌లో రైల్ రోకో నిర్వహించారు. అప్పట్లో రైల్‌ను నిలిపిన కేసులో 14 మందిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఆరేళ్లుగా ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

జీఎస్టీ వసూళ్లపై కమర్షియల్ శాఖ లెక్కలు

- జూలైలో రూ. 582 కోట్లు!
- రాష్ట్ర జీఎస్టీ ద్వారా సమకూరిన మొత్తం
- కేంద్ర జీఎస్టీ రూ. 372 కోట్లు
- దాదాపు రూ. 700 కోట్ల ఆదాయం తగ్గినట్టు అంచనా

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః జీఎస్టీ అమలులోకి వచ్చిన తొలి నెలలో రాష్ట్ర ఆదాయంలో కొంత మేరకు గండి పడింది. జూలైలో దాదాపు రూ.700 కోట్ల మేర ఆదాయం తగ్గినట్లుగా రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. దీంతో వ్యాట్ అమల్లో ఉన్నప్పుడు వచ్చినంత మేరకు ఆదాయం సమకూరుతుందా.. జీఎస్టీతో రాష్ట్ర ఖజానాకు లాభమా, నష్టమా అనే దానిపై వాణిజ్య పన్నుల శాఖ, ఆర్థిక శాఖ అధికారులు ఓ అంచనాకు రాలేకపోతున్నారు.

రూ.700 కోట్ల లోటు..

ఈ ఏడాది జూన్‌లో వ్యాట్, ఎక్సైజ్ ద్వారా రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.3,100 కోట్ల ఆదాయం సమకూరింది. దేశవ్యాప్తంగా జూలై నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాణిజ్య పన్నుల శాఖ సిద్ధం చేసిన నివేదిక ప్రకారం జూలైలో రాష్ట్ర జీఎస్టీ రూ.582 కోట్లు, కేంద్ర జీఎస్టీ రూ.372 కోట్లు, అంతర్రాష్ట్ర జీఎస్టీ రూ.683 కోట్లు, సెస్ ద్వారా రూ.421 కోట్లు, ఎక్సైజ్ ద్వారా రూ.654 కోట్లు, పెట్రోలియం ద్వారా రూ.720 కోట్లు పన్నుల రూపంలో సమకూరినట్లు వెల్లడైంది. దీంతో కేంద్ర జీఎస్టీ, అంతర్రాష్ట్ర జీఎస్టీ పక్కనబెడితే.. ఎక్సైజ్ ఆదాయంతో కలిపి రాష్ట్ర ఖజానాకు రూ.2,377 కోట్లు జమైనట్లు స్పష్టమవుతోంది. ఈ ఏడాది జూన్‌తో పోలిస్తే దాదాపు రూ.700 కోట్ల లోటు కనిపిస్తోంది. కొంత కలవరపరిచే అంశమైనప్పటికీ.. అంత రాష్ట్ర జీఎస్టీలో రాష్ట్రానికి వచ్చే వాటాతో ఈ లోటు భర్తీ అయ్యే అవకాశాలున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



అంతర్రాష్ట్ర జీఎస్టీలో రాష్ట్రానికి వాటా...

రాష్ట్రంలో అంతర్రాష్ట్ర జీఎస్టీ పద్దు కింద రూ.683 కోట్లు వసూలైంది. ఆయా వస్తువులు, సరుకుల అమ్మకాలు, రవాణా ఆధారంగా ఇది దేశంలోని వివిధ రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది. అదే తీరుగా ఇతర రాష్ట్రాల్లో వసూలైన అంతర్రాష్ట్ర జీఎస్టీలో తెలంగాణకు వాటా సమకూరుతుంది. ఉదాహరణకు తెలంగాణకు చెందిన వారు చాలా మంది హరియాణాలో ఫోర్ వీలర్ వాహనాలు కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకువస్తున్నారు. వీరందరూ అక్కడ అంతర్రాష్ట్ర జీఎస్టీ చెల్లిస్తారు. అంతమేరకు ఆ రాష్ట్రంలో వసూలైన అంతర్రాష్ట్ర జీఎస్టీలో తెలంగాణకు రావాల్సిన వాటా ఖజానాకు జమవుతుంది. ప్రతి మూడు నెలలకోసారి ఈ సర్దుబాటు జరుగుతుందని, అక్టోబర్ నెలాఖరు వరకు ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ వాటాగా వచ్చే అంతర్రాష్ట్ర జీఎస్టీ ఎంత మొత్తం ఉంటుందనేది లెక్క తేలుతుందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు కేంద్ర జీఎస్టీ ద్వారా కేంద్రానికి వచ్చే ఆదాయం పెరిగినా అంతమేరకు రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా కూడా కొంతమేరకు పెరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు జీఎస్టీతో లాభనష్టాలు బేరీజు వేయటం సరికాదని, అక్టోబర్ నెలాఖరున అంచనాకు వచ్చే అవకాశముంటుందని ఆర్థిక శాఖ లెక్కలేసుకుంటోంది.

విద్యార్థులూ సివిల్స్‌పై దృష్టి పెట్టండి



కరీంనగర్ః కొత్త రాష్ట్రమైనప్పటికీ సంక్షేమ కార్యక్రమాల్లో అన్నింటా తెలంగాణా ఆదర్శంగా నిలుస్తోందని నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. కరీంనగర్ జిల్లా రేకుర్తిలోని ఓ కళాశాలలో నిర్వహించిన హరితహారంలో ఆయన పాల్గొన్నారు. మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ, షీ టీం ల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలుతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని ఆయన గుర్తు చేశారు. చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, ఎమ్మెల్యే కమలాకర్‌తో కలిసి మంత్రి హరీష్‌రావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్దులకు మంత్రి పలు సూచనలు చేశారు. విద్యార్దులు కేవలం ఇంజనీర్లు, డాక్టర్ చదువులకే పరిమితమౌతున్నారని.. అలా కాకుండా సివిల్ సర్వీసెస్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఆలిండియా సర్వీసుల్లో తెలంగాణా వాళ్లు చాలా తక్కువగా ఉన్నారని ఆయన అన్నారు. చాలావరకు ఈ సర్వీసుల్లో తమిళనాడు, లేదా ఉత్తరాదికి చెందిన వారే అధికంగా ఉన్నారని అలా కాకుండా తెలంగాణాకు చెందిన వారు కూడా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమ్ముతుందని మంత్రి సూచించారు.

ఏపీకి కేంద్రం 1.25 లక్షల ఇళ్లు మంజూరు

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం శుభవార్త చెప్పింది. కేంద్ర ప్రభుత్వ ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి మరో 1.25 లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఎన్డీయే హయాంలో ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 26 లక్షల ఇళ్లు మంజూరు చేయగా వాటిలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే అత్యధికంగా 21 శాతంతో 5.20 లక్షల ఇళ్లు కేటాయించింది.

తమ అభ్యర్థి గెలుపుకు జగన్,రోజా ప్రవర్తనే కారణం

విశాఖపట్నం,సూర్యప్రతినిధి: నంద్యాల ప్రజలు అభివృద్ధికే ఓటు వేశారని పాయకారావుపేట ఎమ్మెల్యే అనిత అన్నారు.సోమవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్, రోజా ప్రవర్తనే తమ అభ్యర్థి గెలుపుకు ఉపయోగపడ్డాయని ఆమె అన్నారు. ఇంత మెజారిటీ రావడానికి కారణం జగన్ నీచమైన వ్యాఖ్యలు, రోజా మాటలు ఈ రెండు టీడీపీకి ప్లస్ అయ్యాయని అనిత అన్నారు. నంద్యాల ఎన్నికల్లో పరోక్షంగా సహాయం చేసినందుకు జగన్‌కు, రోజాకు అనిత ధన్యవాదాలు తెలిపారు. నంద్యాలలో ఓటమి చవిచూసినా జగన్ మాటతీరు చూస్తుంటే జాలేస్తుందని అన్నారు. అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా ఉప ఎన్నికల్లో గెలుస్తుందని జగన్ మాట్లాడారని, జగన్‌ను సూటిగా ప్రశ్నిస్తున్నా 2012 ఎన్నికల్లో వైఎస్ చనిపోయిన తర్వాత ఉప ఎన్నిక వచ్చిందని అప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని, అప్పుడు వైసీపీ 12, 18 సీట్లు ఎలా తెచ్చుకున్నారని అనిత ప్రశ్నించారు. అందుచేత అధికార బలంతో వస్తుందనుకోవడం పొరపాటని ఆమె అన్నారు. టీడీపీ బాగా డబ్బు ఖర్చుపెట్టి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి గెలిసిందని జగన్ అంటున్నారని, అంటే ప్రజలు డబ్బులు తీసుకుని అధికారపక్షానికి ఓట్లు వేశారంటే ఓటర్లను అవమానిస్తున్నారా? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇది అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజల విజయమని అన్నారు.నంద్యాల ఎన్నిక 2019కి రెఫరెండం అని చెప్పిన జగన్ తన స్కూల్ మూసివేయాలని అనిత ఎద్దేవా చేశారు. వైసీపీ కార్యాలయాలు మూడపడాలని అన్నారు.



నంద్యాలలో ఎంత మెజారిటీ వస్తుందని జగన్ కూడా ఊహించి ఉండరని అనిత అన్నారు. నిన్న, మొన్నటి వరకు నంద్యాల ఉప ఎన్నిక రిఫరెండం అన్న వారు ఇవాళ దీనికి ఏం సమాధానం చెబుతారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. జగన్ సమాధానం చెప్పాలని, లేదంటే వైసీపీ కార్యాలయాలు మూతపడాలని ఆమె అన్నారు.


ప్రజల తీర్పును గౌరవిస్తాం

ఎన్. రఘువీరారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారంనాడొక ప్రకటనను విడుదల చేశారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచా రంలో కాంగ్రెస్ పార్టీని అదరించిన ప్రజలకు రఘువీరారెడ్డి కృజ్ఞతలు తెలిపారు. కానీ ఆ ఆదరణ ఓట్ల రూపంలో కనబడకపోవడానికి కారణం అందరికి తెలిసిన విష యమే. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలను సమీక్షించుకుని మరింత ముందస్తు కార్యచరణతో భవిష్యత్‌లో పనిచేస్తామన్నారు. అధికారంతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు.

రైతుల కోసం మన అమరావతి యాప్



- రాజధానిలో రైతుకే తొలి ప్రాధాన్యం
- రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పులు రావాలి
- నగరాభివృద్ధి ఫలాలు ప్రతి రైతుకూ దక్కాలి
- సీఆర్‌డీఏపై టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని నగరానికి భూములిచ్చిన రైతులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, రాజధాని నగరాభివృద్ధిలో ప్రతి అంశమూ రైతులకు తెలిసేలా సమాచార బ్యాంక్‌ను రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అమరావతి ఎలా రూపుదిద్దుకుంటుందో ప్రతి రైతుకూ తెలిసేలా చైతన్యపరచాలని అన్నారు. అందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని, ప్రపంచంలో ఏ మూలన ఉన్నా అమరావతి వైభవం, నగర నిర్మాణ ప్రణాళిక చిటికెలో తెలిసేలా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. సీఎం చంద్రబాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో రైతు భాగస్వామ్యం కావాలని, వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. రాజధాని ప్రతి నిర్మాణం రైతు త్యాగం ప్రతిబింబించేలా ఉండాలని సీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. ప్రపంచం ఆశ్చర్యపోయేలా 33,500 ఎకరాల భూసమీకరణ రైతు సహకారంతోనే సాధ్యమైందన్న విషయం మర్చిపోకూడదని,తాను అద్భుతమైన రాజధానిని నిర్మిస్తానన్న విశ్వాసంతో ఒక్క పిలుపుతోనే రైతులు స్పందించి తరతరాలుగా ఆ భూములతో ఉన్న అనుబంధాన్ని విడిచి అప్పగించారన్నారు. తనపై వారు ఉంచిన విశ్వాసం వమ్ముచేయనని, ప్రతిక్షణం రైతు అందించిన సహకారాన్ని గుర్తుచేసుకోవాలని, రాజధాని రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పులు రావాలని కోరారు. నగరాభివృద్ధి ఫలాలు భూములిచ్చిన ప్రతి రైతుకూ దక్కాలని, అలాగే అమరావతి అభివృద్ధి ఫలాలు రాష్ట్ర ప్రజలందరికీ దక్కేలా విధానాల రూపకల్పన జరగాలని సీఎం అన్నారు. కాగా, ప్రపంచ శ్రేణి నిపుణులతో అమరావతి అభివృద్ధిలో రైతులకు భాగస్వామ్యం, సహకారంపై చైతన్యం కలిగేలా సదస్సులు నిర్వహిస్తామని సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. నగర నిర్మాణంలో కీలక ఘట్టాలు, భూములిచ్చిన రైతులకు కలిగే ప్రయోజనాల గురించి ఈ సదస్సుల్లో సవివరంగా తెలియజేస్తామన్నారు. ఇప్పటికే రైతులకు 70,732 ప్లాట్లు అందజేశామని సీఎంకు వివరించారు. అమరావతిలో మూడేళ్లలో 40వేల నుంచి 70వేల ఉద్యోగాలు యువతకు లభిస్తాయని, రాష్ట్ర జీడీపీకి రూ.4వేల కోట్లు అదనంగా వచ్చేందుకు అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. వచ్చే 20ఏళ్లలో రాష్ట్ర జీడీపీలో అదనంగా రూ.30వేల కోట్ల వృద్ధికి అమరావతి దోహదం చేస్తుందన్నారు. తద్వారా 11లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

మన అమరావతితో సమగ్ర సమాచారం...

ఏజేఎస్ఏ సంస్థ రూపొందించిన మన అమరావతి యాప్ రాజధాని రైతులకు సమగ్ర సమాచారం అందిస్తుందని, భూముల వివరాలు, ధరలు, అభివృద్ధికి సంబంధించిన వివరాలు అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు తెలిపారు. రైతులు వారికి వచ్చిన ప్లాట్లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవచ్చు, బ్యాంకుల రుణ సహాయం, భవన నిర్మాణ అనుమతుల గురించి తెలుసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ యాప్ వల్ల దళారుల ప్రమేయం లేకుండా వాస్తవ సమాచారం రైతులకు చేరుతుందని చెప్పారు. రైతులు వారి ఆధార్ సంఖ్యను ఎంటర్‌చేసిన వెంటనే వారి భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం వస్తుందన్నారు. అమరావతి నగరంలోని 13 జోన్లలో రైతుల ప్లాట్లు విస్తరించి ఉంటాయని కమిషన్ తెలిపారు. ఏడేళ్లలో రూ.15,672 కోట్లు ఖర్చుచేసి మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ చెప్పారు. కాగా, అమరావతిలో 27 స్వీయసమృద్ధి టౌన్‌షిప్ లు రానున్నాయని ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్ తెలిపారు. సమ్మిళిత అభివృద్ధితోపాటు ఆర్థికాభివృద్ధి కేంద్రంగా మారుతుందని చెప్పారు. రాజధానికి అవసరమైన సమగ్ర ట్రాఫిక్, రవాణా వ్యవస్థల్లో సహకారానికి జైకా సిద్ధంగా ఉందని అన్నారు. దీంతో, రాజధాని అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల పట్ల సీఎం సంతోషం వ్యక్తంచేశారు. 33,500 ఎకరాల భూసమీకరణ విధానంపై హార్వర్డ్ వర్సిటీ అధ్యయనం చేసేందుకు ముందుకురావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

రిజర్వేషన్ల కోసం ఎంతకైనా తెగిస్తాం : ముద్రగడ



కిర్లంపూడి, మేజర్‌న్యూస్ః తమ జాతి ప్రయోజనాల కోసం, రిజర్వేషన్ల కోసం ఎంతకైనా తెగిస్తామని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. ఈ నెల 30న అన్ని జిల్లాల కాపు నేతలతో సమావేశమై, పాదయాత్రతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ఆయన సోమవారం కిర్లంపూడిలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. "ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చమని అడగటం తప్పా?. మేం ఓట్లు వేసింది కొట్టించుకోవాడానికా?. మేము ఏమైనా ఉగ్రవాదులమా?, హామీలను అమలు చేయాలని అడగొద్దా?. ముఖ్యమంత్రి ఏమైనా హిట్లరా?. ఆయన ఏం మాట్లాడినా చెల్లుతుందా?. ఎవరి అనుమతి తీసుకుని చంద్రబాబు బాబ్లీ ప్రాజెక్ట్ వద్దకు వెళ్లారు?. సొల్లు ఉపన్యాసాలతో చంద్రబాబు కాలం వెళ్లదీస్తున్నారు. పట్టిసీమ, పురుషోత్తపట్నం తప్ప చంద్రబాబుకు ఏమీ పట్టవా?. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారా?. మాకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోయినా చూస్తూ ఊరుకోవాలా?. కమీషన్లు తప్ప, ప్రజా సమస్యలు పట్టవా?. మా జాతి ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తాం. రిజర్వేషన్లు సాధించేవరకూ పోరాటం కొనసాగిస్తాం". అని ముద్రగడ స్పష్టం చేశారు. ఎవరికీ లేని ఆంక్షలు తన పాదయాత్రకే ఎందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. నంద్యాల ఉప ఎన్నిక గెలుపుపై ముద్రగడ మాట్లాడుతూ.. అభివృద్ధితో కాదని, అధికార దుర్వినియోగం, డబ్బు పంపిణీతో టీడీపీ గెలిచిందన్నారు

బీసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : బీసీ కమిషన్ చైర్మన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: బీసీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని బీసీ కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు వెల్లడించారు. రాష్ట్రంలో బీసీ కులాల జాబితా వర్గీకరణ, సంచార కులాలు, ఎంబీసీల గుర్తింపు, నొమాడిక్, సెమినొమాడిక్, విముక్త జాతులపై సమగ్ర అధ్యయంలో భాగంగా పలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సుదీర్ఘ సమాలోచనలు జరిపింది. సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో వర్క్‌షాపును నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో అమలులో ఉన్న బీసీ జాబితాలో ఉన్న కులాల అత్యంత వెనుకబడిన వర్గాలను (ఎంబీసీలు) సంచార, తదితర కులాలపై సమగ్రంగా చర్చించారు. జాతీయ స్థాయి లోని కాకాకాలేల్కర్, మండల్ కమిషన్ నివేదికలు, సంచార కులాలకు సంబం దించిన బాలకృష్ణ రెనెకె, ఇడాటె కమిషన్ నివేదికలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన అనంత రామన్, మురళీధర్‌రావు, జస్టిస్ దాళ్వా సుబ్ర హ్మణ్యం నివేదికలలోని సిఫారసులను, తమిళనాడు రాష్ట్రానికి చెందిన సత్య నాథన్, జస్టిస్ జనార్దనమ్ కర్ణాటకకు చెందిన హావనూర్ కమిషన్, ఓ. చిన్నప్పరెడ్డి, వెంకటస్వామి కమిష న్‌లు, కేరళకు చెందిన కుమార పిళ్లై, దామోదరన్, తదితర కమిషన్ నివేది కల ను, సిఫారసులపై ఈ సమావేశం సుదీర్ఘంగా సమీక్షించింది. బీసీల అభివృద్ధి కోసం వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను ఈ సందర్భంగా పరిశీలించారు.

పీకే ఏమయ్యాడు?

• తొలి ఉప ఎన్నికలోనే పారని పాచిక • ఇక వచ్చే సాధారణ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపగలడు ? • పీకేనే నమ్ముకొన్న వైసీపీ నాయకత్వం • అదే కొంపముంచిందో ? • రెడ్లను నమ్ముకొని సగం మునిగిన వైసీపీ • బడుగు వర్గాలు దూరం ? • ఉత్తరాదికి భిన్నంగా దక్షణాది పరిస్థితులు • పీకే బృందం ఎంత వరకు నెగ్గుకు రాగలదు ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: గత సాధారణ ఎన్నికల్లో కేవలం 1.8శాతం ఓట్లతో అధికారానికి దూరమైన వైసీపీని 2019లో గద్దెనెక్కించేందుకు దిగుమతి అయిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ దక్షణాధిని తొలిసారిగా పార్చిన పాచిక పారలేదా...? ఇక వచ్చే ఎన్నికల్లో ఆయన పాచిక పారుతుందా అన్నది ఇప్పుడు ఏపీ రాష్ట్ర రాజకీయాలలో హాట్‌టాపిక్‌గా మారింది. ఉత్తరాధిన ప్రధాని నరేంద్రమోడీ, బీహార్, పంజాబ్ ఎన్నికల్లో తన ప్రభావాన్ని చూపిన ప్రశాంత్ కిశోర్ వైసీపీ ఆహ్వానం మేరకు తొలిసారిగా దక్షణాధిలో కాలు మోపారు. దీంతో ప్రశాంత్ కిశోర్ ఏపీ రాష్ట్ర రాజకీయాలలో తనదైన మార్క్‌ను ప్రదర్శిస్తారు అన్న ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఆయన వ్యూహాలకు నంద్యాల ఉప ఎన్నికల్లో పెద్ద దెబ్బే తగిలిందని చెప్పవచ్చు. నంద్యాల ఉప ఎన్నికల్లో పరాజయం ఒక వైసీపీకే కాకుండా ఆ పార్టీకి వ్యూహకర్తగా వచ్చిన ప్రశాంత్ కిశోర్ ప్రతిభకు కూడా ఓ సవాల్‌గా మారిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఉత్తరాధి పరిస్థితులకు దక్షణాధి పరిస్థితులకు వ్యత్యాసం చాలా ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ వ్యత్యాసాలను గమనించడంలో ప్రశాంత్ కిశోర్ విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇకపై వైసీపీలో ప్రశాంత్ కిశోర్ పాత్రను ఆ పార్టీ సీనియర్ నేతలు ఇక ఏ మేరకు అంగీకరిస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. పీకే రాకతో వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పార్టీ వ్యవహారాలలో సీనియర్ల పాత్రను పూర్తిగా విస్మరిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పీకే వల్ల వైసీపీ ఇబ్బందుల్లో పడటమే కాదు ఆయన స్వతహాగా నంద్యాల ఓటమి బాధ్యతను కూడగట్టుకొన్నారన్న వాదన ఫ్యాన్ పార్టీలో నెలకొంది.

ఎక్కడ లెక్క తప్పింది....?

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తొలినుంచి కంచుకోటగా రాయలసీమ జిల్లాలు ఉన్నాయి. అందులోనూ గత 2014 సాధారణ ఎన్నికల్లో కర్నూలు జిల్లాలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 ఎమ్మెల్యే సీట్లు, రెండు ఎంపీ సీట్లతో మెజార్టీ సీట్లు వచ్చాయి. సాధారణంగానే నంద్యాల ఉప ఎన్నికల్లోనూ వైసీపీదే జోరు అన్నంతగా ప్రచారం సాగింది. అంతేకాకుండా నంద్యాల ఉప ఎన్నికల్లో 13 రోజులు మకాం వేసి మరీ జగన్ ప్రచారం చేశారు. గెలుపుపై టీడీపీ ఎంత ధీమాను ప్రదర్శించిందో వైసీపీ కూడా అంతే ధీమాను ప్రదర్శించింది. కానీ అనూహ్యంగా టీడీపీ భారీ మెజార్టీతో గెలవడం వైసీపీని కలవర పెడుతోంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సలహాల మేరకు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో జగన్ ప్రసంగాలు సాగాయని ప్రచారం సాగుతోంది. కేవలం ప్రశాంత్ కిశోర్ సలహాలు, తనకు పట్టుగొమ్మలుగా ఉండే రెడ్డి సామాజిక వర్గాన్ని నమ్ముకొని వైసీపీ ఇతర సామాజిక వర్గాలను విస్మరించడం, తమ ఓటమికి కారణమయ్యే కారణాలను గుర్తించడంలో విఫలమైందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయాన్ని అంతర్గతంగా వైసీపీ వర్గాలు ధృవీకరిస్తున్నాయి. నంద్యాల ఉప ఎన్నికల్లో తమ అతివిశ్వాసమే తమ కొంప ముచ్చిందని, పార్టీలోని సీనియర్ల సలహాల కంటే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సూచనలకే పార్టీ నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని వైసీపీ నేతలు పేర్కొంటున్నాయి. దక్షణాధి రాష్ట్రాలలో అందులోనూ ఏపీ రాష్ట్ర రాజకీయాలు ఏ మాత్రం పరిచయంలేని ప్రశాంత్ కిశోర్ తమ పార్టీని ఎలా గట్టెక్కించగలడని గతంలోనూ స్వయంగా జగన్ సమక్షంలో కొందరు పార్టీ నేతలు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. అయినాను నంద్యాల ఉప ఎన్నికలతోపాటు వచ్చే సాధారణ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రశాంత్ కిశోర్ సలహాలకే జగన్ ప్రాధాన్యత ఇచ్చారని వైసీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒక్క నంద్యాల ఉప ఎన్నికలోనే తన సత్తా చూపలేని ప్రశాంత్ కిశోర్ ఇక వచ్చే సాధారణ ఎన్నికల్లో తమను ఏమాత్రం గట్టెక్కించగలడని వైసీపీ వర్గాలు వాపోతున్నాయి. రాయలసీమ జిల్లాలో రెడ్డి సామాజికవర్గం ప్రభావం ఎక్కువ. కర్నూలుజిల్లాలలోనూ ఈ వర్గం సహకారంపైనే జగన్ ఎక్కువగా విశ్వాసం పెట్టుకోవడంతోపాటు ప్రశాంత్ కిశోర్ సలహాలను తూచాతప్పకుంగా పాటిస్తూ జనాభాలో మెజార్టీగా ఉన్న వెనకబడిన వర్గాలను ఆయన విస్మరించారు అన్న వాదన ఆయన సొంత పార్టీలోనే వ్యక్తమవుతోంది. ఈ కారణాలనే తమ పార్టీని ఓటమికి గురిచేశాయని వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇకనైనా ప్రశాంత్ కిశోర్‌పైనే పూర్తిగా ఆధారపడకుండా రాజకీయ అనుభవమున్న పార్టీలోని సీనియర్ల సలహాలు జగన్ పాటిస్తే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.



ప్రశాంత్ కిశోర్ గెలుపు గుర్రాలు తయారు చేయగలడా...?

ఉత్తరాధిన జరిగిన కొన్ని ముఖ్య ఎన్నికల గెలుపులో ప్రశాంత్ కిశోర్ పేరు వినిపించేది. దక్షణాధిన ఆయన జోరు అదే తరహాలో కొనసాగుతుందా అన్న చర్చ సాగుతున్న తరుణంలోనే నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమితో దక్షణాధిన తన తొలి పరాజయాన్ని పీకే నమోదు చేశారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ పరిస్థితిని గట్టేక్కించడంతోపాటు గెలుపు గుర్రాలు ఎవరూ అన్నది తేల్చేందుకు పీకే బృందం గత కొద్ది రోజులుగా జిల్లా పర్యటనలు చేస్తోంది. కానీ నంద్యాల ఉప ఎన్నికలో ఓటమి నేపథ్యంలో ఇకపై వైసీపీలో ఆయన నివేదికలకు, సలహాలకు ప్రాధాన్యత ఉంటుందా...? ఆయన రూపొందించిన గెలుపు గుర్రాల జాబితాను పార్టీలో అంగీకారం లభిస్తుందా అన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

ప్రజా తీర్పును గౌరవిస్తాను

శిల్పా మోహన్‌రెడ్డి



నంద్యాల, మేజర్‌న్యూస్‌: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక తీర్పుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి స్పందించారు. నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లకు టీడీపీ భారీగా డబ్బు పంచడం, భూమా నాగిరెడ్డి చనిపోయిన సానుభూతి వల్ల ఆ పార్టీ అభ్యర్థికి విజయం లభించ డానికి కారణం కావొచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. నంద్యాలలో చేపట్టిన అభివృద్ధి వల్లే టీడీపీకి ఓట్లు పడ్డాయన్న వాదనను తాను విశ్వసించడం లేదని చెప్పారు. అనారోగ్యం, మలేరియా ఫీవర్ వల్ల 28 రోజులు తాను ప్రజల్లోకి వెళ్లలేక పోయానని, అయితే, ఆ ప్రభావం పడలేదని అనుకుంటున్నట్టు చెప్పారు. ఏదిఏమైనా ప్రజాతీర్పును గౌరవిస్తానని ఆయన చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికలో పార్టీ నేతలు, కార్యకర్తలు శాయశక్తులా కృషి చేశారని తెలిపారు. ఉప ఎన్నిక ఫలితాన్ని విశ్లేషించుకుంటామని ఆయన చెప్పారు.

జగన్‌కు పెళ్లి రోజు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే రోజా



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి ఆ పార్టీ ఎమ్మెల్యే రోజా శుభాకాంక్షలు తెలిపారు. నేడు జగన్-భారతి పెళ్లి రోజు కావడంతో సోమవారం నాడు ఆ దంపతుల ఫొటోను షేర్ చేస్తూ ఈ రోజు శుభ వివాహ దినోత్సవం సందర్భంగా జననేత జగనన్నకు మరియు భారతి వదినమ్మకు హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు అని రోజా ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. రోజా తన ప్రొఫైల్ పిక్ కూడా జగన్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఫొటోను పెట్టారు.

నంద్యాలలో ప్రజా తీర్పును గౌరవిస్తాం

బొత్స సత్యనారాయణ



విజయనగరం, మేజర్‌న్యూస్‌: నంద్యాల్లో ప్రజా తీర్పును గౌరవిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ ఓటమిపై ఆయన సోమవారం నాడు స్పందించారు. టీడీపీ ప్రలోభాలకు పాల్పడి ఈ ఎన్నికల్లో గెలిచిందని విమర్శించారు. ఈ ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు ప్రవర్తించిన తీరు అభ్యంతరకరమని చెప్పారు. టీడీపీ నేతలు రోడ్లపై మరణాయుధాలతో తిరిగితే కూడా ఎలాంటి చర్యలు లేవని ఆక్షేపించారు. చంద్రబాబుకు మాత్రం భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.

కొంపముంచిన అర్థబలం 2014లోనూ అదే శాపం



• వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమా ?
• 2019 ఎన్నికల్లోనైనా జగన్ ఎత్తుగడ మారనున్నదా ?
• నంద్యాల ఉప పోరులో ఓటమితో వ్యూహం మార్చనున్నారా ?
• కొత్త వ్యూహాన్ని తన పాద యాత్రతోనే అమలు చేస్తారా?
• సామాజిక వర్గాల సమీకరణపైనే ప్రత్యేక దృష్టి
• అభ్యర్థి ఎంపిక కూడా ఇక ప్రధానం అన్న యోచన ?
• పాదయాత్రలో నవరత్నాలపై విస్తృత ప్రచారం
• ప్రభుత్వ వైఫల్యాలపైనా విస్తృత ప్రచారం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: వైసీపీకి జనాధరణ కలిగిన నేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉన్నా ఆ పార్టీ ఓటమికి అర్థబలమే కొంపముచ్చిందా...? గత సాధారణ ఎన్నికల్లోనూ వైసీపీ కేవలం 1.8శాతం అనగా ఐదున్నర లక్షల ఓట్ల తేడాతో అధికారానికి దూరమవ్వడం కూడా ఈ అర్థబలం లోపమేనన్నది రాజకీయ వర్గాలలో ఉన్న అభిప్రాయం. దేశంలోనే అత్యంతర ఖరీదైన ఎన్నికగా నంద్యాల ఉప ఎన్నిక నిలిచిందని మీడియాలోనూ ప్రత్యేక కథనాలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో నోట్లు వరదై పారాయని కూడా విమర్శలున్నాయి. అయితే ఈ నోట్ల తాకిడి విషయంలో ప్రత్యర్థులతో వైసీపీ నాయకత్వం పోటీపడలేకపోయిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. కేవలం పీకే సలహాలు, సూచనలపై ఆధారపడి ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లిన వైసీపీ నాయకత్వం అర్థబలం యొక్క ప్రాముఖ్యతను గ్రహిస్తేనే వచ్చే ఎన్నికల్లోనైనా గట్టెక్కుతుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఈ వాస్తవాన్ని గ్రహించకపోతే ఎంత జనాధరణ ఉన్నా జగన్ పార్టీ గట్టెక్కడం కష్టమేనని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజల్లో తమకు ఆదరణ ఉంది ఎలాంటి ఆర్థిక వనరులు ఖర్చుచేయాల్సిన అవసరంలేదని వైసీపీ నాయకత్వం మొండిగా పోవడం కూడా ఓటమికి కారణాలలో ప్రధానంగా ఒక్కటి అని ఆ పార్టీ నేతలు వాపోతున్నారు. గత 2014 ఎన్నికలలోనూ టీడీపీ విజయానికి, వైసీపీ ఓటమికి అర్థబలం కూడా ప్రధానం కారణమని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఖర్చుపెట్టేందుకు వైసీపీ నాయకత్వం స్వయంగా ముందుకు రాకపోవడంతో ఓటమి పాలయ్యామని ఆ పార్టీ నేతలే ధృవీకరిస్తున్నారు. రాష్ట్రవిభజన నిర్ణయం వల్ల టీడీపీలోకి అప్పటి కాంగ్రెస్ నేతలు మెజార్టీగా సైకిల్ ఎక్కారు. అలా సైకిల్ ఎక్కిన నేతలలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా ఎంపీలుగా, ఉన్నత పదవుల్లో ఉన్నవారే అధికంగా ఉన్నారు. దీంతో టీడీపీ తరపున అర్థబలం లోపం ఎక్కడా కనిపించలేదన్నది ఓ వాదన. కానీ 2014లో వైసీపీ తరపున బరిలోకి దిగిన వారంతా కొత్త నేతలు, ఆర్థికంగా అంతబలంలేని వారు అధికంగా ఉండటం వారికి అర్థబలం పార్టీ నాయకత్వం నుంచి అందకపోవడంతో ఆ పార్టీ ఓటమి పాలమైందని రాజకీయ విశ్లేషకులు సైతం పేర్కొన్నారు. వేడి నీళ్లకు చల్ల నీళ్లు అన్నట్లుగా జన ఆధరణ ఎంత ఉన్నా ఈ నాటి ఎన్నికల్లో అర్థబలం ప్రధానంగా మారిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వైసీపీకి అర్థ బలం లేదా...?

నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి వల్ల ఇకనైనా అర్థబలం ప్రదర్శించడంలో వైసీపీ నాయకత్వం మారుతుందా అన్న చర్చ ఆ పార్టీలోనే సాగుతోంది. అదే సందర్భంలో పార్టీ అధ్యక్షుడి తీరు మారుతుందా అన్నది కూడా వైసీపీలో చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌ను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దిగుమతి చేసుకొన్నారు. పీకే దిగుమతి అన్నది పెద్ద మొత్తంలో ఖర్చుతో కూడుకొన్నదేనని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇలా ఎవరికో తన అర్థిక హంగులు ఇచ్చే కంటే సొంత పార్టీ నేతలకే ఆ హంగులు అద్ది వైసీపీ నాయకత్వం ఎన్నికల బరిలోకి దిగించితే ఫలితాలు మరోలా ఉంటాయని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం పీకే సలహాలకే పరిమితమై సీనియర్లను పక్కనెట్టడం పార్టీకి ఉన్న ప్రధాన లోపమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. గతంలోనూ పార్టీ సీనియర్ల అభిప్రాయాలకు తమ పార్టీ నాయకత్వం ప్రాధానత్య ఇవ్వకపోవడం వల్లే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా టీడీపీని ఎదుర్కొనే స్థాయిలో తాము ఎదగలేకపోయామని వైసీపీ నేతలు చెబుతున్నారు.

పాదయాత్రతోనైనా క్షేత్రస్థాయి నేతలతో వాస్తవ పరిస్థితులను గ్రహించి అర్థబలంపై పార్టీ అధినేత దృష్టిసారిస్తే ప్రయోజనం ఉంటుందని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. పార్టీ గెలుపునకు అర్థబలం ప్రాముఖ్యత ఎంతవరకు అవసరమో క్షేత్రస్థాయిలో ఉన్న నేతలకు బాగుగా తెలుస్తుందని, ఈ విషయాన్ని ఆ స్థాయి నేతలతోనే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గ్రహిస్తే బాగుంటుందని వారు పేర్కొన్నారు. ఇదిలావుంటే నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమితో వైసీపీ నాయకత్వం తీరు మారే దిశగా ఉన్నట్లు సమాచారం. ఇకపై సీఎం చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేసే కంటే ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లడం మంచిదన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమైనట్లు సమాచారం. అదే సందర్భంలో వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వం వస్తే నవరత్నాలను తీసుకొస్తామని, వాటి వల్ల అన్ని సామాజిక వర్గాలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తామని వైసీపీ సీనియర్ నేత ఒకరు పేర్కొన్నారు. ఈ నంద్యాల ఉప ఎన్నికల్లో కొన్ని సామాజిక వర్గాలను విస్మరించామన్న అభిప్రాయం తమకూ ఉందని, వాటిని సరిచేసుకొంటామని కూడా ఆయన చెప్పారు.

గోస్పాడులో వైసీపీ ఓటమికి కారణం ఆయనేనా ?



నంద్యాల: గోస్పాడు మండలంలోని ఓటర్లు వైసీపీని నట్టేట ముంచారు. గోస్పాడుపై జగన్ పెట్టుకున్న ఆశలు అడిఆశలయ్యాయి. నియోజక వర్గంలో అత్యధికంగా ఓటర్లు ఉన్న మండలం కావడంతో టీడీపీ, వైసీపీ రెండు పార్టీలు మండలంలో విస్తఎతంగా ప్రచారం చేశాయి. 2009 ముందు వరకు గోస్పాడు మండలం ఆళ్లగడ్డ నియోజక వర్గంలో ఉండేది. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఆ మండలాన్ని నంద్యాల నియోజకవర్గంలో కలిపారు. 2014 ఎన్నికల్లో భూమా నాగిరెడ్డి వైసీపీ తరువున పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో భూమాకు ఒక్క గోస్పాడు మండలంలోనే 5000 పైచిలుకు ఓట్ల మెజార్టీ వచ్చింది. ఆ తర్వాత జరిగిన రాజకీయ సమీకరణాల్లో భాగంగా భూమా నాగిరెడ్డి టీడీపీలో చేరారు. అయితే భూమా నాగిరెడ్డి టీడీపీలో చేరినా... ఆయన అనుచరులు మాత్రం ఏ పార్టీలో చేరకుండా తటస్థంగా ఉన్నారు. అందువల్ల వైసీపీ తమ ఓటు బ్యాంక్ చెక్కుచెదలేదనే విశ్వాసం ఉండేది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సైతం తాను చేయించిన సర్వేలో గోస్పాడు మండలంలో వైసీపీ ఓటు బ్యాంక్ చెక్కుచెదరలేదని వైసీపీ శ్రేణులకు రిపోర్టు ఇచ్చినట్లు సమాచారం! పీకే ఇచ్చిన భరోసాతో నంద్యాల గెలువుపై కీలకంగా మారిన ఈ మండలంలో వైసీపీ విస్తఎతంగా ప్రచారం చేసింది. అయితే ఇక్కడే వైసీపీకి టీడీపీ చెక్ పెట్టింది. గంగుల ప్రతాప్‌రెడ్డిని టీడీపీలోకి చేర్చుకుని వైసీపీ ఆశలను గల్లంతు చేసింది.

ప్రజానాడిని పట్టలేక పోయామా?

• నంద్యాల ఓటమిపై వైసీపీ సమీక్ష
• పార్టీ ముఖ్య నేతలతో జగన్ ఆరా
• పార్టీ నేతల వైఫల్యం దాగివుందని అధినేత అసంతృప్తి ?




హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నంద్యాల ఉప ఎన్నికలో ఘోర పరాజయం పొందిన తర్వాత వైసీపీ అంత:ర్మథనంలో పడింది. నంద్యాల ఓటమికి గల కారణాలను వెతికే పనిలో పడింది. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై సోమవారంనాడు లోటస్‌పాండ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందు బాటులో ఉన్న నాయకులతో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఫలితాలు ప్రతికూలంగా రావడంపై సుదీర్ఘంగా చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజల నాడిని పట్టుకోవడంలో పార్టీ విఫలమైందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఎవరికి ఓటు వేయాలో ప్రజలు ముందే డిసైడయ్యారని ఈ సమీక్షలో విశ్లేషించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో పార్టీ పరిస్థితిపై అధికార టీడీపీ వ్యూహాలను పార్టీ నేతలు సరిగ్గా అంచనా వేయలేక పోయారని కూడా జగన్ అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. ప్రజలు ఏమి కోరుకొంటున్నారో చెపాల్సింది కూడా పార్టీ నేతలేనని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. జగన్ 13 రోజుల ప్రచారం ప్రజల్లో పెద్దగా మార్పు తీసుకురాలేక పోయిందన్న అంచనాలో వైసీపీ శ్రేణులు ఉన్నాయి. ప్రచారం మొత్తం చంద్రబాబును తిట్టడానికే పరిమితం కావడం కూడా నంద్యాలలో ఓటమికి కారణమని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. మరోవైపు భూమా నాగిరెడ్డి ఆకస్మిక మరణం ఆయన మృతి పట్ల ప్రజల్లో ఉన్న సానుభూతి టీడీపీకి కలిసివచ్చిందని. అంతే కాకుండా టీడీపీ అధికారంలో ఉంది కాబట్టి విజయం నల్లేరు మీద నడకలా మారిందని పార్టీ నేతలు అభిప్రాయపడినట్లు సమాచారం. మరోవైపు భూమా మరణం తర్వాత ఆ కుటుంబానికే టికెట్ ఇవ్వాలని టీడీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో నంద్యాల సీటుపై ఆశలు పెట్టుకున్న శిల్పా మోహన్‌రెడ్డి వైసీపీలో చేరడం లాంటి పరిణామాలు టీడీపీకి కలిసివచ్చాయి. ప్రధానంగా టీడీపీ తన ప్రచారంలో భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి మరణాన్ని తెరమీదకు తెచ్చింది. భూమా కుటుంబానికి చెందిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని టీడీపీ సూచించింది. అయితే భూమా మృతిపై వైసీపీ మరో వాదాన్ని వినిపించింది. భూమా నాగిరెడ్డి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే అని, ఈ సీటు తమకే ఇవ్వాలని వైసీపీ వాదించింది.

చౌక ధరల దుకాణాల నుంచే అంగన్ వాడీ కేంద్రాలకు రేషన్

• వచ్చే సెప్టెంబర్ నెల నుంచే అమలు
• పిల్లల సంఖ్య మేరకు బయోమెట్రిక్ ఆధారంగా రేషన్
• అంగన్ వాడీ కేంద్రాలలోని ఖాళీల భర్తీకి చర్యలు
• 60 ఏళ్లు నిండిన వారికి వన్ టైమ్ సెటిల్‌మెంట్
• టీచర్లకు రూ. 60 వేలు, ఆయాలకు రూ.30 వేలు
• మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలంగాణ లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సెప్టెంబర్ నుంచి చౌక ధరల దుకాణాల నుంచే రేషన్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి దాకా స్థానికంగా ఉన్న స్టాక్ పాయింట్ డిపోల నుంచి కాకుండా లోకల్‌గా ఉండే రేషన్ షాపుల ద్వారానే ఇవ్వాలని.. వచ్చే నెల నుంచే దీన్ని అమలు చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సచి వాలయంలోని తన ఛాంబ ర్‌లో మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటిదాకా అంగన్ వాడీ టీచర్లకు నిర్దేశించిన స్టాక్ పాయింట్ నుంచి పిల్లలకు అందించే రైస్ ట్రాన్స్ పోర్టు అవుతోందని... అలాకాకుండా స్థానికంగానే వాటిని ఇవ్వడం ద్వారా వారికి కావాల్సినంత రేషన్‌తో పాటు... టైమ్ కూడా ఆదా అవుతుందని మంత్రి చెప్పారు. అలాగే అంగన్ వాడీ టీచర్ బయోమెట్రిక్ ఆధారంగా వారికి రేషన్ అందిస్తారని... ఆ యా కేంద్రాల్లో ఉండే పిల్లల సంఖ్య మేరకు రేషన్ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పనిజేస్తోన్న 60 సంవత్సరాలు నిండిన అంగన్ వాడీ టీచర్ల, ఆయాలకు వన్ టైమ్ సెటిల్ మెంట్ కింద డబ్బులు అందించనున్నట్లు మంత్రి వెల్లించారు. అంగన్ వాడీ టీచర్ల కైతే 60 వేలు, ఆయాలకైతే రూ. 30 వేల చొప్పున ఇస్తారు. కొంతమంది అంగ్ న్ వాడీ టీచర్లు, ఆయాలు తమ వయసు సహకరించడం లేదని...తమకు ఏదో రకంగా సాయం చేయాలని వారి విజ్ఞప్తి మేరకు ఇటువంటి నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. ఎవరైనా ఇటువంటి పరిస్థితుల్లో ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న ఖాళీలలను వెంటనే భర్తీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అయితే ఆ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు అధికారులు మంత్రికి తెలిపారు.



ఉప ఎన్నికల్లో అధికార పార్టీలదే హవా

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా ఉపఎన్నికలు నిర్వహించిన ప్రతి సందర్భంలోనూ ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలే విజయం సాధిస్తున్నాయి. దేశంలో ఇప్పటివరకు జరిగిన ఉప ఎన్నికల్లో 80 నుంచి 85 శాతం స్థానాలను ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీలే గెలుపొందాయి. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు అను కూలంగా ఉండే అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థలు, అభివృద్ధి నినాదాలు ప్రధానంగా కలిసొస్తున్న అంశాలుగా కనబడుతున్నాయి. ప్రభుత్వా లు ఏర్పడిన కొద్ది కాలానికి రాజీనామాలతో ఖాళీ అవుతున్న స్థానాలకు ఎన్నికలు జరిగినప్పుడు ఆ గాలి అలాగే కొనసాగడం, లేదా ప్రభుత్వాలు ఏర్పడిన కొంత కాలం తర్వాత ఎవరైనా సభ్యులు మరణి ంచడంతో ఖాళీ అవుతున్న స్థానాల్లో ఉప ఎన్నికలు జరిగినప్పుడు ఆ సానుభూతి పవనాలు పనిచేయ డం కూడా సర్వ సాధారణంగా కనబడుతున్న పరిణామాలు. ప్రాతినిథ్యం వహిస్తున్న భూమానాగిరెడ్డి అకాల మరణంతో నంద్యాల ఉపఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మూడు రాష్ట్రాల్లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి.

నిరుద్యోగులు చనిపోతున్నా డీఎస్సీ వేయారా ?



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలంగాణ ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగుల జీవితాలల్లో వెలుగులు నింపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. డీఎస్సీ జాప్యం జరుగుతుందనే కారణంతో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మన్నేపు రామకృష్ణ నిన్న మృతి చెందగా.. గతంలో మరో నలుగురు చనిపోయారని, కాని ప్రభుత్వం ఏవేవో కుంటి సాకులతో ఇంకా జాప్యం చేయడం సరియైంది కాదన్నారు. ఇప్పటికైనా వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి ఆత్మహత్యలు ఆపాలని సోమవారం బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటే శ్‌లతో కలిసి ఆయన సీఎంకు ముఖ్యమంత్రికి లేఖ రాశారు. వివరాలన్నీ సిద్ధంగా ఉన్నాయని, టీచర్ పోస్టుల భర్తీ కి టెట్ ఫలితాలు ప్రకటించగానే నోటిఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నెల రోజుల క్రితం ప్రకటించారని, 15 రోజుల క్రితమే టెట్ ఫలితాలు ప్రకటించినా.. కాని ఇంకా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయకుండా ఇదిగో-అదిగో అని జాప్యం చేస్తున్నారు. సమావేశాలు జరిపి నిర్ణయాలు తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టడం సరి కాదన్నారు. ఇప్పటికే గత మూడు సంవత్సరాల నాలుగు నెలలుగా ఆరు సార్లు వివిధ కారణాలు చూపుతూ టీచర్ పోస్టుల భర్తీకి వాయిదాల మీద వాయిదాలు వేసారు. తాజా గా పాత జిల్లాల ప్రకారం భర్తీ చేయాలా! కొత్త జిల్లాల ప్రకారం భర్తీ చేయాలా ! అంటూ సరికొత్త వివాదాన్ని తెరమీదకు తేచ్చార ని, న్యాయ పరమైన ,చట్ట పరమైన, సాంకేతికపరమైన అవరోధాలు రాకుండా చర్చించి నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. సుప్రీమ్ కోర్టు ఈ వచ్చే సెప్టెంబర్ 12 లోగా టీచర్స్ రికట్ మెంట్ నోటిఫికేషన్ జారీ చేయాలనీ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. టీచర్ పోస్టుల సంఖ్యపై కూడా ప్రభుత్వం తప్పుడు లక్కలు చూపుతుంది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
29 ఆగస్టు 2017

సంపాదకీయం

editpage@suryaa.com

" భారత్, చైనా మధ్య డోక్లామ్ వద్ద 75 రోజులుగా సాగుతున్న ప్రతిష్టంభన ఎట్టకేలకు ముగిసింది. భారత్, చైనా, భూటాన్ మధ్య కూడలి అయిన ఆ వివాదాస్పద ప్రాంతంలో నుంచి తమ తమ సేనలను ఉపసంహరించుకోవడానికి భారత్, చైనా సోమవారం అంగీకరించాయి. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాల కూటమి 'బ్రిక్స్' సెప్టెంబర్ 3, 4 తేదీలలో చైనాలో నిర్వహించనున్న శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావలసి ఉన్న నేపథ్యంలో ఈ వివాదం సద్దుమణగడం హర్షణీయం. అయితే, ఉభయ పక్షాల మధ్య ఒప్పందం అసలు వివరాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. కాని ఉభయ పక్షాలు తమ తమ సేనల ఉపసంహరణకు అంగీకరించాయని భారత్ వెల్లడించింది. విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ క్రితం నెల పార్లమెంట్‌లో భారత్ సేనలను వెనుకకు తీస్తే చైనా సేనలను కూడా ఉపసంహరించి తీరవలసిందేనని డిమాండ్ చేశారు. అయితే, చైనా నుంచి ఈ విషయమై ధ్రువీకరణ ప్రకటన రాకపోవడం గమనార్హం. "

డోక్లామ్ ఇక ప్రశాంతం!

భారత్, చైనా మధ్య డోక్లామ్ వద్ద 75 రోజులుగా సాగుతున్న ప్రతిష్టంభన ఎట్టకేలకు ముగిసింది. భారత్, చైనా, భూటాన్ మధ్య కూడలి అయిన ఆ వివాదాస్పద ప్రాంతంలో నుంచి తమ తమ సేనలను ఉపసంహరించుకోవడానికి భారత్, చైనా సోమవారం అంగీకరించాయి. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాల కూటమి 'బ్రిక్స్' సెప్టెంబర్ 3, 4 తేదీలలో చైనాలో నిర్వహించనున్న శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావలసి ఉన్న నేపథ్యంలో ఈ వివాదం సద్దుమణగడం హర్షణీయం. అయితే, ఉభయ పక్షాల మధ్య ఒప్పందం అసలు వివరాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. కాని ఉభయ పక్షాలు తమ తమ సేనల ఉపసంహరణకు అంగీకరించాయని భారత్ వెల్లడించింది. విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్మరాజ్ క్రితం నెల పార్లమెంట్‌లో భారత్ సేనలను వెనుకకు తీస్తే చైనా సేనలను కూడా ఉపసంహరించి తీరవలసిందేనని డిమాండ్ చేశారు. అయితే, చైనా నుంచి ఈ విషయమై ధ్రువీకరణ ప్రకటన రాకపోవడం గమనార్హం. ఇందుకు బదులుగా చైనా సన్నాయి నొక్కులు ప్రారంభించినట్లు తొలుత వార్తలు వచ్చాయి. భారతీయ సేనలు తమ భూభాగంలోకి తిరిగి వెళ్లిపోయాయని, కాని తమ సైన్యం ఆ ప్రాంతంలో గస్తీ కొనసాగిస్తుందని చైనా ప్రకటించినట్లు ఆ వార్తలు సూచించాయి. డోక్లామ్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి చైనీస్ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) బృందం పూనుకోగా వారిని భారతీయ సేనలు నిలువరించడం ఉభయ దేశాల మధ్య వివాదానికి దారి తీసిన విషయం విదితమే. మరి జూన్ 16 నుంచి సాగుతున్న ఆ వివాదానికి దారి తీసిన చైనా రోడ్డు నిర్మాణం సంగతి ఏమిటనేది తొలుత స్పష్టంగా తెలియరాలేదు. డోక్లామ్ సరిహద్దు ప్రాంతంలో రమారమి 350 నుంచి 400 మంది వరకు భారతీయ జవాన్లు మోహరించి ఉన్నారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, భారతీయ సేనలు డోక్లామ్ వద్ద తమ స్థావరం నుంచి వెనుకకు వెళ్లగా ఆ వివాదాస్పద ప్రాంతంలో నుంచి చైనా సేనలను, వారి రోడ్డు నిర్మాణ సామగ్రి, యంత్రాలను కూడా ఉపసంహరించడం జరిగింది. ఈ వివాదం ఒక వైపు కొనసాగుతుండగానే ప్రధాని నరేంద్ర మోడీ జర్మనీలోని హాంబర్గ్‌లో జి20 శిఖరాగ్ర సదస్సు సందర్భంలో చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్‌తో విడిగా భేటీ అయ్యారు. మరొక వైపు భారత జాతీయ భద్రత విషయాల సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్ బీజింగ్‌లో బ్రిక్స్ భద్రత సమావేశం సమయంలో చైనా ఎన్ఎస్ఎ యాంగ్ జీయిచితో చర్చలు జరిపారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఇక మొత్తం సైన్యం వెంటనే వెనక్కు వస్తుందా? లేక దశల వారీగా వస్తుందా? అన్న విషయమై విదేశాంగ శాఖ స్పష్టత ఇవ్వలేదు. రెండు దేశాలూ ఒకేసారి సైన్యాన్ని వెనక్కు తీసుకోవాలని ఆది నుంచి డిమాండ్ చేస్తున్న భారత్ తన పంతాన్ని నెగ్గించుకోవడం విశేషం.

కాగా, ఈ మధ్య డోక్లామ్ వివాదంపై కూడా భారత్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కానీ చైనా మాత్రం తన అధికారిక మీడియా ద్వారా భారత్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూనే ఉంటోంది. దేశంలో ఏ చిన్న పరిణామం చోటు చేసుకున్నా, ఏ దేశ ప్రతినిధి భారత్ వచ్చినా చైనా మీడియా తీవ్రంగా దృష్టి సారిస్తూనే ఉన్నది. డేరా స్వచ్ఛ సౌదా సంస్థ చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అరెస్టు కారణంగా అతని అనుచరులు చేసిన హింసాకాండ భారతదేశ అంతర్గత సమస్యలను బట్టబయలు చేస్తోందని చైనా మీడియా వ్యాఖ్యానించడం ఇందుకు ఉదాహరణ. 'పంజాబ్ అల్లర్లు భారత్ అంతర్గత వ్యవహారం. త్వరలోనే వాటిని ప్రభుత్వం సద్దుమణిగేలా చేస్తుందని చైనా భావిస్తోంది. ఒకవేళ అల్లర్లు పేట్రేగినా అక్కడి హింసాకాండను తగ్గించడానికి భారత్ చైనాతో ఉన్న డోక్లామ్ వివాదాన్ని కారణంగా చూపే అవకాశాలు కూడా ఉన్నాయి' అని 'గ్లోబల్ టైమ్స్' సంపాదకీయంలో ప్రచురించింది. ఇలా అంతర్గత వివాదాలను, సరిహద్దు వివాదాలతో చైనా మీడియా లింక్ చేయడంపై భారత్ నుంచి ఎటువంటి స్పందనా రాలేదు.

డోక్లామ్ వివాదాన్ని మరింత పెంచే రీతిలోనే ఇంత వరకు చైనా వ్యవహరించసాగింది. చైనా ప్రభుత్వ అధికార పత్రిక 'గ్లోబల్ టైమ్స్' భారత్‌పై అవాకులు చెవాకులు కొనసాగించింది. డోక్లామ్ ప్రాంతం తమదేనని, కాని చైనాకు చెందదని భూటాన్ ప్రభుత్వం ఇప్పటికి పలు మార్లు స్పష్టం చేసింది. కాని భూటాన్ మాటలను చైనా పెడచెవిని పెడుతూ భారత్‌పై తప్పుడు వ్యాఖ్యలు చేయడం, బెదరింపులకు దిగడం వంటివి చేస్తూనే ఉన్నది. చైనా తీరు అలా ఉన్నా భారత్ ఎంతో సంయమనం పాటించింది. ఈ వివాదం పరిష్కారానికి భారత్ ప్రచారార్భాటం లేకుండానే తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదానికి పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి చైనాతో సంప్రదింపులకు తన ప్రయత్నాలు కొనసాగిస్తానని భారత్ ఇది వరకే ప్రకటించింది. ద్వైపాక్షిక సంబంధాలు సాఫీగా సాగడానికి సరిహద్దు ప్రశాంత పరిస్థితులు నెలకొనడం ప్రధానమని భారత్ స్పష్టం చేసింది. తదనుగుణంగానే భారత్ పరోక్షంగా తన ప్రయత్నాలు సాగించింది. మరొక వైపు సరిహద్దులో చైనా సేనల చర్యల కారణంగా ఒకింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా, చైనా మీడియా కవ్వింపు ధోరణిలో ప్రకటనలు చేస్తున్నా భారత ప్రభుత్వం సంయమనం పాటిస్తూనే ఉన్నది. లడఖ్‌లో ఈ నెల 15న చైనా సైనికులు, భారత సరిహద్దు భద్రత దళాలకు మధ్య ఘర్షణ జరిగిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. 15న పంగాంగ్ సరస్సు సమీపంలో వాస్తవాధీన రేఖ (ఎల్ఎసి) దాటి రావడానికి చైనీస్ సేనలు ప్రయత్నించినట్లు, కాని వారిని భారత సైనికులు నిలువరించినట్లు వార్తలు వచ్చాయి. చైనీస్ సేనల చొరబాటు యత్నం ఉభయ పక్షాల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఉభయ దేశాల సైనికుల మధ్య గంటకు పైగా ఆ వివాదం సాగింది. ఆ సమయంలో రెండు పక్షాలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నాయి కూడా. ఆ రోజు ఉభయ దళాల మధ్య ఘర్షణ జరిగిందని వెలువడిన వార్తలపై తొలుత ప్రభుత్వ పరంగా ఖండనలు వచ్చాయి. చైనా పరంగా ముందు తప్పు జరిగినా వివాదం పెంచడం ఇష్టం లేక ఆ విషయంపై ప్రభుత్వం గోప్యత పాటించినట్లు ఉన్నది. డోక్లామ్‌లో ఇండియా, చైనా మధ్య ఇంతకు ముందు తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ మరొక అగ్ర దేశం భారత్‌కు మద్దతుగా నిలిచింది. తాము ఇండియా వెంట ఉంటామని ఇప్పటికే అమెరికా స్పష్టం చేయగా, తాజాగా జపాన్ కూడా ఇండియాకు అండగా నిలిచింది. ఇప్పుడు డోక్లామ్‌లో ప్రశాంత పరిస్థితులు తిరిగి నెలకొంటున్నందున ఆ అవసరం రాకపోవచ్చు కూడా.

నంద్యాల నాంది కాబోతుందా!

కప్పర ప్రసాదరావు, సీనియర్ జర్నలిష్టు

- గెలుపు ఓటములు ఎన్నికల్లో సహజమే
- అఖిలప్రియకు అండగా ఉండాలని ఓటేసి ఉండొచ్చు
- నంద్యాల ఎన్నికల్లో బిజెపి ఊసెక్కడా రాలేదు
- వైసిపి భ్రమలో ఉన్న బిజెపి నాయకులకు కనువిప్పు
- బిజెపి ఒంటరిగా బరిలో దిగితే ప్రయోజనముండదని తేలింది



అభివృద్ధి వల్లే విజయం సాధించామని టిడిపి చెపుతున్నా.....అక్రమాలమూ లంగానే తెలుగుదేశం విజయం సాధించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ చెపుతున్నా... విజేతను ఎంపిక చేసిందిమాత్రం ఓటర్లే.. ఓటర్లు ఏ అంశా న్ని పరిగణనలోకి తీసుకుని ఓటేసారో ఇప్పు డిప్పుడే అర్ధం కాదు. ప్రభుత్వం ఉంది కాబట్టి, ఇంకా ఉంటుంది కాబట్టి మరింత అభివృద్ధి జరుగుతుందని ఓటర్లు భావించి ఉండొచ్చు. అమ్మా, నాన్నను పోగొట్టుకున్న భూమా అఖిలప్రియకు అండగా ఉండాలని ఓటేసి ఉండొచ్చు. ఎలా వేసినా విజయం టిడిపిని వరించింది. భూమా కుటుంబం నుంచి శాసనసభకు మరో వ్యక్తి వెళుతున్నారు. గెలుపు ఓటములు ఎన్నికల్లో సహజమే... గెలిచాక ఎవరేమన్నా, ఓడిన వారు ఎన్ని మాట్లాడినా ప్రభావమయ్యేది ఏమీ ఉండదు. అయితే ఇక్కడ వాస్తవాలు మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. నంద్యాలలో విజయఢంకా మోగించిన టిడిపి తన సొంతబలంపైనే నెగ్గినట్లయ్యింది. రాష్ట్రంలో బిజెపి, టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఉంది. కానీ నంద్యాల ఎన్నికల్లో బిజెపి ఊసెక్కడా రాలేదు. తెలుగుదేశం పార్టీ బిజెపి ని ప్రచారానికి కూడా రానివ్వలేదంటున్నారు. వీరు రానివ్వలేదా,, వారు రాలేదా అన్నది వేరే అంశం.

నంద్యాలలో 30 వేలకు పైగా ముస్లిం మైనార్టీల ఓట్లు ఉన్నందువల్ల బిజెపి ప్రచారం చేస్తే తమకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని భావించిన టిడిపి బిజెపి ని దూరంగా ఉంచిదనుకోవచ్చు. అయితే నంద్యాల ఎన్నికకు ముందు రాష్ట్రంలో జరిగిన అనేక పరిణామాలను బేరీజు వేసుకుంటే బిజెపి, టిడిపి మధ్య దూరం పెరిగిందన్నది అర్ధమవుతుంది. రాష్ట్రంలో తెలుగుదేశం పాలన సరిగా లేదన్న విమర్శలు బిజెపి నేతల నుంచి వస్తూనే ఉన్నాయి. రాబోయే రోజుల్లో బిజెపి, టిడిపి పొత్తు బెడిసి కొడుతుందా అన్న ప్రచారం కూడా జోరుగానే సాగింది. కేంద్ర మాజీ మంత్రి బిజెపి నాయకురాలు దగ్గుపాటి పురందరేశ్వరి, బిజెపి రాష్ట్ర నాయకులు , ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ, మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, ఆకుల సత్యనారాయణ లు తెలుగుదేశం పై తీవ్రంగానే విరుచుకు పడుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అంశం నుంచి మొదలైన వైరి వైఖరి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. చంద్రబాబు పాలనపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు దాడి తీవ్రంగానే కొనసాగింది. ఈ దాడి గమనిస్తుంటే ఇద్దరి మధ్య పొత్తు చిత్తవుతుందనే వాదనకు బలం చేకూరుతూ వచ్చింది. అయితే ఇదే దశలో బిజెపి లోని మరో వర్గం ఎంపి కంబంపాటి హరిబాబు, మంత్రి కామినేని శ్రీనివాస్ లు తెలుగుదేశం పార్టీతో సయోధ్యగా ఉంటూ వచ్చారు. బిజెపి సొంతంగా ఎదుగుతుందని తెలుగుదేశం పార్టీ వల్లే తాము ఇక్కడ నష్టపోతున్నామంటూ బిజెపి నేతలు పదేపదే పేర్కొంటూనే ఉన్నారు. ఇదే సమయంలో సందట్లో సడేమియ్యా లాగ వైసిపి ఎన్‌డిఏ వైపు మొగ్గు చూపడం, ప్రధాని జగన్మోహన్‌రెడ్డి కి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. బిజెపి రాష్ట్రపతి అభ్యర్థి కి వైసిపి మద్దతు ప్రకటించడం, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు కూడా మద్దతు ప్రకటించడంతో వైసిపి బిజెపి మధ్య పొత్తు కుదురుతుందేమోనన్న అభిప్రాయాలు వ్యక్త మయ్యాయి. ఇదే అదనుగా బిజెపి నేతలు టిడిపిని టార్గెట్‌చేస్తూ రావడం, ఆంధ్రప్రదేశ్‌లో అమిత్‌షా పర్యటన సందర్భంగా మేమిక్కడ సొంతంగా ఎదుగుతామని ప్రకటనలు చేయడం జరిగింది. ఇలా మిత్రపక్షాల మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. రాష్ట్ర నాయకత్వం చేస్తున్న ప్రకటనలపై బిజెపి కేంద్ర నాయకత్వం ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. అంటే తెలుగుదేశం పార్టీతో పొత్తు పై కేంద్రం కూడా పునారాలోచనలో పడిందనే చెప్పాలి. ఈ సమయంలోనే నంద్యాల ఉప ఎన్నికలు రావడం తో టిడిపి, బిజెపి పొత్తు మరోసారి చర్చనీయాంశమైంది. నంద్యాలలో బిజెపి పోటీచేయకున్నా టిడిపికి బహిరంగంగా ఎక్కడా మద్దతు ప్రకటించలేదు. ఇక ఆ పార్టీ నాయకులెవ్వరు ఎన్నికల్లో టిడిపి మద్దతుగా ప్రచారంలోను పాల్గొనలేదు. అక్కడ బిజెపి పార్టీ ఉందా లేదా అన్న రీతిలోనే ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించనున్నట్లు అంచనాలు రావడంతో బిజెపి కేంద్రనాయకత్వం మేల్కొన్నది. టిడిపి తో తమ పొత్తు 2019 లో కూడా కొనసాగుతుందని అమిత్‌షా స్పష్టం చేయడం, ఆ వెంటనే స్థానిక నాయకులు కూడా వారి వైఖరిని మార్చుకుని టిడిపి తోనే తాము కొనసాగుతామని ప్రకటించడం వెంటవెంటనే జరిగాయి. రాజమండ్రి కార్పోరేషన్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తున్నాయి. అంటే టిడిపి కి ప్రజాదరణ ఉందని నిరూపణ కావడంతోనే బిజెపి నేతల్లో మార్పు స్పష్టమైనట్లు కనిపిస్తున్నది.

అంటే ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి కి ఇప్పుడిప్పుడే సొంతబలం సమకూరే అవకాశాలు లేవనే చెప్పాలి. గత ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు కూడా టిడిపి బలంపై ఆధారపడే విజయం సాధించారన్నది స్పష్టం. కాంగ్రెస్‌పార్టీ నుంచి అనేక మంది నాయకులు బిజెపి లో చేరినా కూడా ఆ పార్టీ క్యాడర్ పరంగా ఇంకా బలపడలేదనే చెప్పాలి. అలా బలపడకుండా టిడిపి ని ఇప్పుడూ దూరం చేసుకుంటే రాష్ట్రంలో ఒక్కసీటు కూడా సొంతంగా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఇక వైసిపి తో వెళ్లాలంటే నంద్యాల ఎన్నికల ద్వారా ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణ ఎంతో స్పష్టమయ్యింది. అందుకే బిజెపి అధినాయకత్వం ఇప్పుడు గొంతుమార్చింది. టిడిపి వెంటే మేము అంటూ రాగాలు తీస్తున్నది. దేశంలో ముస్లిం మైనార్టీలు తమవెంటే ఉన్నారని బిజెపి చెపుతున్నా..అందుకు కాశ్మీర్‌లో విజయం, ఉత్తర ప్రదేశ్ లో విజయం లాంటి అంశాలను చూపిస్తున్నా ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి మాత్రం బిజెపి కి మైనార్టీల మద్దతు ఉందంటే నమ్మలేదు. అందుకే నంద్యాలలో బిజెపి ప్రచారాన్ని ఆ పార్టీ అంగీకరించలేదన్నది స్పష్టం. ఇది తమకే మంచిదనే అభిప్రాయంతో బిజెపి ఉంది. ఎందుకంటే ఒకవేళ వైసిపి గెలిచి ఉంటే బిజెపి వెంటనే మాట మార్చేది . ప్రజల్లో తెలుగుదేశం పార్టీ ప్రాభవం తగ్గుతుందని, ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుందని చెప్పుకుని వైసిపి కి దగ్గరయ్యేందుకు ఉపయోగపడేది. కానీ టిడిపి భారీ మెజార్టీతో గెలవడంతో బిజెపికి టిడిపి తో పొత్తు ఉందని చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయకుండా, కార్యకర్తలను సమకూర్చుకోకుండా, క్యాడర్ ను పెంచుకోకుండా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు, కౌన్సిలర్‌లకు పోటీచేసే నాయకత్వం లేకుండా తమకు తాము ఎదిగిపోయామని భావించడం బిజెపి కి మంచిది కాదన్నది ఆంధ్రప్రదేశ్ నేతలు గ్రహించాలి. టిడిపి లేకుండా బిజెపి ఎన్నికలకు వెళ్ళితే జరిగే పరిణామాలను కూడా ముందే వూహించాలి. దేశమంతటా మోదీ హవా ఉంది కాబట్టి ఇక్కడ కూడా అదే పారుతుందనుకుంటే పొరపాటవుతుంది. ఎక్కడి హవా అక్కడే ఉంటుంది. ఇక్కడ స్థానిక నాయకత్వం అభివృద్ధి చెందకుండా, తెలుగుదేశం, వైసిపి లకు ప్రత్యామ్నాయంగా ఎదుగకుండా ఉన్న పొత్తును విచ్ఛిన్నం చేసుకుంటే మబ్బుల్లో నీళ్లు చూసి ముంత ఒలకబోసుకున్నట్టే అవుతుంది.

రాజ్యాధికారం కోసం నేతన్న పోరుబాట

మాడిశెట్టి శివశంకరయ్య, ఫోన్ :9849678140

- పెన్షన్‌లిచ్చి చేతులు దులుపుకుంటే కుదరదు
- చేనేత వర్గాలు పిడికిలి బిగిస్తే పార్టీలు దిగొస్తాయి
- కార్పొరేషన్ ఏర్పాటు ఎప్పుడు
- చేనేత వర్గాలకు రాజకీయావకాశాలు ఇవ్వాలి
- వ్యవసాయం తరువాత చేనేతే ప్రధానం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న చేనేత కులాలు 18 జనాభాలో అధికశాతముండేది వీరే. వీరి జనాభాకు తగ్గట్టుగా రాజకీయ ప్రాధాన్యమేదీ లభించడం లేదు. అడుక్కోవడానికే పరిమితం కాకుండా అధికారం వైపు అడుగులేసేందుకు చేనేతకార్మికులు రాజకీయ పోరాటానికి సిద్దమవుతున్నారు. పాలకులు చేనేతల గురించి ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ప్రతిపక్షం చేనేత బాగు కోసం మాట్లాడాల్సిన తరుణం ఆసన్నమైంది. పాలకులైన, ప్రతిపక్షమైన రాష్ట్రంలో అతిపెద్ద జన సమూహం సమస్యలను పట్టించుకోవా? ఎన్నికల్లో మా ఓట్లు కావాల్సిన పాలకులు ఎన్నికలయ్యాక మాత్రం బోడి మల్లన్న చందంగా నేతన్న జీవితాలను మాత్రం పట్టించుకోవడం లేదు. చేనేత కులాలకు కావాల్సింది ఏంటన్నదానిపై ఇప్పుడు ప్రభుత్వం అడుగులు వేయాలని, ఆలోచించాలని చెప్పడం దారుణం అంతకంటే విడ్డూరం మరోటి ఉండదు. ఆంధ్రప్రదేశ్ లో 18 చేనేత కులాలు ఉన్నాయ్. వీటి జనాభా 15 నుంచి 20 శాతం వరకు ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి జీవనాధారం కల్పిస్తోంది చేనేత. చేనేత కులాలన్నీ చేనేత, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. వీరందరికి అటు ప్రభుత్వంగానీ, ఇటు ప్రభుత్వరంగ సంస్థలు గానీ ఎలాంటి చేయూత ఇవ్వకపోవడంతో తల్లడిల్లిపోతున్నాయ్. ఎన్నికల హామీలను ఇవ్వడం, మరచిపోవడం రాజకీయ పార్టీలకు కామనైపో యింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో తాజాగా 2019లో జరగనున్న ఎన్నికలు చేనేత కులాల ప్రజల భవిష్యత్ ను నిర్దేశించే విధంగా జరగాలి. అంటే చేనేత కులాలకున్న సమస్యలపై అధికార ప్రతిపక్ష నేతలు దృష్టి పెట్టి ఎన్నికల మానిఫెస్టోలో పెట్టే విధంగా కులాల మధ్య ఐఖ్యత సాధించాలి. పోరాటబావుటా ఎగరెయ్యాలి. ఇటీవల ముఖ్యమంత్రి చేనేతకు కార్పోరేషన్ కావాలంటే... అందరూ కార్పోరేషన్ అని అడుగుతున్నారు. అందరికీ ఇవ్వడం కుదరదని వారు చెప్పడం జరిగింది. అయితే వాస్తవ దృక్కోణంలో ఆలోచించకపోవడం వల్ల ఇలాంటి అభిప్రాయం వ్యక్తమైందని మేం భావిస్తున్నాం. కేవలం నలుగురికి పింఛన్లు ఇచ్చి... చేతులు దులుపుకుంటూ ప్రభుత్వాలు టైమ్‌పాస్ చేస్తున్నాయ్. చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతనే లేకుండా పోతోంది. నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఒక్క నియోజకవర్గ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1300 కోట్ల రూపాయల ప్రాజెక్టులను కేటాయించింది. ఇక అక్కడ జరుగుతున్న విస్తృత ప్రచారానికి అంతే లేకుండా పోతోంది. ఇలాంటి సందర్భంలో చేనేతలు రాష్ట్ర వ్యాప్తంగా ఉక్కి పిడికిలి బిగిస్తే రాజకీయ పార్టీలు దిగిరాక తప్పదు. ప్రతిపక్ష పార్టీ సైతం అక్కడ మైనార్టీ జనాభా అధికంగా ఉండటం వల్ల త్వరలో వచ్చే ఎమ్మెల్సీని ఆ వర్గానికి కేటాయిస్తామని చెప్పింది. పైపెచ్చు వైశ్యులు అధికంగా ఉండటంతో వైశ్యుల కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించింది. మరి జనాభాలో 15 నుంచి 20 శాతానికి పైగా జనాభా ఉన్న మా కులాల గురించి మాత్రం రాజకీయనాయకులకు అస్సలే పట్టడం లేదు. రాజకీయ పార్టీలను ఈసారి అదుపులో పెట్టేందుకు రాష్ట్రంలో చేనేత కులాలకు పెద్ద దిక్కుగా ఉన్న దేవాంగ కులం నుంచి మేం అనేక ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రాష్ట్ర జనాభా ప్రకారం చేనేతలకు 10 శాతం సీట్లు ఇవ్వాలి. 15 శాతానికి పైగా జనాభా ఉన్నప్పటికీ మేం 10 శాతం సీట్లనే కోరుకుంటున్నాం. మా వారందరికీ రాజకీయంగా అస్థిత్వం ఉన్నప్పుడు మాత్రమే మా కులాల ప్రయోజనాలు నెరవేరుతాయ్.

ఇందుకు చేనేత కులాల గణన జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేబినెట్లోనూ చేనేత మంత్రులు కీలక బాధ్యతల్లో ఉండాలి. ఎన్నికల్లో నిలబడేందుకు స్తోమతలేని, చేనేత కోసం పనిచేస్తున్న కార్మిక సంఘాల నేతలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి. రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా, జెడ్పీ ఛైర్మన్లుగా, మండలాధ్యక్షులుగా మా వారికి అవకాశాలివ్వాలి. అన్నం పెట్టే రైతన్న కోసం పాలకులు ఎంతగానో మేలు చేస్తున్నట్టు చెబుతున్నారు. మానాభిమానాన్ని కాపాడే బట్టను నేసే నేతన్న అంటే మాత్రం వారికి పట్టదు. అందుకే నేతన్న అదే దీనావస్థలో కూరుకుపోతున్నాడు. చేనేతల కోసం ప్రభుత్వాలు దిగివస్తే వచ్చినట్టు లేకుంటే ఎన్నికల్లో గుణపాఠం మాత్రం తప్పదు. చేనేతల్లో ఐక్యత లేదు ఒకరిపై ఒకరు కొట్లాడుకుంటారని పాలకులు అనవసర భ్రమలు పెట్టుకుంటే దెబ్బతింటారని మాత్రం స్పష్టంగా అర్థమయ్యేలా చెయ్యాలి. చేనేతలందరూ ఇప్పుడు ఉన్న చేనేత వర్గాన్ని కాపాడుకోవడం తోపాటు, చదువుకుంటున్నవారికి మెరుగైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాల కల్పనపై ఎక్కువ దృష్టిపెట్టాలి. ఆధునిక యువత చేనేతను పూర్తిగా వదిలేయాలని భావిస్తున్నప్పటికీ ఇప్పటికి 20-30 శాతం యువత చేనేతపైనే జీవనాధారం పొందుతోంది. ఇలాంటి వారందరికీ చేనేత రంగం ద్వారా మెరుగైన ఉపాధి లభించేలా... ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మాష్టర్ వీవర్లతో ఇబ్బందికర పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో చేనేత కార్మికులకు ఉంది. ఇక్కడ మాష్టర్ వీవర్లే సమస్య అన్నది మేం చెప్పడం లేదు. అయితే వారికున్న సమస్యలు వారివి. అయితే వారి సమస్యల కంటే చేనేత సమస్యలే మాకు ముఖ్యం. ఏపీలో నేతన్న తయారు చేసిన వస్త్రాలకు డైరెక్ట్ మార్కెటింగ్ సదుపాయం లభిస్తే చేనేతలకు ప్రభుత్వం చేసే మేలు అంతకంటే మరోటి ఉండదు. వస్త్రం తయారు చేసేందుకు కావాల్సిన ముడి సరకును నేతన్నకు అందిస్తే... వచ్చే ఆదాయం ఆయా కార్మికులకే దక్కుతుంది.

ఇప్పటి వరకు చేనేతలో సొసైటీల పేరుతో చేస్తున్న ప్రభుత్వ సంక్షేమం పది శాతం మందికి మాత్రమే అందుతోంది. అంటే 90 శాతం ప్రజలు బయట మార్కెట్ శక్తుల ఆధారంగా జీవించాల్సిన అవసరం ఉంటుంది. ఇలాంటి వారందరికీ ప్రభుత్వం నుంచి చేదోడు లభిస్తే వారి జీవితాలు బాగుపడతాయ్. ఇందుకు మార్కెట్ శక్తులను నియంత్రించి... నేరుగా నేతన్న తయారు చేసిన వస్త్రాన్ని అమ్మేందుకు మార్గం సుగమం చేయాలి. చట్టాలన్నీ పాలకుల చుట్టాల వుతున్న నేపథ్యంలో చేనేతలను కాపాడేందుకు వాస్తవిక దృక్కోణంతో చేనేత కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలి. కార్పోరేషన్ ఛైర్మన్ పదవిని చేనేతల కులా లకు రెండేళ్ల కాలపరిమితితో బదిలీ చేస్తూ అన్ని రకాల చేనేతలకు కార్పోరేషన్లో భాగస్వామ్యం ఇవ్వాలి. ఏటా వెయ్యి కోట్లతో చేనేత కార్పోరేషన్ ను ఏర్పాటు చేస్తే చేనేతలకు మార్కెటింగ్ సదుపాయం, విద్యా, వైద్య సదుపాయాలను కల్పించడానికి వీలు కలుగుతుంది. దీంతోపాటు చేనేతలు ఎక్కువగా ఉన్న ప్రతి నియోజకవర్గంలోనూ చేనేత భవన్ ఏర్పాటు చేసి, కార్పోరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలకు మేలు కలిగించాలి. రాయలసీమ, ఆంధ్ర,ఉత్తరాంధ్ర లో మూడు చోట్ల చేనేత భవన్‌లు నిర్మించాలి. రాజధానిలో చేనేత భవన్ నిర్మించి కార్పో రేషన్, ప్రభుత్వం రెంటూ కలిసి పనిచేసే అవకాశం కల్పించాలి. చేనేత కార్పో రేషన్ ను స్వయంప్రతిపత్తి సంస్థగా ఏర్పాటు చేసి నేతన్నల మేలుకు బాధ్యత వహించే వ్యవస్థగా ఉంచాలి. అప్పుడే చేనేతల అభ్యున్నతి జరుగు తుంది. అప్కోను, చేనేత సొసైటీలను కూడా చేనేత కార్పో రేషన్ పరిధిలోకి తీసుకురా వాలి. మగ్గం నేస్తున్న ప్రతి కార్మికుడికి నెలనెలా పింఛన్ అందించాలి. చేనేత కార్మికుడి పిల్లలకు ఉన్నత చదువులకు పూర్తి ఆర్థిక సాయం చేయాలి. చేనేత నేస్తున్న పిల్లలు, మెడిసిన్, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత విద్యకు అర్హత సాధిస్తే... ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలి. చేనేత మగ్గం బరువు మోతను తగ్గించేందుకు మగ్గాలన్నింటినీ ఆధునీకరించాలి. తేలిగ్గా మగ్గాన్ని నేసే విధా నాలపై వీవర్స్ సర్వీస్ సెంటర్ల సేవలు అందుబాటులో ఉంచాలి. నేతన్నలు నేసిన వస్త్రాలను అమ్ముకోవడానికి ఎదురవుతున్న సమస్యలను కార్పోరేషన్ ద్వారా పరిష్కరించాలి. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ వరకు చేనేతల భాగస్వా మ్యం కల్పించాలి. చివరిగా సర్కారు పెద్దలకు చెప్పేది ఒక్కటే. మీరు న్యాయంగా మాకి వ్వాల్సిన వాటా ఇవ్వండి లేకుంటే మీరు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 29

జననాలు

1863: గిడుగు రామమూర్తి, తెలుగు భాషావేత్త.
1905: ధ్యాన్ చంద్, ప్రముఖ భారత హాకీ క్రీడాకారుడు.
1926: రామ్మకృష్ణ హెగ్డే, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి .
1928: రావు బాలసరస్వతీ దేవి, తెలుగు సినీ నేపథ్యగాయని.
1958: మైకల్ జాక్సన్, అమెరికా సంగీత కళాకారుడు.

మరణాలు

1950: వేటూరి ప్రభాకరశాస్త్రి, ప్రసిద్ధ రచయిత.
1976: ఖాజీ నజ్రుల్ ఇస్లాం, బెంగాలీ కవి, సంగీతకారుడు

వేటూరి ప్రభాకరశాస్త్రి

వేటూరి ప్రభాకరశాస్త్రి, (ఫిబ్రవరి 7, 1888- ఆగష్టు 29, 1950) తెలుగుకవి, భాష పరిశోధకుడు, చరిత్రకారుడు, రచయిత, విమర్శకుడు, రేడియో నాటక రచయిత మరియు తెలుగు, సంస్కృతాంధ్ర పండితుడు. చరిత్రలో లభ్యమౌతున్న మొట్టమొదటి తెలుగు పదము నాగబు అని కనుగొన్నది ఈయనే. సాహిత్య చరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నం. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వంటి వ్యక్తి ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశము వంటి వారు. ఆయన వట్టి మేధావి కాదు..తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన కూలీ! ఆయన వట్టి రచయిత కాదు..విమర్శనా వ్యాస రచనకు ఆద్యుడు. పన్నెండో ఏటే పర భాషలో కవితా సుమాలు వెదజల్లిన అనన్యుడు. ఈయన తెలుగుభారతీ సంతానములో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

గిడుగు రామ్మూర్తి



తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు, గిడుగు వెంకట రామమూర్తి (ఆగష్టు 29, 1863- జనవరి 22, 1940). గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్య మానికి మూల పురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త,. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింప జేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు. గిడుగు ఉద్యమంవల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్యసృష్టి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. గిడుగు జయంతి ఆగష్టు 29ని తెలుగు భాషాదినోత్సవంగా జరువుకుంటున్నాము.

రావు బాలసరస్వతిదేవి



రావు బాలసరస్వతీ దేవి (జననం: ఆగష్టు 29, 1928) పాతతరం తెలుగు చలనచిత్ర నటి మరియు నేపథ్యగాయని. లలిత సంగీత సామ్రాజ్ఞిగా బాలసరస్వతీ దేవి ప్రసిద్ధి పొందినది. సినిమాలలో నేపథ్యగాయనిగా ఆమె తెలుగు వారికి ఎంతో ప్రీతిపాత్రురాలు. మధురమైన కంఠస్వరం బాలసరస్వతీదేవిది. హెచ్.ఎం.వి. ద్వారా ఈవిడ పాటలన్నీ విని సి.పుల్లయ్యగారు సతీ అనసూయ చిత్రంలో అవకాశమిచ్చారు. గూడవల్లి రామబ్రహ్మంగారి ఇల్లాలు చిత్రంలో ఈవిద నటించింది. ఆ రోజుల్లో అద్భుతమైన వసూళ్ళతో విజయఢంకా మోగించింది. 1944లో మద్రాసు ఆకాశవాణి రేడియో కేంద్రంలో, 1948లో విజయవాడ ఆకాశవాణి కేంద్రం కూడా ఈవిడ లలిత సంగీత కార్యక్రమంతోనే ప్రారంభమయ్యాయి. ఇందుకు ఈవిద ఎంతో గర్వపడుతుంది. ప్రసిద్ధ సంగీత దర్శకులు ఎస్.రాజేశ్వరరావుగారితో కలిసి 1940-50 మధ్య కాలంలో ఎన్నో లలిత గీతాలు ఆలపించింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి, బసవరాజు అప్పారావు, ఆరుద్ర, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బాలాంత్రపు రజనీకాంతరావులు రచించిన ఎన్నో గేయాలు రేడియోలో పాడింది.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, Punnen Road, Trivandrum - 695 034, Kerala, CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 3911400, 2331427

దిగువ శాఖలనుండి 30.11.2016 & MSGL, SPL-16 & One plus Gold loan up to 28.02.2017 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 15.09.2017 to 18.09.2017 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

AUCTION DATE: 15.09.2017 - AMARAVATHI-GUNTUR: F2910, F2923, F2927, F2929, F2932, F2940, F2941, F2951, F2963, F2966, F2967, F2973, F2996, F3003, F3017, F3022, F3031, F3034, F3041, F3046, F3050, F3051, F3052, F3055, F3071, F3072, F3078, F3080, F3091, F3093, F3102, F3113, F3114, F3116, F3132, F3138, F3139, F3140, F3142, F3144, F3146, F3151, F3157, F3161, F3169, F3172, F3174, F3175, F3177, F3180, F3193, F3194, F3195, F3201, F3213, F3216, F3220, F3221, F3234, F3239, F3241, F3244, F3248, F3254, F3261, F3268, F3271, F3275, F3276, F3288, F3295, F3297, F3300, F3302, F2848. **AVANIGADDA-ANDHRAPRADESH:** F4154, F4276, F4277, F4278, F4290, F4292, F4293, F4294, F4300, F4302, F4308, F4312, F4325, F4327, F4329, F4344, F4352, F4361, F4376, F4377, F4378, F4384, F4394, F4395, F4398, F4400, F4404, F4408, F4411, F4412, F4419, F4425, F4429, F4432, F4433, F4435, F4439, F4440, F4445, F4446, F4447, F4451, F4455, F4456, F4457, F4461, F4472, F4476, F4481, F4482, F4484, F4489, F4493, F4495, F4498, F4499, F4505, F4506, F4507, F4510, F4511, F4513, F4516, F4517, F4518, F4519, F4521, F4524, F4534, F4537, F4542, F4546, F4550, F4551, F4557, F4558, F4561, F4563, F4570, F4571, F4573, F4574, F4576, F4577, F4580, F4205, F4254. **CHALLAPALLI-ANDHRA PRADESH:** F3085, F3088, F3089, F3094, F3107, F3109, F3115, F3116, F3130, F3139, F3140, F3141, F3142, F3145, F3151, F3159, F3169, F3170, F3171, F3172, F3173, F3178, F3179, F3180, F3181, F3183, F3185, F3188, F3195, F3200, F3204, F3205, F3209, F3210, F3211, F3212, F3213, F3214, F3216, F3218, F3220, F3221, F3222, F3225, F3232, F3234, F3243, F3251, F3253, F3254, F3255, F3256, F3258, F3259, F3260, F3263, F3264, F3274, F3276, F3279, F3280, F3281, F3284, F3288, F3292, F3293, F3294, F3297, F3302, F3306, F3307, F3308, F3309, F3311, F3314, F3318, F3319, F3322, F3325, F3326, F3333, F3339, F3340, F3341, F3347, F3349, F2979, F2997. **CUMBUM-GIDDALUR ROAD:** F3646, F3654, F3662, F3664, F3665, F3667, F3668, F3671, F3686, F3695, F3698, F3703, F3719, F3721, F3726, F3729, F3730, F3733, F3757, F3759, F3760, F3767, F3777, F3788, F3792, F3793, F3799, F3802, F3805, F3806, F3807, F3808, F3817, F3820, F3821, F3830, F3846, F3853, F3856, F3865, F3871, F3875, F3877, F3882, F3883, F3897, F3899, F3902, F3903, F3904, F3905, F3906, F3911, F3916, F3917, F3925, F3931, F3936, F3937, F3938, F3961, F3964, F3965, F3966, F3967, F3976, F3977, F3978, F3992, F3994, F3995, F3996, F4000, F4001, F4003, F4005, F4011, F4012, F4013, F4014, F4023, F4030, F4038, F4041, F4052, F4055, F4080, F4083, F4086, F4094, F4099, F4101, F4103, F4104, F4105, F4107, F4108, F4109, F4163, F4182, F4260, F4277, F4300, F3326, F3381, F3394, F3426, F3427, F3439, F3442, F3447, F3464, F3482, F3491, F3523, F3524, F3536, F3540, F3543, F3545, F3560, F3582, F3588, F3622, F3626, F3634, F3637. **DARSI-ANDHRAPRADESH:** F8381, F8983, F8985, F8987, F8990, F8991, F8995, F8997, F8998, F9000, F9004, F9018, F9021, F9028, F9030, F9031, F9034, F9040, F9041, F9044, F9045, F9049, F9050, F9058, F9060, F9071, F9073, F9076, F9077, F9081, F9089, F9093, F9094, F9096, F9099, F9103, F9106, F9110, F9111, F9114, F9116, F9119, F9120, F9122, F9123, F9124, F9133, F9135, F9136, F9137, F9139, F9140, F9144, F9146, F9152, F9159, F9163, F9165, F9167, F9169, F9179, F9181, F9188, F9189, F9192, F9198, F9216, F9218, F9223, F9226, F9230, F9231, F9239, F9240, F9242, F9246, F9253, F9258, F9259, F9260, F9261, F9264, F9265, F9268, F9275, F9276, F9283, F9284, F9289, F9293, F9299, F9300, F9306, F9309, F9310, F9314, F9320, F9325, F9326, F9327, F9328, F9329, F9347, F9349, F9352, F9357, F9374, F9375, F9377, F9382, F9383, F9385, F9389, F9392, F9393, F9394, F9396, F9399, F9403, F9405, F9406, F9408, F9411, F9412, F9415, F9416, F9417, F9422, F9425, F9432, F9435, F9443, F9447, F9448, F9452, F9453, F9454, F9455, F9459, F9461, F9463, F9464, F9466, F9471, F9472, F9473, F9477, F9479, F9480, F9482, F9484, F9490, F9492, F9493, F9500, F9501, F9508, F9509, F9511, F9512, F9513, F9522, F9524, F9528, F9529, F9533, F9534, F9536, F9538, F9542, F9543, F9545, F9546, F9549, F9560, F9564, F9566, F9569, F8719. **GIDDALUR:** F5499, F5504, F5508, F5513, F5520, F5530, F5531, F5536, F5581, F5585, F5591, F5599, F5633, F5640, F5641, F5650, F5653, F5668, F5670, F5682, F5690, F5691, F5696, F5697, F5698, F5700, F5705, F5708, F5709, F5726, F5739, F5740, F5746, F5751, F5758, F5759, F5764, F5769, F5791, F5798, F5806, F5816, F5817, F5819, F5820, F5825, F5826, F5828, F5830, F5831, F5838, F5843, F5849, F5855, F5858, F5860, F5862, F5864, F5865, F5869, F5877, F5881, F5884, F5886, F5889, F5893, F5901, F5910, F5913, F5925, F5929, F5931, F5932, F5933, F5940, F5942, F5943, F5947, F5948, F5951, F5952, F4924, F4972, F5046, F5076, F5084, F5085, F5089, F5090, F5104, F5107, F5124, F5131, F5188, F5234, F5236, F5259, F5263, F5317, F5433, F5449, F5469. **VINUKONDA:** F6070, F6316, F22394, F26222, F26678, F26679, F26682, F26684, F26697, F26699, F26702, F26703, F26705, F26707, F26710, F26716, F26717, F26726, F26731, F26732, F26733, F26742, F26747, F26748, F26750, F26754, F26757, F26760, F26772, F26777, F26782, F26786, F26788, F26789, F26790, F26795, F26797, F26805, F26807, F26808, F26809, F26812, F26813, F26816, F26837, F26840, F26842, F26846, F26848, F26852, F26855, F26857, F26858, F26859, F26860, F26868, F26872, F26873, F26889, F26890, F26903, F26910, F26916, F26918, F26928, F26932, F26937, F26939, F26942, F26943, F26945, F26947, F26949, F26952, F26955, F26961, F26965, F26968, F26969, F26971, F26974, F26980, F26983, F26986, F26992, F26993, F27000, F27009, F27016, F27028, F27032, F27038, F27047, F27048,

F3135, F3136, F3138, F3139, F3144, F3145, F2652, F2625. **VIJAYWADA-NRP ROAD:** F1896, F1931, F2024, F2026, F2040, F2041, F2052, F2053, F2054, F2055, F2059, F2065, F2066, F2067, F2074, F2077, F2083, F2087, F2094, F2099, F2102, F2104, F2107, F2112, F2114, F2123, F2126, F2133, F2141, F2142, F2145, F2146, F2147, F2148, F2149, F2151, F2153, F2162, F2165, F2173, F2175, F2180, F2185, F2187, F2195, F2205, F2206, F2209, F2213, F2214, F2217, F2220, F2226, F2228, F2231, F2233, F2237, F2239, F2242, F2243, F2247, F1971. **SITARAMPURAM-VIJAYWADA:** F2136, F2143, F2151, F2156, F2160, F2161, F2162, F2166, F2171, F2175, F2180, F2181, F2187, F2188, F2196, F2198, F2201, F2209, F2222, F2225, F2226, F2230, F2238, F2239, F2240, F2241, F2245, F2247, F2248, F2251, F2252, F2254, F2257, F2260, F2265, F2272, F2284, F2286, F2287, F2288, F2297, F2298, F2307, F2309, F2085. **VIJAYWADA-BRP ROAD:** F1613, F1648, F1686, F1687, F1694, F1700, F1707, F1728, F1746, F1752, F1760, F1769, F1770, F1777, F1779, F1785, F1786, F1789, F1790, F1798, F1810, F1814, F1816, F1817, F1818. **VIJAYAWADA-BRTS ROAD:** F4506, F4511, F4526, F4696, F4703, F4706, F4717, F4725, F4743, F4762, F4766, F4772, F4774, F4789, F4792, F4797, F4810, F4814, F4816, F4818, F4820, F4821, F4824, F4829, F4839, F4841, F4844, F4847, F4861, F4878, F4879, F4880, F4898, F4910, F4911, F4922, F4925, F4934, F4941, F4954, F4960, F4966, F4970, F4971, F4976, F4977, F4978, F4979, F4980, F4981, F4984, F4990, F4993, F4995, F5004, F5005, F5009, F5010, F5019, F5022, F5023, F5025, F5033, F5039, F5045, F5046, F5049, F5053, F5057, F5062, F5070, F5077, F5082, F5085, F5086, F5090, F5092, F5093, F5094, F5096, F5112, F5120, F5123, F5127, F5128, F5129, F5135, F5143, F5148, F5150, F5155, F5158, F4345, F4358, F4365, F4369, F4380, F4415, F4474, F4486, F4592, F4593. **KONDAPALLI:** F6803, F6806, F6815, F6823, F6832, F6840, F6844, F6860, F6863, F6873, F6874, F6880, F6882, F6887, F6905, F6906, F6915, F6934, F6937, F6941, F6944, F6946, F6956, F6958, F6959, F6963, F6964, F6972, F6982, F6983, F6989, F7010, F7012, F7021, F7027, F7029, F7031, F7041, F7044, F7052, F7060, F7062, F7063, F7064, F7066, F7071, F7076, F7094, F7095, F7098, F7099, F7121, F7137, F7158, F7169, F7181, F7196, F7203, F7211, F7225, F7230, F7231, F7232, F7235, F7236, F7237, F7240, F7243, F7244, F7245, F7246, F7253, F7259, F7270, F7278, F7284, F7287, F7301, F7318, F7322, F7330, F7332, F7334, F7336, F7345, F7352, F7353, F7357, F7365, F7580, F7671, F7672, F6217, F6227, F6263, F6269, F6343, F6353, F6357, F6382, F6425, F6426, F6478, F6481, F6513, F6515, F6520, F6522, F6542, F6554, F6565, F6586, F6608, F6621, F6636, F6650, F6655, F6662, F6685, F6693, F6694, F6696, F6704, F6707, F6727, F6735, F6753, F6754, F6755, F6781, F6790, F6799. **JAGGAIAHPETA:** F10242, F10487, F10610, F10632, F10638, F10639, F10641, F10649, F10650, F10651, F10660, F10665, F10666, F10669, F10676, F10686, F10689, F10695, F10696, F10697, F10699, F10702, F10710, F10713, F10715, F10717, F10721, F10727, F10730, F10740, F10741, F10748, F10749, F10750, F10751, F10757, F10764, F10768, F10773, F10775, F10783, F10785, F10786, F10787, F10788, F10798, F10802, F10803, F10804, F10809, F10811, F10816, F10820, F10822, F10823, F10826, F10827, F10831, F10834, F10838, F10842, F10845, F10847, F10854, F10856, F10858, F10860, F10861, F10870, F10875, F10878, F10881, F10887, F10897, F10898, F10899, F10900, F10901, F10903, F10906, F10909, F10918, F10922, F10925, F10928, F10930, F10931, F10938, F10943, F10945, F10947, F10949, F10953, F10956, F10963, F10967, F10969, F10972, F10973, F10979, F10987, F10991, F10994, F11002, F11003, F11005, F11006, F11008, F11012, F11014, F11015, F11017, F11018, F11023, F11027, F11034, F11041, F11042, F11059, F11068, F11070, F11073, F11081, F11084, F11086, F11088, F11089, F11090, F11091, F11092, F11095, F11098, F11102, F11113, F10261, F10273, F10391, F10530, F10535, F10545, F10566. **KANCHIKACHERLA:** F5982, F5983, F5985, F5986, F5995, F6001, F6013, F6021, F6026, F6027, F6028, F6037, F6038, F6039, F6044, F6072, F6075, F6077, F6079, F6085, F6091, F6094, F6097, F6102, F6106, F6114, F6116, F6120, F6139, F6144, F6147, F6149, F6150, F6151, F6154, F6173, F6182, F6197, F6199, F6204, F6205, F6210, F6211, F6214, F6215, F6231, F6235, F6241, F6246, F6250, F6251, F6253, F6254, F6255, F6256, F6261, F6265, F6272, F6273, F6274, F6282, F6283, F6284, F6292, F6294, F6296, F6319, F6324, F6325, F6326, F6327, F6332, F6339, F6340, F6342, F6352, F6359, F6378, F6379, F6393, F5765, F5788, F5886, F5931. **NANDIGAMA:** F8331, F8336, F8355, F8360, F8367, F8368, F8408, F8413, F8424, F8434, F8435, F8442, F8443, F8450, F8465, F8472, F8479, F8480, F8482, F8483, F8489, F8495, F8497, F8523, F8535, F8536, F8541, F8550, F8557, F8558, F8560, F8588, F8599, F8600, F8604, F8613, F8619, F8623, F8635, F8642, F8643, F8647, F8656, F8664, F8666, F8673, F8676, F8677, F8697, F8701, F8705, F8706, F8709, F8726, F8732, F8744, F8745, F8746, F8750, F8753, F8766, F8769, F8770, F8784, F8806, F8815, F8843, F7756, F7794, F7808, F7838, F7886, F7911, F7923, F7937, F7949, F7950, F7960, F7963, F7964, F7970, F7981, F7989, F7993, F8006, F8007, F8035, F8039, F8045, F8048, F8050, F8087, F8092, F8094, F8095, F8096, F8097, F8121, F8129, F8139, F8141, F8179, F8188, F8190, F8194, F8204, F8208, F8222, F8227, F8235, F8240, F8249, F8256, F8259, F8263, F8270, F8272, F8275, F8302, F8312, F8313, F8317, F8318, F8320, F8323. **GAMPALAGUDEM:** F335, F1594, F1599, F1606, F1609, F1613, F1616, F1617, F1628, F1653, F1663, F1674, F1686, F1689, F1696, F1699, F1704, F1710, F1713, F1723, F1728, F1731, F1733, F1734, F1736, F1747, F1751, F1754, F1755, F1759, F1764, F1766, F1773, F1774, F1779, F1780, F1781, F1793, F1799, F1800, F1801, F1802, F1810, F1430, F1485, F1502, F1511, F1532, F1551. **VISSANNAPETA:** F6224, F6236, F6238, F6244, F6250, F6262, F6270, F6272, F6275, F6290, F6300, F6307, F6309, F6313, F6315, F6321, F6322, F6324, F6327, F6337, F6351, F6357, F6358, F6362, F6363, F6364, F6374, F6383, F6395, F6396, F6401, F6403, F6405, F6406, F6409, F6421, F6429, F6440, F6445, F6452, F6457, F6461, F6464, F6471, F6480, F6494, F6495, F6499, F6500, F6501, F6502, F6505, F6507, F6511, F6513, F6515, F6516, F6521, F6524, F6525, F6527, F6533, F6534, F6542, F6546, F6548, F6555, F6556, F6558, F6561, F6565, F6566, F6569, F6580, F6581, F6582, F6583, F6596, F6600, F6604, F6614, F6619, F6623, F6624, F6626, F6170. **NUZVID:** F9429, F9435, F9448, F9471, F9472, F9475, F9476, F9481, F9485, F9486, F9500, F9501, F9502, F9510, F9511, F9513, F9514, F9515, F9518, F9519, F9524, F9525, F9529, F9543, F9544, F9546, F9549, F9550, F9568, F9569, F9570, F9572, F9580, F9596, F9608, F9609, F9616, F9629, F9632, F9633, F9635, F9640, F9648, F9652, F9653, F9654, F9657, F9663, F9668, F9669, F9678, F9680, F9684, F9687, F9688, F9689, F9692, F9694, F9704, F9707, F9708, F9709, F9710, F9712, F9717, F9718, F9720, F9721, F9722, F9723, F9726, F9727, F9728, F9732, F9741, F9744, F9748, F9753, F9755, F9118, F9146, F9306, F9310, F9359, F9391.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 22.09.2017 to 25.09.2017 న ఉ.10.00 గం.లకు ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్, డోర్ నెం.32-33-11/1, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ ఎదురుగా, మాచవరం, విజయవాడ. పిన్‌కోడ్-520004లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, పాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు ముందస్తు RTGS ద్వారా కంపెనీ ఖాతాకు జమచేయాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

మనసున్న మా రాజు కేసీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ముఖ్యమంత్రి కేసీఆర్ మరోమారు మనసున్న మహారాజుగా తన ప్రేమను చాటుకున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ చిన్నారి కాలేయ మార్పిడికి పెద్దాయనగా తానున్నానంటూ అభయ హస్తం అందించారు. కాలేయ మార్పిడి చేయాల్సి ఉన్న ఓ నిరుపేద బాలుడికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా తానున్నానని పెద్దమనసును చాటుకున్నారు. శ్రీమాన్ అనే బాలుడి కుటుంబానికి కాలేయమార్పిడికి అవసరమైన రూ.25 లక్షలు మంజూరు చేసి సీఎం మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా సీఎం స్వంత నియోజకవర్గమైన గజ్వేల్‌కు చెందిన హనుమాన్ దాస్ కుమారుడు శ్రీమాన్ (11 నెలలు) పుట్టినప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శ్రీమాన్ కు పరీక్షలు చేసిన వైద్యులు కాలేయానికి సంబంధించిన సమస్య ఉందని, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఒక్కటే మార్గమని తేల్చి చెప్పారు.తమ గారాలపట్టి శ్రీమాన్ పరిస్థితిని చూసి తల్లడిల్లిన ఆ తల్లిదండ్రుల ఆవేదనను పత్రిక కథనాల ద్వారా తెలుసుకున్న సీఎం కేసీఆర్..వెంటనే ఈ విషయమై కలెక్టర్ వెంకట్రామిరెడ్డితో మాట్లాడారు. తక్షణమే బాలుడు శ్రీమాన్‌కు అవసరమైన వైద్యాన్ని అందించాలని సీఎం కేసీఆర్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఆపరేషన్ వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం..ఈ మేరకు వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.25 లక్షలను మంజూరు చేశారు. సిద్ధిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి గ్లోబల్ ఆస్పత్రిలో బాలుడి తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు.

టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డికి మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,సూర్యప్రతినిధి: సోమవారం వెలువడిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 23న జరిగిన నంద్యాల ఉప ఎన్నికలో సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిపై 27,466 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎన్డీయే మిత్ర పక్షమైన టీడీపీకి శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు.

బషీర్‌బాగ్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు

- రాజకీయ అభద్రతలో సి.ఎం కేసిఆర్
- టి ఆర్ ఎస్ ను ప్రజలే పాతరేస్తారు: ఉత్తమ్
- బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు కాంగ్రెస్ నివాళి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన పాలకులకు ప్రజలు సరైన సమయంలో సరైన విధంగా బుద్ధి చెబుతారని, ఇది బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో మరోసాని తేటతెల్లమయింద టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్యుత్ ధరలు పెంచి, ప్రజలను, రైతులను హింసించిన పాలకులకు ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో తెలిసిందేనని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమం జరిగి 17 ఏళ్లు అయిన సందర్భంగా అమరవీరులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వెంట టిపిసిసి ఉపాధ్యక్షులు కుమార్ రావు, ప్రధాన కార్యదర్శులు వినోద్ రెడ్డి, నిరంజన్, బొల్లు కిషన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ళ శారద, నాయకులు ఇందిరా శోభన్, సమ్మిరెడ్డి, కిరన్ యాదవ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ 17 ఏళ్ళ క్రితం రైతులు, ప్రజలు అప్పటి పాలకుల నిరంకుశ విధానాలపైన , విద్యుత్ ధరలు పెంపుపైన తిరగబడి పోరాటాలు చేశారని అందులో బషీర్ బాగ్ ఉద్యమం కీలకమైందని ఆ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కూడా స్వరాష్ట్రంలో స్వయం పాలనలో కూడా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ప్రధానంగా వ్యవసాయంలో పూర్తిగా సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని, రైతులు అనేక రకాల కష్ట నష్టాల పాలు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా ఆనందంగా లేదు, ప్రతి ఒక్కరికి సమస్యలున్నాయి, పాలకులు ప్రజా సమస్యల పరిష్కారం వైపు చూడడం లేదు, స్వ ప్రయోజనాలు, రాజకీయ స్వార్థంతోనే ముందుకు పోతున్నారని ఉత్తమ్ విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ తీవ్రమైన సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రి కేసిఆర్ కు ఏదో ఒక ప్రైవేట్ సంస్థ వ్యవసాయ నాయకత్వ అవార్డు ఇచ్చిందని, దాన్ని ఏదో గొప్ప అవార్డుగా వారు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవాచేశారు. వ్యవసాయం సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రికి ఎలా అవార్డు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఏవో బూటకపు సర్వేలు అంటు ముఖ్యమంత్రి నెలకో సర్వే చెబుతున్నారని, టిఆర్ఎస్‌కు వంద సీట్లు అంటు పూట పూటకో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు, రాజకీయ అభద్రత తో కేసీఆర్ కొట్టు



మిట్టాడుతున్నారని అందుకే ఈ సర్వేల పేరుతో కాలం గడుపుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని రాబోయే ఎన్నికలలో ఈ పాలకులను రాజకీయంగా పాతి పెడుతారని ఆయన అన్నారు. ప్రజలు పూర్తిగా పాలకులపై ఆగ్రహంతో ఉన్నారని వారు రాబోయే ఎన్నికలలో సరైన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

మొదటి పేజీ తరువాయి

రూ.200 కోట్ల గెలుపిది

భయభ్రాంతుల మధ్య పార్టీ కోసం గట్టిగా నిలబడి కష్టపడ్డ కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై వైఎస్ జగన్ సోమవారం లోటస్ పాండ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. “శిల్పా సోదరులకు హ్యాట్సాఫ్, అధికార పార్టీ నుంచి పదవికి రాజీనామా చేసి వైసీపీలోకి వచ్చి రాజకీయాల్లో విలువలు అన్న పదానికి అర్థం తీసుకొచ్చిన శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా మోహన్ రెడ్డికి హాట్సాప్. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ, ఎప్పటికీ విలువలకు కట్టుబడే ఉంది. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అధికార దుర్వినియోగం చేసింది. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసింది. నంద్యాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది., నంద్యాలలో టీడీపీ గెలుపు చంద్రబాబుది విజయం అనుకుంటే పొరపాటు. ఇది దిగజారుడు రాజకీయం మాత్రమే. ఎన్నికలలో హామీలు ఇచ్చి తర్వాత మోసం చేయడం చంద్రబాబుకు అలవాటే. సాధారణ ఎన్నికలు కాదు కాబట్టే టీడీపీ గెలిచింది.

రేపిస్ట్ గుర్మీత్ రామ్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష

ఆయనకు శిక్ష విధించినందుకు గానూ ఆయన అనుచరులు ఆందోళనలకు దిగుతున్నారు. అత్యాచారం కేసులో పదేళ్ల శిక్షకు గురైన గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ బాబాకు సీబీఐ రోహతక్ ప్రత్యేక కోర్టు విధించిన తీర్పును హైకోర్టులో సవాలు చేయనున్నామని ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు. అయితే, దీనిపై తీర్పు పూర్తి పాఠం చదివిన తరువాత పూర్తి స్థాయిలో స్పందిస్తామని అన్నారు. ఈ కేసులో సీబీఐ సమగ్ర దర్యాప్తు చేయలేదని, సరైన సాక్ష్యాలు కూడా లేవని వారు తెలిపారు. అంతే కాకుండా బాబా సామాజిక సేవను కూడా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టు బాబాకు న్యాయం చేస్తుందని తాము విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేస్తామని వారు తెలిపారు.

అధికార పార్టీలకే అందలం

పదవికి రాజీనామా చేయడంతో బావన ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉపఎన్నికలో వేద్ ప్రకాశ్ బీజేపీ నుంచి పోటీ చేశారు. దీంతో ఆమ్ ఆద్మీకి ఈ ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఓట్ల లెక్కింపులో తొలుత ఆధిక్యంలో ఉన్న కాంగ్రెస్ ఫలితాల్లో మూడో స్థానానికి పడిపోయింది. బీజేపీ రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇక గోవాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార భాజపా ఘన విజయం సాధించింది. పనాజీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ గెలుపొందగా, వాల్పోయి స్థానంలో విశ్వజిత్ రాణె విజయం సాధించారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి రాయ్ నాయక్‌పై 10వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలిచారు. తాజాగా పార్టీ మార్చినా ఆయనే ఎమ్మెల్యే కావడం గమనార్హం. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన గోవా అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 13 స్థానాలనే సాధించినప్పటికీ చిన్న పార్టీల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. దీంతో మాజీ రక్షణమంత్రి మనోహర్ పారికర్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో వాల్పోయి ఎమ్మెల్యేగా గెలిచిన విశ్వజిత్ కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలిగి బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారు. దీంతో వాల్పోయి ఉపఎన్నిక అనివార్యమైంది. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం విజయం సాధించింది. తెలుగుదేశం అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి తన సమీప ప్రత్యర్థి పార్టీ వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై భారీ ఆధిక్యంతో గెలుపొందారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో సీమాంధ్రలో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కనీసం గట్టి పోటీ ఇవ్వాలని తీవ్రంగా యత్నించింది. అయితే తాజా ఫలితాలు వారి ఆశలపై నీళ్లు జల్లాయి. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు కేవలం 1382 ఓట్లు మాత్రమే దక్కాయి.

డోక్లామ్ కొలిక్కి

డోక్లామ్ ప్రాంతంలో రహదారిని నిర్మించేందుకు చైనా ప్రయత్నించిన వేళ భారత సైన్యం అడ్డుకున్న సంగతి తెలిసిందే. కాగా, చైనా పర్యటనకు ప్రధాని నరేంద్ర మోదీ సిద్ధమవుతున్న వేళ, ఈ వివాదం సమసిపోవడం గమనార్హం. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు మోదీ చైనాకు వెళ్లనున్నారన్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పటికే చైనా, భారత్ తమ సైన్యాలను వెనక్కు తీసుకుంటున్నాయని సమాచారం. ఈ విషయమై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక మొత్తం సైన్యం వెంటనే వెనక్కు వస్తుందా? లేక దశల వారీగా వస్తుందా? అన్న విషయమై విదేశాంగ శాఖ స్పష్టత ఇవ్వలేదు. రెండు దేశాలూ ఒకేసారి సైన్యాన్ని వెనక్కు తీసుకోవాలని ఆదినుంచి డిమాండ్ చేస్తున్న భారత్ తన పంతాన్ని నెగ్గించుకోవడం విశేషం. ‘డోక్లామ్ సరిహద్దు వివాదం సద్దుమణిగింది... ఇరు దేశాల సైన్యాలు వెనక్కి వెళ్తున్నాయి‘ అని భారత విదేశాంగ శాఖ ప్రకటించిన కొద్దిసేపటికే చైనా విదేశాంగ శాఖ ‘అలాంటిదేం లేదు’ అని సంచలన వ్యాఖ్యలు చేసింది. డోక్లామ్ సరిహద్దు నుంచి కేవలం భారత సైన్యాలు వెనక్కి వెళ్లాయని, చైనా బలగాలు అక్కడే మోహరించి ఉంటాయని చైనా విదేశాంగ ప్రతినిధి హు చున్యింగ్ తెలిపారు. సెప్టెంబర్‌లో చైనాలో జరగనున్న బ్రిక్స్ సమావేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉండడంతో ఇరు దేశాలు ఒక అంగీకారానికి వచ్చి డోక్లామ్ సరిహద్దు నుంచి సైనిక బలగాలను వెనక్కిపిలిపించాయని భారత విదేశాంగ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

హ్యూస్టన్‌లో భారీ వరదలు

చేరవేసేందుకు తాము ప్రయత్నించామని, ఆహారం చేరవేయడానికి బోట్లను ఉపయోగించడానికి అమెరికా కోస్ట్ గార్డ్ అందుకు అనుమతి ఇవ్వడం లేదని సుష్మా తెలిపారు. హ్యూస్టన్ భారత కాన్సులేట్ జనరల్ అనుపమ్ రాయ్ దగ్గర ఉండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలియజేశారు. అలాగే షాలిని, నిఖిల్ భాటియా అనే ఇద్దరు భారతీయ విద్యార్థులు ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారని, ఈ విషయాన్ని వారి బంధువులకు తెలియజేశామని సుష్మా ట్వీట్ చేశారు. హరికేన్ హార్వీ కారణంగా అమెరికాలోని టెక్సాస్, హ్యూస్టన్ నగరాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో చాలా మంది భారతీయులు నివసిస్తున్నారు.

చారిత్రాత్మక గెలుపు

నంద్యాలలో పోటీ పెట్టి అభాసుపాలయ్యారని అన్నారు. ఈ ఎన్నికలకు ఇంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదంటూ సీఎం తన అభిప్రాయాలను వెల్లడించారు. తాను నంద్యాల ఉప ఎన్నికలో విజయం సాధిస్తామని గట్టి నమ్మకంతో ఉన్నానని, రకరకాల ఛానల్స్ ద్వారా సమాచారాన్ని రాబట్టుకున్నానన్నారు. తాను ఎన్నికలను మొదటిసారి ఎదుర్కోలేదని, చాలా సార్లు ఎదుర్కొన్నానని, కొత్తగా వచ్చిన వారు అర్థం కాకుండా అటు పరిగెత్తి ఇటు పరిగెత్తి ఏమి వెతుక్కోవాలో తెలియకుండా వాళ్ల తత్తరపడ్డారని వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు ఎద్దేవాచేశారు. ఏపీకి న్యాయం చేస్తామన్న నమ్మకంతోనే 2014 ఎన్నికల్లో టీడీపీని ప్రజలు గెలిపించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అవినీతి, కుట్ర రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని, అవకాశవాద రాజకీయాలతో విశ్వసనీయత రాదని, మన నడవడికను బట్టే విశ్వసనీయత వస్తుందని వ్యాఖ్యానించారు. మన నడవడికను బట్టే విశ్వసనీయత వస్తుందని, మన పనితనమే మనల్ని గెలిపిస్తుందన్నారు. శోభానాగిరెడ్డి చనిపోతే తాము అభ్యర్థిని నిలబెట్టలేదని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

శృతి మించిన విమర్శలు: వైకాపా అధినేత వై.ఎస్ జగన్ నా పట్ల ప్రయోగించిన పరుషమైన మాటలు, ఆయన ప్రవర్తన దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్ విమర్శలు శ్రుతి మించాయి. నడిరోడ్డులో కాల్చినా ఫర్వాలేదు..ఉరేసినా తప్పులేదని విమర్శించారు. హద్దులు దాటి మాట్లాడటం వల్లే ఈసీ నోటీసులు జారీచేసింది. 13 రోజులపాటు ప్రతిపక్ష నేత నంద్యాలలో మకాం వేశారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసినా ప్రయోజనం దక్కలేదన్నారు. నంద్యాల ప్రజలు విజ్ఞతను ప్రదర్శించి మంచి తీర్పు ఇచ్చారని చంద్రబాబు అన్నారు.

గెలుపుపై తొలినుంచీ నమ్మకం: ఈ ఉప ఎన్నికల్లో గెలుస్తామనే నమ్మకం తనకు తొలినుంచీ ఉంది. నాకు ఎన్నికలు కొత్తకాదు. కష్టపడే తత్వమే మమ్మల్ని గెలిపించింది. 2014లో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయి. తనకు ఎన్నికలు కొత్తకాదని, దాదాపు 40ఏళ్లుగా రాజకీయాలను చూస్తున్నా. జాతీయ రాజకీయాల్లోనూ కీలకపాత్ర పోషించా. కానీ, ఇలాంటి దారుణమైన రాజకీయాలు నేనెప్పుడూ చూడలేదు. తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైంది. విశ్వసనీయత అనేది మన ప్రవర్తన, మాట్లాడే మాటలతోనే వస్తుంది.

నంద్యాలలో బ్రహ్మాండ విజయం

కల్లలయ్యాయి. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ ఎన్నికల్లో పదిహేనువందల ఓట్లు కూడా సాధించలేకపోవడం గమనార్హం. మొత్తం ఆధిక్యం 27,466 కాగా తెలుగుదేశం పార్టీకి 97,076 ఓట్లు, ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 69,610 ఓట్లు వచ్చాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఉత్కంఠ రేపిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికలో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారు. 27,466 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. మొత్తం ఓట్లలో తెలుగుదేశం పార్టీకి 56 శాతం ఓట్లు రాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. దాదాపు ప్రతి రౌండ్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. సమీప ప్రత్యర్థి, వైకాపా అభ్యర్థి శిల్పామోహన్ రెడ్డి ఏ దశలోనూ ఆధిక్యాన్ని కనబరచలేకపోయారు. ఇక కాంగ్రెస్ పదిహేను వందల లోపు ఓట్లకు మాత్రమే పరిమితమైంది. నంద్యాల ఉప ఎన్నికను అటు అధికార పార్టీ, ఇటు విపక్ష వైకాపా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఈ ఎన్నిక ఫలితంపై ఎంతో ఆసక్తి కనబరిచారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ఈ ఫలితాలు మార్గనిర్దేశం చేస్తాయని, ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమని భావించడంతో ఇరు పార్టీల నేతలు జోరుగా ప్రచారం కొనసాగించారు. చివరి క్షణం వరకూ ఓటర్ల మద్దతు సంపాదించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష నేత జగన్ 13 రోజులపాటు నియోజకవర్గంలో ఉండి ప్రచారం నిర్వహించగా సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో రెండు రోజులు, నోటిఫికేషన్‌కు ముందు రెండు పర్యాయాలు నంద్యాలలో పర్యటించారు. చివరికి పోటీ అభ్యర్థుల మధ్య కాకుండా పార్టీ అధినేతల మధ్య అన్నట్లుగా సాగింది.

సంబరాల్లో మునిగిన టీడీపీ నేతలు...

నంద్యాలలో విజయంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఇకనైనా విపక్ష నేత జగన్ తన తీరును మార్చుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో మంచి మెజారిటీ లభించడంతో తమ కృషికి ఫలితం లభించిందని ప్రచారం నిర్వహించిన నేతలు చెబుతున్నారు.

అభివృద్ధికి నంద్యాల ప్రజలిచ్చిన తీర్పు...ముఖ్యమంత్రి చంద్రబాబు

అభివృద్ధి, సంక్షేమానికి నంద్యాల ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అపూర్వ విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించారని, ఈ విజయం అభివృద్ధికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. నంద్యాలలో జగన్ 15రోజుల పాటు బస చేసి ప్రలోభాలకు పాల్పడినా, ప్రజలు తిరస్కరించారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చేయాలి, ఉరితీయాలని జగన్ చేసి వ్యాఖ్యలు ప్రజల్లో ఆందోళన కలిగించాయి. నంద్యాల ఫలితం రాబోయే ఎన్నికలకు నిదర్శనమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, అవినీతిని నిర్మూలించి ప్రజలు మెచ్చుకునే పాలన అందించి తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండేలా చేస్తామని చంద్రబాబు అన్నారు.

ఆ నమ్మకంతోనే గెలిపించారు...మంత్రి భూమా అఖిలప్రియ

భూమా కుటుంబం, తెలుగుదేశం ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే నంద్యాల ప్రజలు తమకు పట్టం కట్టారని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. తన సోదరుడు గెలుపుపై ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి డిపాజిట్ కూడా దక్కదంటూ వ్యాఖ్యలు చేసిన వారికి ఈ ఫలితం చెంపపెట్టు లాంటిదన్నారు. తమపై నమ్మకంతో ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నంద్యాలను అభివృద్ధి చేస్తామని, మంత్రిగా బాధ్యతలు పెరగడంతో రాయలసీమ అభివృద్ధికి కృషి చేసి తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని అన్నారు.

చంద్రబాబు మూడేళ్ల పాలనకు నిదర్శనం...మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

తెలుగుదేశం పార్టీ మూడేళ్ల పాలనకు నంద్యాల ఉపఎన్నిక ఫలితం నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మరోసారి స్పష్టమైందని విజయవాడలో పేర్కొన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు చంద్రబాబు పడుతున్న కష్టాన్ని నంద్యాల ప్రజలు గుర్తించారని అన్నారు. ఉపఎన్నికల ప్రచారంలో జగన్ వాడిన భాష ప్రజలకు ఆగ్రహం తెప్పించిందని, అదే ఆగ్రహమే ఈ ఫలితాల్లో స్పష్టమవుతోందని అభిప్రాయపడ్డారు. వైకాపా సంస్కృతి ఎలాంటిదో రోజా లాంటి నేతలను చూస్తేనే తెలుస్తోందని ఎద్దేవా చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ రోజాతో అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేయిస్తే తెలుగుదేశం పార్టీదే విజయమని అన్నారు. నంద్యాల ఫలితంతో కాకినాడ కార్పోరేషన్ ఎన్నికలకు సంబంధం ఉండదని, అక్కడా భారీ మెజారిటీతో గెలవబోతున్నామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రౌండ్ల వారీగా ఫలితాలు ఇవీ

రౌండ్	టీడీపీ	వైకాపా	మెజారిటీ
1	5,477	4,279	1,198
2	5,162	3,400	1,762
3	6,640	3,553	3,087
4	6,465	2,859	3,606
5	6,975	3,563	3,412
6	6,161	2,828	3,332
7	4,859	4,312	547
8	4,436	4,088	348
9	4,309	3,430	879
10	4,642	3,156	1,486
11	4,226	3,622	604
12	5,629	4,359	1,270
13	5,690	4,235	1,455
14	5,172	4,125	987
15	6,049	3,760	2,289
16	4,663	5,317	-654
17	5,133	4,148	985
18	4467		3961

వచ్చే ఎన్నికల్లోగా వైకాపా ఖాళీ...

మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మూడేళ్ల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలన మీద నమ్మకంతోనే నంద్యాల ప్రజలు తమ పార్టీకి పట్టం కట్టారని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. విభజనతో రాష్ట్రం నష్టపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్నారని విజయవాడలో అన్నారు.

ప్రజలకు ధన్యవాదాలు..మంత్రి పొంగూరు నారాయణ

తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని అందించిన నంద్యాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఈ విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేత ఇంటింటికీ తిరిగినా ప్రజలు తిరస్కరించారని, జగన్ ఇప్పటికైనా తన ధోరణి మార్చుకుని హుందాగా వ్యవహరిస్తేనే ప్రజలు నమ్ముతారని సూచించారు. నేను మారను, ఇలాగే ఉంటానని అంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ వైకాపా ఒక్క సీటు కూడా గెలవదని అన్నారు.

తొలిరౌండ్ నుంచి టీడీపీదే ఆధిక్యం



కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ జోరు కొనసాగింది. తొలి రౌండు నుంచి అధికార పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఆధిక్యం దిశగా దూసుకువెళ్లారు. సమీప ప్రత్యర్థి, వైకాపా అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిపై వరుస 15 రౌండ్లలో స్పష్టమైన ఆధిక్యతను సొంతం చేసుకున్నారు. పదిహేనో రౌండ్ పూర్తయ్యే సరికి 26,262 ఓట్ల ఆధిక్యంలో కొనసాగారు. చివరి రౌండ్ వరకు అదే ఆధిక్యాన్ని కొనసాగించి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ నెల 24న జరిగిన ఈ ఉప ఎన్నికల్లో భారీగా పోలింగ్ శాతం నమోదైన విషయం తెలిసిందే.

కౌంటింగ్‌లో చెల్లని పోస్టల్ ఓట్లు...

నంద్యాల ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు పటిష్ట బందోబస్తు మధ్య జరిగింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో లెక్కింపు ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 250 పోస్టల్ బ్యాలెట్లు పంపగా 211 మంది ఏ అభ్యర్థికి ఓటు వేయలేదు. మరో 39 పోస్టల్ బ్యాలెట్లు సరైన చిరునామా లేకపోవడంతో వెనక్కి వచ్చాయి.



నీలేకని రాకతో పుంజుకుంటున్న ఇన్ఫీ



న్యూఢిల్లీ: నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నందన్ నీలేకని కంపెనీలో అడుగుపెట్టినప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో ఇన్ఫోసిస్ షేర్ విలువ పుంజుకుంటోంది. దాదావు 4.5 శాతం వృద్ధితో సోమవారం నాటికి షేర్ విలువ రూ. 953.50కి చేరుకుంది. విశాల్ సిక్కా సీఈఓ పదవికి రాజీనామా చేసిన రోజు ఇన్ఫోసిస్ షేర్ విలువ భారీగా పడిపోయిన సంగతి తెలిసిందే. తర్వాత నందన్ నీలేకని వస్తున్నారన్న వార్త వల్లే షేర్ల విలువ పుంజుకోవడం ప్రారంభించింది. ఇక నందన్ నీలేకని గురించి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత షేర్ల ధర పెరుగుదల వేగం మరింత పెరిగింది. ఇది ఇలాగే కొనసాగితే త్వరలోనే ఇన్ఫోసిస్ షేరుకు పునర్వైభవం రాబోతుందనడంలో సందేహం ఉండదని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

‘క్లీన్ 200’ జాబితాలో 7 భారత కంపెనీలు

న్యూఢిల్లీ: పర్యావరణానికి హాని కలగకుండా, క్లీన్ ఎనర్జీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్న టాప్ 200 కంపెనీల్లో ఏడు భారత్ కంపెనీలు ఉన్నాయి. సుజ్లాన్ ఎనర్జీ (55వ స్థానం), భారత్ హెవీ ఎలక్ట్రానిక్స్ (85), టాటా కెమికల్స్ (144), ఎక్సైడ్ ఇండస్ట్రీస్ (155), ఐడీఎఫ్సీ లిమిటెడ్ (167), థెర్మాక్స్ లిమిటెడ్ (169), హావెల్స్ ఇండియా (200) కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. యాజ్ యూ సో, కార్పోరేట్ నైట్స్ స్వచ్ఛంద సంస్థలు రూపొందించిన ఈ కార్బన్ క్లీన్ 200 జాబితాలో మ్యూనిచ్‌కి చెందిన సీమన్స్ ఏజీ సంస్థ మొదటి స్థానంలో నిలిచింది. అలాగే చైనా నుంచి 68 కంపెనీలు ఈ జాబితాలో స్థానం దక్కించుకున్నాయి. ఈ జాబితా రూపకల్పనలో ఆయిల్ అండ్ గ్యాస్, బొగ్గు, ఆయుధ కంపెనీలను పరిగణలోకి తీసుకోరు.

మై బిజినెస్‌ను ఆవిష్కరించిన మేక్ మై ట్రిప్

ముంబై: దేశంలో అతిపెద్ద ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ మేక్ మై ట్రిప్ తాజాగా భారత్‌లో కార్పొరేట్ ట్రావెల్ సెగ్మెంట్ మై బిజినెస్ ను ఆవిష్కరించింది. మేక్ మై ట్రిప్ తాజాగా ప్రవేశపెట్టిన మై బిజినెస్‌తో అనువైన ప్రయాణ విధానం, సమర్థవంతమైన సెల్ఫ్ బుకింగ్ సాధ్యమవుతాయి. మేక్ మై ట్రిప్ వినియోగదారులు యాప్‌ను వినియోగించి బిజినెస్ ట్రావెల్ సౌకర్యాన్ని పొందవచ్చు. ఈ సౌలభ్యంతో వినియోగదారులు అన్ని పనులను తక్కువ ధరలకు అత్యంత సులభంగా నెరవేర్చుకోవచ్చు. ఈ నూతన ఆవిష్కరణ సందర్భంగా సిఐఓ ఇండియా సహ భాగస్వామి రాజేష్ మాగోవ్ మాట్లాడుతూ మేక్ మై ట్రిప్ నిత్యం భారతీయ వినియోగదారుల అవసరాలను పర్యవేక్షిస్తూ పరిష్కారమార్గాలు సూచిస్తుంది. ఈ నేపథ్యంలో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఈ నూతన సేవలను ప్రారంభించామన్నారు.

సిగ్నా టిటికె బీమాతో మరింత ప్రయోజనం


ముంబై:యుఎస్ ఆధారిత గ్లోబల్ ఆరోగ్య సేవా లీడర్ సిగ్నా కార్పొరేషన్, టీటీకే గ్రూప్‌లు సంయుక్తంగా సిగ్నా టీటీకే ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టాయి. లబ్ధిదారులకు మరింత ప్రయోజనం చేకూరేందుకు ఈ పథకం దోహదపడుతుందని సంస్థ తెలిపింది. లబ్ధిదారుకు తీవ్రమైన అనారోగ్యం, శాశ్వత అంగవైకల్యం ఏర్పడినపుడు ఈ బీమా ఆదుకుంటుందని పేర్కొంది. ఈ సందర్భంగా సిగ్నా ఆరోగ్య బీమా సీఇఓ, ఎండి సందీప్ పటేల్ మాట్లాడుతూ సిగ్నా టీటీకేలో వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నిస్తుంటామన్నారు. పట్టణ, గ్రామీణ వినియోగదారులకు ఈ పథకం అత్యధిక ప్రయోజనం కల్పిస్తుందన్నారు.

భారత్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న ఇజ్రాయిల్



హైదరాబాద్: ఇజ్రాయిల్‌లో భారతీయ పర్యాటకుల సంఖ్యను వృద్ధి చేసేందుకు ఇజ్రాయిల్ పర్యాటక మంత్రిత్వ శాఖ భారతదేశంలో తమ రెండవ రోడ్ షోను నిర్వహించింది. ముంబైలో ఆగస్టు 21న ప్రారంభమైన ఈ రోడ్ షో ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు మీదుగా జరిగి ఆగస్టు 30వ తేదీన చెన్నైలో ముగియనుంది. ఈ రోడ్ షో గురించి ఇజ్రాయిల్ టూరిజం మంత్రి హసన్ మదా మాట్లాడుతూ “ 2017లో గత ఏడు నెలలుగా 34వేల మందికి పైగా భారతీయులు ఇజ్రాయిల్‌ను సందర్శించారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకూ 36% వృద్ధి భారతీయ పర్యాటకుల సంఖ్య పరంగా కనిపించింది. గత సంవత్సరం జూన్‌తో పోలిస్తే ఈ సంవత్సరం జూన్‌లో ఇజ్రాయిల్‌ను సందర్శించిన భారతీయ పర్యాటకుల సంఖ్య పరంగా 79% వృద్ధి నమోదయింది.

నియోకాట్‌ను ఆవిష్కరించిన డనాన్



హైదరాబాద్: ప్రముఖ డనాన్ ఇండియా తాజాగా తన గ్లోబల్ బ్రాండ్ నియోకటైన్ ఇండియాను ప్రవేశపెట్టింది. ఈ నియోకటైన్ అనేది హైపొల్లెర్జెనిక్, అమైనో ఆసిడ్ బేస్డ్ ఫార్ములా(ఏఏఎఫ్) దీనిని చిన్నారుల ఎదుగుదలకు వినియోగిస్తుంటారు. ఈ సందర్భంగా నియోకాట్ ఇండియా భారత్, ఆఫ్రికా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పైర్రే ఆండ్రే తెరిస్సే మాట్లాడుతూ మాతాశిశువులకు అనువైన పౌష్టికాహారాన్ని అందించేందుకు సంస్థ పలు పోషకాహార ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువచ్చిందన్నారు. వైవిధ్యభరితమైన రుచితో ఇది ఆకట్టుకుంటుందన్నారు. ఆరోగ్యకరమైన జీవితానికి ఇది నాంది పలుకుతుందన్నారు.

త్వరలో భారత్‌లో రినాల్ట్ కాప్చర్ ఆవిష్కరణ

హైదరాబాద్: భారత్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రినాల్ట్ బ్రాండ్ తాజాగా రినాల్ట్ కాప్చర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపింది. భారత్‌లో మరింత వృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపింది. అలాగే భారత్‌లో 300 డీలర్‌షిప్ అవుట్‌లెట్‌లను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. వీటి ఏర్పాటుతో సంస్థ మరింత విస్తృతమవుతుందని సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా రినాల్ట్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఓ సుమిత్ షాహ్నే మాట్లాడుతూ రినాల్ట్ అంతర్జాతీయంగా ఎదిగేందుకు భారత్ కీలకం. అందుకే భారతీయ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కార్లను రూపొందిస్తున్నామన్నారు.



నోటి దురుసుకు ఓటు తీర్పు

• తిట్లకు ఓట్లు రాలని వైనం? • వైసిపిని ఓటుతో ఉరి తీశారు

హైదరాబాద్, న్యూస్‌నెట్‌వర్క్‌: నంద్యాల ఓటర్ల చైతన్య వంతులని నిరూపించుకున్నారు. వైకాపా నేతల నోటి దురుసుకు ఓటుతో గుణపాఠం చెప్పారు. వైసిపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా జగన్ వ్యూహాలు నంద్యాలలో బెడిసికొట్టాయి. తన ప్రసంగాలతో రాద్ధాంతం చేస్తే ఓట్లు రాలుతాయన్న జగన్‌కు జనం తగిన రీతిలో దెబ్బ తీశారు. తిట్ల పురాణంతో ఓటర్లను ఇట్టే ఆకర్షించవచ్చని వైసిపి అధినేత ఆశలపై నంద్యాల ఓటర్లు నీళ్లు చల్లారు. వైకాపా జగన్ ఎన్నికల ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబుపై తిట్ల పురాణం లఘించుకున్న తీరుపై అటు రాజకీయ మేధావులు, ఇటు ప్రజలు వైపాకా చీదరించుకున్నట్లు తెలియకనే తెలుస్తోంది. చంద్రబాబును నడి రోడ్డుపై కాల్చేసినా తప్పులేదు. చంద్రబాబును నడిరోడ్డుపై ఉరితీసినా ఏమాత్రం తప్పు కాదు, నడిబజారులో బట్టులూడదీయండంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విది తమే. జగన్ తిట్ల పురాణానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే ఆయన రాజకీయ సలహా దారు పీకే (ప్రశాంత్ కిషోర్) పాచికలు నంద్యాల్లో పారలేదు. రాజకీయాల్లో ఒకరి నొకరు పరస్పరం నిందలు వేసుకోవడం ఆనవాయితి. ఇంకాస్త వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ నేతలకు అలవాటే. అయితే జగన్ దూకుడుగా చంద్రబాబును కాల్చినా. ఉరితీసినా, బట్టలూడదీసినా తప్పులేదని వ్యాఖ్యలు చేయ దంతో నంద్యాల ఓటర్లు వైకాపాను దూరంగా పెట్టినట్లు తెలుస్తోంది. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల్లో ప్రచారమంటే ప్రధానంగా అభివృద్ధి కార్యక్రమాల ప్రస్తావన ఉంటుంది. అయితే నంద్యాల ఉప పోరులో పరిస్థితి పూర్తి భిన్నంగా మారింది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారం మొత్తం వ్యక్తిగత విమర్శ లతో హోరెత్తిపోయింది. రోజా సైతం తనదైన శైలిలో మంత్రి అఖిల ప్రియపై మండ పడ్డారు. ప్రచారంలో వ్యక్తిగత దూషణలకు దిగారు. భూమా కుటుంబానికి ఓటు బ్యాంకు కలిగి ఉండటం, ఆ కుటుంబంపై వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలపై నంద్యాల ప్రజలు మండిపడ్డారని ఓటు బ్యాంకు తేటతెల్లం చేస్తోంది.

జూన్ నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి


• రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఏకైక సీఎం కేసిఆర్
• ఎస్ఆర్ఎస్‌పి కాల్వల మరమ్మత్తులకు రూ. 806 కోట్లు
• కాకతీయ కాల్వల ద్వారా రెండు పంటలకు సాగునీరు
• వ్యవసాయ శాఖలో 2వేల మందికి ఉద్యోగాలు
• ప్రతి మండలానికి సబ్ రిజిస్టర్ కార్యాలయం
• రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు



కరీంనగర్- సూర్యప్రధానప్రతినిధి; కాళేశ్వరం ప్రాజెక్టు పనులు యుద్ద ప్రాతిపదికన శరవేగంగా జరుగుతున్నట్లు వచ్చే జూన్ నాటికి పూర్తి చేయనున్నట్ల రాష్ట్ర మంత్రి టిపారుదల, మార్కెటింగ్ శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం మంత్రి జగిత్యాల జిల్లాలోపెగడపల్లి, ధర్మ పురి, మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రి పెగడపల్లికి చేరుకొని తెలంగాణతల్లి విగ్రహ ఆవిష్కరణ చేశారు. తదుపరి డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేడిసిసి బ్యాంకు నూతనశాఖను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ తర్వాత బోరు ఇంకుడు, బావిమంగుడు ఉండదని అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన తొలి ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. మిషన్ భగీరథ పనుల శరవేగంగా సాగుతున్నాయని, 80శాతం ఇప్పటికే పూర్తయ్యా యన్న డిసెంబర్ వాటికి ఇంటింటికి నల్లా నీరు అందిస్తామన్నారు. కాళేశ్వరం నుండి వచ్చే నీళ్లను అతి తక్కువ ఖర్చు, సమయం, ఎక్కువ ఆయ కట్టుతో వరద కాల్వలలకు 1000 కోట్ల ఖర్చుతో చేపట్టి పనులను శంఖుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. మేడిగడ్డ దగ్గర గత జూన్, జులై మాసాల్లో 250 టిఎంసి నీరు సముద్రంలోకి వెళ్లాయని అక్కడే కట్టకట్టి రోజుకు 2 టిఎంసిల నీరు తీసుకొని ఒక టిఎంసి ఎల్ఎండికి, ఒక టిఎసం ఎస్ఆర్ఎస్‌పికి ఇస్తారని అన్నారు. వచ్చే సంవత్సరం నుండి కాలంతో సంబంధం లేకుండా సాగు నీరంది స్తామని అన్నారు. కేవలం వేయి కోట్లతో 10 నెలలో ప్రాజెక్టు పూర్తి చేస్తామ న్నారు. వచ్చే జూన్‌కి నిరందిస్తామని అన్నారు. 2005లో మిడ్‌మానేరు ప్రాజెక్టు శంకుస్థాపన జరుగగా, గత ప్రభుత్వాహాయంలో 106కోట్లు ఖర్చు పెట్టగా, ప్రస్తుత ప్రభుత్వం మూడేండ్లలో 407 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు 10 టిఎంసిల నీరు నింపుతామన్నారు. హుస్నాబాద్, మానకొండురు నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరందించినట్లు తెలిపారు. ఎల్లంపల్లి ఆర్‌ఆండ్ ఆర్ పూర్తి చేసి మొదటి సంవత్సరం 5 టిఎంసిలు, రెండో సంవత్సరం 10టిఎంసిలు, మూడో సంవత్సరం 21 టిఎం సిల నీరు అందిస్తామన్నారు. 30 ఏండ్ల తర్వాత గండి గోపాల్‌రావుపేట చెరువు కు నీరిచ్చామన్నారు. ఎస్ఆర్ఎస్‌పి కాల్వల మరమ్మత్తులకు రూ. 806 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే జూన్ నాటికి కాళేశ్వరం నీరు వచ్చే లోపల కాల్వలల ఆధునీకరణ పనులు పూర్తిచేసి చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరంది స్తామన్నారు. వరద కాల్వల ద్వారా కాకతీయ కాల్వల ద్వారా రెండు పంటలకు సాగునీరు అందిస్తామన్నారు. ఎరువులు, విత్తనాలకు కొరత లేదని, కరెంటుకు కొరత లేదని ఆయన అన్నారు. 2వేల మందికి వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు నియామకం చేసినట్లు, ప్రతి 5వేలు ఎకరాలకు ఒక వ్యవసాయాధికారిని నియమించినట్లు తెలిపారు. భూముల సత్వర రిజిస్టేషన్‌కు ప్రతి మండలానికి ఒక సబ్ రిజిస్టేషన్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి ప్రతి పేద రైతుకు ఎకరాకు 8వేలు పెట్టుబడికై రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు.పెన్షన్లు, 6కిలో బియ్యం, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ సంక్షేమ పథకాలతో ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాల కల్పన చేస్తున్నట్లు, వైద్యుల నియామకం చేసినట్లు, కేసిఆర్ కిట్ పథకంతో ప్రసనానికి 12వేలు, కేసిఆర్ కిట్ , తల్లి బిడ్డలకు అవసరమ్యే వస్తువులు అందచేస్తున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందాలన్నారు. రాష్ట్రంలో విద్యాపరంగా 520 ఆంగ్ల రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతి మండలానికి 2-3 చొప్పున, ఏర్పాటు చేసినట్లు ఎస్సి, ఎస్టి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ఆంగ్ల మాధ్యమాలలో ప్రారంభించి విద్య, వైద్య రంగాల్లో మార్పులు తెచ్చామన్నారు. పెగడ పల్లిలో మార్కెట్ యార్డు 1గౌడోన్ మంజూరు చేశారని, రైతు విశ్రాంత, మార్కెట్ యార్డు ఆఫీసు మంజూరు చేశామని, కనీస సౌకర్యాలకు కోటి రూపాయాలు మంజురు చేస్తామన్నారు. వెల్గటూరు మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న ప్రభుత్వచీఫ్‌విఫ, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజాధనం నూటికి నూరు పాళ్లు ప్రజలకు అందలనేదే ప్రభుత్వ తలంపలని అన్నారు. తెలంగాణ పునర్ని ర్మాణంలో భాగంఅ బంగారు తెలంగాణ ధ్యేయంగా అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోటి ఎకరాలకు నీరివ్వాలనే సంకల్పం తో మూడున్నర ఏండలలో చాల చిన్న ప్రాజెక్టు పూర్తి చేసినట్లు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విదంగా వచ్చే సంవత్సరం నుండి రైతులకు పెట్టుబడి క్రింద ఎకరాకు వేల రూపాయాలు అందచేయనున న్టల్లు తెలిపారు. భూరికార్డుల ప్రక్షాళణ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బ్యాంకు అకౌంట్‌లో లాగా భూ రికార్డులకు సత్వర సేవలు అందచేయనున న్టల్లు తెలిపారు. మిషన్‌కాకతీయ ద్వారా వలసలు చెరువులు మరమ్మత్తులు పూర్తి చేసి ఆయకట్టును పూర్తి స్థాయిలో వినియోగం చేయనున్నట్లు ఆయన తెలి పారు. రెడ్లన్ని బాగు చేస్తున్నట్లు డబుల్ బెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న పెద్దపల్లి ఎంపి బాల్క సుమన్ మాట్లాడుతూ ప్రాజెక్టు లు నిర్మిస్తున్నట్లు తెలంగాణను సస్యశ్యామలం చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి క్రింద రూ. 8వేలు వచ్చే సంవత్సరం నుండి అందచేయ నున్నట్లు, రైతుల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమని, బంగారు తెలంగాణాలో భాగమే సస్యశ్యామలమైన తెలంగాణ అన్నారు.

గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా రాష్ట్ర, స్థాయిలో రైతు సంఘాల ఏర్పా టు చేయనున్నట్లు రైతులను రాజులుగా నిలబెట్టె చర్యలు ప్రభుత్వం నడంకట్టిందన్నారు. ఎంపి నిధుల నుండి ధర్మపురి నియోజకవర్గానికి రూ.1.16 కోట్లు ఈ సంవత్సరం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 2200 ఎకరాల ఆయకట్టుకు రూ.1920.81లక్షల వ్యయంతో చేపట్టిన తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకానికి, 1200 ఎకరాల ఆయకట్టుకు రూ. 1301 లక్షల వ్యయంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకానికి మంత్రి ప్రారం భోత్సవం చేశారు. ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి దేవాలయానికి వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు,రాష్ట్ర సహకార బ్యాంకు చైర్మెన్ రవీందర్‌రావు ,కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నీటిపారుదల సంస్థ చైర్మెన్ ఈద శంకర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డి, ఇంచార్జి జేసి ముషారఫ్ ఫారుఖీ, జగిత్యాల ఆర్డివో డా, జి. నరేందర్, కెడిసిసి బ్యాంకు సిఈవో సత్యనారాయణరావు, నాబార్డు ఏజిం రవిబాబు, పిఏసిఎస్ చైర్మెన్ నీరుగంటి వెంకటరమణరావు, ఎంపిపి కాసిట్టి సత్తయ్య, మమత, జడ్పిటిసి గజ్జెల వసంత స్వామి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం కృషి : బాలకృష్ణ



హైదరాబాద్,సూర్యప్రతినిధి: టీడీపీని గెలిపించిన నంద్యాల ప్రజలకు ఎమ్మెల్యే బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం బాలకృష్ణ మాట్లాడుతూ నంద్యాల్లో ఘన విజయం సాధించిన భూమా బ్రహ్మానందరెడ్డిని ఆయన అభినందించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం అహ ర్నిశలు కృషి చేస్తోంది. టీడీపీకి అన్నివర్గాల మద్దతు ఉందన్న విషయం నంద్యాల ఉప ఎన్నికలతో మరోసారి స్పష్టమైంది. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, టీడీపీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని బాలకృష్ణ పిలుపునిచ్చారు. నంద్యాల ఎన్నికల కౌంటింగ్‌లో టీడీపీ ఏకఛత్రాధిపత్యం కొనసాగింది. మొత్తం 19 రౌండ్లలో ఓట్లను లెక్కించారు. ఇందులో టీడీపీ మొత్తం 18 రౌండ్లలో దూసుకుపోయింది. వైసీపీ కేవళం ఒక్క 16వ రౌండ్‌లో మాత్రం 654 ఓట్ల ఆధిక్యం సాధించింది. ఈ రౌండ్‌లో టీడీపీ- 4663, వైసీపీ-5317 ఓట్లు వచ్చాయి.

'నంద్యాల ప్రజలకు రుణపడి ఉంటా'



నంద్యాల, సూర్యప్రతినిధి: చారిత్రాత్మక తీర్పు ఇచ్చి నంద్యాల ప్రజలకు రుణపడి ఉంటామని మంత్రి భూమా అఖిలప్రియ, భూమా బ్రహ్మా నంద రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి మాట్లా డుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హామీలను నెరవేరుస్తామని తెలిపారు. కుట్ర రాజకీయాలకు తావులేదని ప్రజలు నిరూపిం చారని మంత్రి అన్నారు. భూమా నాగి రెడ్డి చని పోయిన తర్వాత వచ్చిన ఎన్నికల్లో మళ్లీ తన తండ్రీ నంద్యాల,ఆలగడ్డ ప్రజలని, తన తల్లిదండ్రులను ఏ విధంగా చూసుకోవాలని అనుకున్నారో, అదేవిధంగా రెండు నియోజక వర్గాల ప్రజలను చూసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంత మెజారిటీ ఇచ్చి గెలిపించిన నంద్యాల ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శిల్పా బ్రదర్స్ ఎన్నో అక్రమాలు చేశారని,ఆవిషయం తెలియక జగన్ శిల్పాకు సీటు ఇచ్చారని, కానీ ఇక్కడకు వచ్చిన తర్వాత వాళ్ల కూడా తలకొట్టుకుని ఎందుకు టిక్కెట్ ఇచ్చామా అన్న పరిస్థితి వచ్చిందని, నంద్యాలలో శిల్పా బ్రదర్స్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ లేవని, జగన్ చేసిన వ్యాఖ్యాలు కూడా ప్రజలు చూశారని, వ్యక్తిగతంగా తనపై కూడా విమర్శ లు చేశారని, శిల్పా బ్రదర్స్ చనిపోయినతన తల్లిదండ్రులపై కూడా విమర్శలు చేశారని తెలిపారు. ఇలాంటివన్నీ ప్రజలు దృష్టిలో పెట్టుకుని,వైసీపీకి బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో మంచి మెజారిటీతో బ్రహ్మానందరెడ్డిని గెలిపించారని మంత్రి అఖిల ప్రియ తెలిపారు.


కృష్ణా నికర జలాల్లో పాలమూరు వాటా ఎంత?



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : సొంత రాష్ట్రంలో కృష్ణానదీ జలాల వాటా కోసం పోరాడాల్సి రావడం దురదృష్ట కరమని ప్రొఫెసర్ హరగోపాల్ ఆవే దన వ్యక్తం చేశారు. పాలమూరు అధ్యయన వేదిక అధ్వర్యంలో సోమవారం స్థానిక షాద్ నగర్ రోడ్లు భవనాల శాఖ అథితి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలను ప్రధానాం శాలుగా చేసుకుని తెలంగాణ ఉద్యమం చేశామని, కానీ మూడేళ్ళ కాలంలోనే వాటికోసం మళ్లీ ఆందోళనలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఉద్యమపార్టీ టీఆర్ఎస్ కృష్ణాజలాల విషయంలో మహబూబ్‌నగర్ జిల్లాపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏ మాట పట్టించుకోక పోవడం శోచనీయం అన్నారు. ఉద్యమంలో పనిచేసిన వారి మంచి మాటలు కూడ ప్రభుత్వ చెవికి ఎక్కడం లేదని దుయ్యబట్టారు. .ఇప్పుడు నీళ్ళు రాక పోతే ఇంకెప్పుడూ రావని అన్నారు. ప్రతిపక్షాలు అన్ని ఏకమవడం మంచి పరిణామం అన్నారు. ఎలా గైనా ప్రభుత్వంపైన ఒత్తిడి పెంచి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు నీటి వాటా లో అన్యాయం జరగకుండా చూడాలి అన్నారు. మరోవైపు నల్గొండ జిల్లాకు నీటిని తరలించేందుకు ప్రయత్నాలు జరగడం దురదృాఎష్టం అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అన్నన్నా.. స్వరం మార్చిన జగనన్నా

• నంద్యాల ప్రజలు నాంది పలికారు • ఫ్యానుకు ఫ్యాన్స్ కాదంటూ తేల్చేశారు • ఘోరంగా ఓడించి చరిత్ర సృష్టించారు
• వైసిపి వర్గాల్లో పెరిగిన ఓటు భయం • 2019నాటికి ఇవే ఫలితాలంటున్న టిడిపి • ఎంఎల్‌సి పోయే... ఎంఎల్ఏ రాకపాయే? • నంద్యాలలో నవ్వుల పాలైన నవ రత్నాలు • వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రచారాలు



హైదరాబాద్,న్యూస్ నెట్‌వర్క్: ఊగిపోతూ ప్రసంగాలు. ఆగ్రహిస్తూ అనుచిత వ్యాఖ్యలు. వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రచారాలు. సభకు వచ్చిన జనాలను చూసి పూనకాలు. ప్రభుత్వాన్ని ఎండగడుతూ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలు. ప్రజలు మా వైపే నంటూ డాంభికాలు. ఆపై పిట్టకథలు. ధర్మం మాది..అధర్మం టిడిపిదే నంటూ నంద్యాల ఉప పోరు 2019 ఎన్నికలకు నాందీ అని తేల్చిచెప్పడం. చంద్రబాబును కాల్చేయండి... చంద్రాబాబును ఉరి తీయండి.. బాబు బట్టలూడదీయండి అంటూ జగన్ బహిరంగంగా ప్రసంగాలు ఏ మాత్రం పనిచేయలేదు. నంద్యాలలో నవరత్నాలు నవ్వుల పాల య్యాయి. వెరసి ఉప పోరులో వైకాపాను ఘోరంగా ఓడించి నంద్యాల ప్రజలు 2019కి నాందీ పలికారు. ఎన్నికల్లో నంద్యాలఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి.. రాబోయే రోజుల్లో నవరత్నాల వెలుగులకు నంద్యాల నుంచే నాంది పలకండి అని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యాఖ్యలకు నంద్యాల ప్రజలు తమదైన శైలిలో సమాధానం చెప్పారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నంద్యాల ప్రజలు తనపై చూపిస్తోన్న ప్రేమానురాగాలను చూసి చంద్రబాబు వెన్నులో భయంపుట్టిందని, అందుకే అడ్డదారుల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నా రని జగన్ ఎద్దేవ చేసిన విషయం విదితమే. మీరంతా నాకోసం వచ్చి ఎండలో నిల్చున్నారు. చిరునవ్వుతోనే ఆత్మీయతలను పంచిపెడుతున్నారు. మీ అందరి ప్రేమా నురాగాలకు నేను కృతజ్ఞుడిని. ఇక్కడికొచ్చిన ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు.. ప్రతి అవ్వకు, ప్రతి తాతకు.. ప్రతి సోదరుడికి, ప్రతి స్నేహితుడికి.. చేతులో జోడించి, శిరస్సు వంచి పేరుపేరునా హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. నంద్యాలలో ఉప ఎన్నిక జరుగుతున్నాయి. దాదాపుగా ప్రతి గ్రామంలో తిరిగాం. ఈ 13 రోజులపాటు మీరు పంచిన ఆత్మీయతను చూశా. నేనొక్కడినేకాదు.. రాష్ట్రం మొత్తం కూడా చూసింది. ఆ ఆత్మీయత.. చంద్రబాబు వెన్నెముకలో భయాన్నికూడా పుట్టించింది. అందుకే సీఎంతోపాటు క్యాబినెట్ మొత్తం ఇక్కడికి దిగింది. గడిచిన మూడున్నర సంవత్సరాల్లో చంద్రబాబును నంద్యాల రోడ్లపై ఎప్పుడైనా చూశారా? అని వైకాపా అధినేత ఊక దంపుడు ఉపన్యాసాలు పలితం ఇవ్వలేదు. అవినీతికి, దుర్మార్గానికి వ్యతిరేకంగా ఓటు వేయబోతున్నారంటూ చేసిన వ్యాఖ్యలకు నంద్యాల ఓటర్లు తగిన రీతిలో ఓటు పాఠం చెప్పారు. బహిరంగ సభల్లోనూ, ప్రచారాల్లోనూ జగన్ తన ప్రసంగంలో కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా... ఉప ఎన్నికలు వచ్చేదాకా ఒక్క రోజైనా ఆయన నంద్యాల నడిరోడ్డుపై కనిపించారా? పేదలకు ఇళ్లు, రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రావలంటే బాబు రావాలని టీవీల్లో ప్రచారం చేశారు. మరి ఈ మూడున్నరేళ్లలో హామీని నిలబెట్టు కున్నారా? , డ్వాక్రా మహిళలకు హామీలు ఇచ్చారు..14 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తానని మాటిచ్చారు.. నిలబెట్టుకున్నాడా? ఆయన సీఎం అయిన తర్వాత రేషన్ సరుకుల్లో ఎన్నింటికి కత్తెర వేశారు? ఎన్నికలప్పుడు టీవీల్లో ఏమేం చెప్పించారు? జాబు రావాలంటే.. బాబు రావాలన్నారు.. జాబు రాకుంటే ప్రతి ఇంటికీ రూ.2 వేలు ఇస్తామన్నారు. ఆయన సీఎం అయి 38 నెలలలైంది. 1.70కోట్ల ఇళ్లున్నాయి. ప్రతి ఇంటికీ 78 లక్షలు బాకీ పడ్డాడా లేదా? వీటిలో కనీసం ఒక్క రూపాయానై ఇచ్చాడా? ప్రజలను మోసం చేశాడు. ఆయన సీఎం కావడం కోసం సమాజంలోని అన్ని వర్గాలనూ మోసం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన మోసాలకు అంతే ఉండదని ఎంత చెప్పినా ప్రజలు వైకాపాను విశ్వసించలేదు. అంతటితో ఆగక నిజం చెప్పనివాడే చంద్రబాబు: జీవితంలో ఒక్క అబద్ధం చెప్పనివాడిని సత్యహరిశ్చంద్రుడు అంటాం. అదే, ఒక్క నిజం కూడా చెప్పనివాడిని నారా చంద్రబాబునాయుడు అంటాం. ముఖ్య మంత్రి హోదాలో మూడేళ్ల కిందట కర్నూలుకు వచ్చి చాలా చెప్పారు. సీఎం చెబితే చేస్తారని మనమంతా అనుకున్నాం. కర్నూలుకు ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ సిటీ చేస్తామన్నారు. ఇప్పుడు నంద్యాలను స్మార్ట్ సిటీ చేస్తామంటున్నారు. ట్రిపుల్ ఐటీ కాలేజీ కడతామన్నారు.. స్విమ్స్ తరహాలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి అన్నారు.. అవుకు దగ్గర పార్క్, మైనింగ్ స్కూలు, ఉర్దూ యూనివర్సిటీ, ఆపారెల్‌పార్కులు, కడతామన్నారు. కేసీ కెనాల్ గుండ్రేవుల ప్రాజెక్టు కడతామని చెప్పారని నంద్యాలలో టిడిపిని నిలదీసిన వైకాపా చివరకు ఓటమినే చవిచూడాల్సి వచ్చింది.

దేవుడు మనకేం చెబుతాడు? అన్యాం చేయొద్దు, అధర్మం చేయొద్దు అని చెబుతాడు. మూడేళ్లుగా జరుగుతోన్న అన్యాయానికి వ్యతిరేకించండి జరుగుతోన్న అన్యాయాన్ని ఇప్పుడు తిప్పుకొట్టే సమయం వచ్చిందని జగన్ తన వ్యాఖ్యలతో జనాలను మెప్పించినా ఓటు రూటు మాత్రం టిడిపి దారే పట్టింది. నంద్యాల ఓటర్లు చాలా లౌక్యంగా వ్యవహరించండి. ఓటు మాత్రం ధర్మానికే ఓటేయండి. న్యాయాన్ని గెలిపించండి. మీకు ఒకటే హామీ ఇస్తున్నా.. నంద్యాల అభివృద్ధిని నాకొదిలేయండి. నంద్యాలను జిల్లా చేస్తామని హామీ ఇచ్చినా వైకాపాను భూస్థాపితం చేశారు.


నవరత్నాలను ప్రకటించాం. అవి ప్రతి ఇంటికీ చేరితే ప్రతి కుటుంబంలో వెలుగులు కనిపిస్తాయని ఎంత నమ్మించినా ఫ్యానుకు ఫ్యాన్సు పట్టంకట్టే కపోయారు. ఓటవి అనంతరం అన్నన్నా ఒక్క నంద్యాల సీటు కాదు..21మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి అందరూ గెలిస్తే అదే రెఫరెండమౌతుందని జగనన్న ఓటమి అవమానాన్ని పక్కదారి పట్టించారు.

టిడిపి విజయంపై యరపతినేని హర్షం



గుంటూరు, మేజర్‌న్యూస్ : నంద్యాల ఉప ఎన్నికలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించారు. యరపతి నేని గుంటూరు జిల్లా టీడీపీ కార్యా లయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఫ్యాన్ రెక్కలు ముక్క లు ముక్కలుగా నంద్యాల ప్రజలు ఓటు హక్కు ద్వారా తీర్పు ఇచ్చారు. యరపతి నేని 5 రౌండ్లు ముగిసేసరికే తెదేపా విజయం ఖాయమైంది వైసీపీ నేతలు ఇంటికి వెళ్లి పోయారు. యరపతినేని నంద్యాల ప్రజలు జగన్ మోహన్‌రెడ్డి మెడ్రామా కంపెనీకి సాక్షిగా టీడీపీ విజయంతో మరోసారి ప్రపంచానికి తెలిపారని అన్నారు. కార్యక్రమంలో స్వీట్ పచుకున్నారు. ఈ కార్య(క్రమంలో ఈస్ట్ ఇన్ ఛార్జ్ మద్దళి గిరిధర్, కంచర్ల శివ రామయ్య, చిట్టా బత్తిన చిట్టిబాబు, బెల్లంకొండ సురేష్, షైక్ షోకాత్, నన్నపనేని విజయలక్ష్మి, పోతురాజు ఉమాదేవి, కొత్తూరు వెంకట్, మహంకాళీ నరసింహరావు, టీడీపీ నేతలు పాల్గొన్నారు

ప్రజావాణికి అధికారులు హాజరుకావాలి



వరంగల్ రూరల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రతీ సొమవారం నిర్వహించే ప్రజావాణీ కార్య క్రమా నికి అన్ని శాఖల అధికారులు తప్ప నిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్ జీవన్ అన్నారు. సోమవారం రూరల్ కలుక్టర్ కార్యాలయంలో నిర్వహిం చిగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్ జీవన్, జాయింట్ కలెక్టర్ యం హరితలు హాజరై పిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రజావాణీ ధరఖాస్తుల పురోగతిపై సమీ క్షించిన అనంతరం మాట్లాడుతూ ప్రజావాణీ ధరఖాస్తులను అర్హత మేరకు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతీ వారం నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజావాణీ సమయంలో ఎటువంటి సమావేశాలు ఏర్పాటు చేసుకోవద్దని , హైదరాబాద్‌లో సమావేశాలు ఉన్నట్లయితే ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా అదికారులకు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓ హరిసింగ్, ఆర్‌డిఓ మహెందర్ జి, వ్యవసాయ అదికారి ఉషాదయాల్, సంక్షేమశాఖ అదికారులు నిర్మల, సురేష్, సర్వర్‌మియా, ఇంచార్జ డిపిఓ అనిల్‌కుమార్‌లతో వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధికే ఓటేశారు

మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్రనాయకుడు మారెప్ప



కర్నూలు, సూర్యప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓటు వేశారని మాజీమంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎం. మారెప్ప అన్నారు. టీడీపీ విజయంతో తన నివాసం లోని మండల సహకార సంఘం చైర్మన్ నవనేపాటి చౌదరి, టీడీపీ నాయకులు బత్తిన జగన్మోహన్‌బాబులతో కలిసి కేకు కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ వైసీపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినప్పటికీ నంద్యాల ఓటర్లు టీడీపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటు వేశారన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధితో పాటు నంద్యాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే 2019 ఎన్నికలకు నాంది అని అన్నారు.

నంద్యాల గెలుపు చంద్రబాబు అభివృద్ధి ఫలం

మాజీ ఎంపీ సబ్బం హరి



కర్నూలు, సూర్యప్రతినిధి : నంద్యాల గెలుపు చంద్రబాబు అభివృద్ధి ఫలమని మాజీ ఎంపీ సబ్బం హరి తెలిపారు. మోదీ, పవన్ వల్ల అధికారంలోకి రాలేదని చంద్రబాబు నిరూపిం చా రని ఆయన కొనియాడారు. ఎవరి సహ కారం లేకుండా టీడీపీ గెలవగలదని నిరూపిం చారని సబ్బం హరి వెల్లడించారు. నోరు పారేసుకున్న జగన్, రోజా లాంటి వాళ్లకు నంద్యాల తీర్పు చెంపపెట్టని ఆయన చెప్పారు. ఏపీ బడ్జెట్ రూ.లక్ష కోట్లైతే రూ. 3 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఎలా చెబుతారని సబ్బం హరి ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ వాస్తవాలు మాట్లాడాలని సబ్బంహరి తెలిపారు.

ఏపీలో వైసిపి మాయం : మంత్రి జవహర్




కాకినాడ : నంద్యాలలో తెదేపాకు భారీ మెజారిటీ ఇచ్చిన నంద్యాల ప్రజలకు మంత్రి జవహర్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వైకాపా మాయమైందని చెప్పడానికి నంద్యాల ఓట్లు లెక్కింపు సరళి సరిపోతుందని జవహర్ చెప్పారు. కాకినాడలో ఆయన మాట్లాడారు. తెదేపాకు 50వేల మెజార్టీ వస్తుందన్నారు. తన మాటలకు విలువ ఇచ్చి తెదేపా ను విజయం వైవు తీసుకు వెళ్లిన దళిత సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఈ విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేత ఇంటిం టికీ తిరిగినా ప్రజలు ఫ్యాన్ కు గాలి లేకుండా చేశారన్నారు.

ఇప్పటికైనా జగన్ ధోరణి మార్చు కుని హుందాగా బ్రతకాలని సూచిం చారు. నియంతలాగే ఉంటే రానున్న ఎన్నికల్లో జగన్ ఒక్కడే పోటీ చేస్తారని జోస్యం చెప్పారు. నంద్యాల మాదిరిగానే కాకి నాడలో తెదేపా విజయం ఖాయమని జవహర్ ధీమా వ్యక్తం చేశారు.

పాలమూరు-రంగారెడ్డిలో రూ. 2,146 కోట్ల అవినీతి

• నా ఆరోపణలు అబద్ధమైతే .. నన్ను జైలుకు పంపండి
• లక్ష్మీదేవిపల్లిని సందర్శించిన నాగం
• బిజెపి నేత నాగం జనార్దన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్‌ః పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల వ్యవహారంలో రూ. 2,146 కోట్ల అవినీతి జరిగిందని,దీనికి సంబందించిన 219 పేజీల డాక్యుమెంట్ ఆధారాలు తన వద్ద ఉన్నాయని అవినీతి జరుగలేదని నిరూపిస్తే జైలుకు వెళ్ళడం కోసమమైనా సిద్ధమేనని బీజేపీ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి మరో మారు స్పష్టం చేశారు. ఈ అవినీతిపై కోర్టుకు వెళ్తానని నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డిజిల్లా జిల్లేడ్ - చౌదరిగూడెం మండలం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రాంతాన్ని సోమవారంనాడు నాగం జనార్ధన్ రెడ్డి సందర్శించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ డిజైన్ ప్లాన్‌ను ఆయన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మొత్తం ఐదు లిఫ్టుల ద్వారా 120 టీఎంసీల నీటిని ఎత్తి పోస్తారనీ, తద్వారా మహ బూబ్‌నగర్, రంగా రెడ్డి, నల్గొండ లోని 12 లక్షల ముప్పై వేల ఏకరాలకు సాగు నీరు అందనుందనీ చెప్పినా, నేటి వరకు లక్ష్మీదేవిపల్లి టెండర్లు వేయకుండా ప్రభు త్వం మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమి టనీ నాగం ప్రశ్నించారు. హైదరాబాద్ దాహార్తి తీర్చేం దుకు ఈ ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని కరవు జిల్లా పాలమూరులో 7 లక్షల ఎకరాలు.. రంగా రెడ్డిలో 5 లక్షలు, నల్గొండ జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు లభించ నుందని చెబు తున్న పుటికీ దాంతోపాటు ప్రాజెక్టు, కాలువల పరిసరాల్లోని గ్రామాలతో పాటు, రాజధాని హైద్రాబాద్ కు తాగు నీరు అందనుందనీ ప్రజలు ఆశలు పెట్టు కున్నారని తెలిపారు. ఇక పరిశ్రమలకు కూడా పది టీఎంసీల నీరు అందుబాటులోకి రానుందనీ చెప్పారని, మహబూబ్ నగర్ లోని శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 120 టీఎంసీలను లిఫ్ట్ చేసే విధంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసిన తెలంగాణ సర్కార్ ఇప్పుడు పనులు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో నాగురావు నామోజీ, పద్మజరెడ్డి, నింగిరెడ్డి,రథంగ్ పాండు రంగారెడ్డి, షాద్‌నగర్ నేతలు శ్రీవర్ధన్‌రెడ్డి, భూపాల్‌చారి, కక్కు నూరి వెంకటేష్ గుప్తా తదితరులు పెద్దఎత్తున హాజరయ్యారు.

గరుడ సేవకు పార్కింగ్ ఏర్పాట్లు

తిరుపతి, మేజర్‌న్యూస్ : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సెప్టెంబరు 27న నిర్వహించే గరుడసేవకు వాహనాల్లో విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోని భారతీయ విద్యాభవన్ పాఠశాల మైదానంతోపాటు దేవలోక్ ప్రాంగణంలో 2500 నాలుగు చక్రాల వాహనాలు నిలిపి ఉంచేలా పార్కింగ్ ఏర్పాట్లు చేపడుతున్నామని టిటిడి తిరుపతి జెఈవో శ్రీ పోల భాస్కర్ తెలిపారు. సివిఎస్‌వో శ్రీ ఎ.రవికృష్ణ, తిరుపతి అర్బన్ ఎస్పీ శ్రీ అభిషేక్ మహంతితో కలసి సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల జెఈవో కార్యాలయంలో ఆర్‌టిసి, టిటిడి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ తిరుమలలో స్థలాభావం కారణంగా నాలుగు చక్రాల వాహనాలను తగ్గించాల్సిన నేపథ్యంలో తిరుపతిలోనే పార్కింగ్ ఏర్పాట్లు చేపడుతున్నామని, భక్తులు టిటిడికి సహకరించి పార్కింగ్ ప్రదేశాలను వినియోగించుకోవాలని కోరారు. తిరుమలలో వాహనాల ట్రాఫిక్‌ను తగ్గించి భక్తులు సౌకర్యవంతంగా రోడ్లపై నడిచేందుకు తిరుపతి నుంచి ఆర్‌టిసి బస్సుల్లోనే వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ పార్కింగ్ ప్రదేశాల నుంచి అలిపిరి వరకు భక్తులను ఉచితంగా బస్సుల్లో చేరవేస్తామని, అక్కడి నుంచి ఆర్‌టిసి బస్సుల్లో తిరుమలకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, వైద్యసౌకర్యం, సూచిక బోర్డులు, లైటింగ్, సమాచార కేంద్రాలు తదితర వసతులు కల్పిస్తామన్నారు. సివిఎస్‌వో ఆకె రవికృష్ణ మాట్లాడుతూ గరుడసేవకు తిరుమలకు పరిమితికి మించి నాలుగు చక్రాల వాహనాలు వెళ్లకుండా తిరుపతిలోనే తగిన పార్కింగ్ ఏర్పాట్లు చేపడుతున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిటిడి చీఫ్ ఇంజినీర్ శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి, అదనపు సివిఎస్‌వో శ్రీశివకుమార్ రెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎం నాగశివుడు, టిటిడి ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, ఎస్‌ఈలు రమేష్‌రెడ్డి, వేంకటేశ్వర్లు, ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి, డిప్యూటీ ఈవోలు శ్రీమతి గౌతమి, వేణుగోపాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



బడుగుల ఓట్లతోనే విజయం

- ఉప ఎన్నికల్లో టీడీ పీ సామాజిక సమీకరణం
- ఉప సమరంలో గెలుపే లక్ష్యంగా పావులు
- తెలుగుదేశానికి బీసీల అండ


అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికలో బడుగుల ఓట్లు అధికార పార్టీకి కలిసి వచ్చాయి. తెలుగుదేశం పార్టీకి బీసీలు అండగా నిలవడంతో గెలుపు సునాయాశమైంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ, వైసీపీ వ్యూహాలు పన్నాయి. ముఖ్యంగా సామాజికపరంగా ఓట్లను ఆకర్షించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాయి. నంద్యాల పట్టణం, రూరల్ మండలం, గోస్పాడు మండలాల్లో 2.09 లక్షల ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1.06 లక్షలు, మహిళలు 1.03 లక్షలు, థర్డ్ జండర్ 61 ఓటర్లు ఉన్నారు. ప్రధానంగా నాలుగైదు సామాజిక వర్గాల ఓటర్లు అధిక సంఖ్యలో ఉండి గెలుపోటములను శాసిస్తున్నారు. దీంతో ఆ వర్గాల ఓటర్లను ఆకట్టుకోవడానికి నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2.09 లక్షలు ఉన్నాయి. అందులో ముస్లిం ఓటర్లు సుమారు 50 వేలు, కాపు, బలిజ ఓటర్లు 45 వేలు, ఆర్యవైశ్యుల ఓటర్లు 22 వేలు, రెడ్డి ఓటర్లు 15 వేలు, క్రిష్టియన్, ఎస్సీ ఓటర్లు 30 వేల వరకు ఉన్నట్లు అంచనా. రెండు మూడు సామాజిక వర్గాల ఓటర్లు అభ్యర్థుల గెలుపోటములపై ప్రధాన ప్రభావం చూపాయి. రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఎదురుచూసిన నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపు ఇరు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. గత ఎన్నికల్లో పోటీ చేసిన కుటుంబాల అభ్యర్థులే కాస్త అటు, ఇటుగా పార్టీలు మారి మళ్లీ బరిలో దిగారు. ఒక వైపు అధికారంలో ఉన్న టీడీపీ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోగా, మరో వైపు వైకాపా ఇక్కడ సీటు గెలుపొందడం ద్వారా మళ్లీ పరువు నిలబెట్టుకోవాలని ప్రయత్నించింది. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో నంద్యాల పట్టణంతో పాటు నంద్యాల, గోస్పాడు గ్రామీణ మండలాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో మొత్తం 2,30,811 ఓట్లకుగాను 1,74,999 ఓట్లు పోలవగా, అందులో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన శిల్పా మోహన్‌రెడ్డికి 78,590 ఓట్లు రాగా వైకాపా తరపున పోటీ చేసిన దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డికి 82,194 ఓట్లు లభించి 3,604 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ మెజార్టీ స్వల్పంగా ఉండటంతో తాజా ఎన్నికల్లో అధికార పార్టీ టీడీపీ, వైకాపాకు గత ఎన్నికల్లో ఏయే గ్రామాలు, పట్టణాల్లో ఏయే ప్రాంతాల్లో మెజారిటీ వచ్చిందో విశ్లేషించారు. పార్టీలు అటుఇటు కావడంతో గత ఎన్నికల్లో ప్రత్యర్థికి మెజార్టీ వచ్చిన ప్రాంతాలను లక్ష్యంగా ఎంచుకున్నారు. నంద్యాల పట్టణంలో చదువు, పాండిత్యంలో తెలివైన వారిగా భావించే ఓ సామాజికవర్గం ఓటర్లు దాదాపుగా 7,500 నుంచి 8,500 వరకు ఉన్నారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఆ సామాజిక వర్గం ఓటర్లకు ఏ పార్టీ కూడా తగిర ప్రాధాన్యం ఇవ్వలేదని సమాచారం. ఉప ఎన్నికలో ప్రతి ఓటూ ఎంతో విలువైనది కావడంతో ఎన్ని కల నిర్వహణలో అనుభవం కలిగిన ఓ నేత ఆ సామాజిక వర్గం ఓట్లకు గాలం వేశారు. అదే సామాజికవర్గం ఎమ్మెల్యే ద్వారా చర్చలు జరిపి వారి కోర్కెలు తీర్చినట్లు సమాచారం. కమ్యూనిటీ హాల్, నదితీరంలో ఒక భవనం, శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని ఆ వర్గం నేతలు కోర్కెలు చిట్టా పెడితే ఎన్నికలు అయిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. నంద్యాల నియోజకవర్గంలో ఓ గ్రామంలో కీలకమైన సామాజిక వర్గం కుటుంబాలు దాదాపు 200 ఉన్నాయి. ఆ వర్గంతో ఓ ప్రధాన పార్టీ నాయకుడు చర్చలు జరిపి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అదే గ్రామానికి చెందిన ఓ నాయకుడి స్థలం ఇందుకోసం ఉచి తంగా ఇప్పించినట్లు తెలిసింది. ఈ పని చేయడం వల్ల గంపగుత్తగా ఆ సామాజికవర్గం ఓట్లు తమకే పడుతాయని ఆ పార్టీ నాయకులు



భావిస్తున్నారు. సామాజిక ఓట్ల సమీకరణంలో ఇలాంటి తెర వెనుక ఒప్పందాలు ఎన్నో. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం, కుల, మత పరంగా ఓట్లు అడగడం ఎన్నికల నియమవాళికి విరుద్ధం కావడంతో నిఘా కళ్లకు చిక్కకుండా ఓట్ల కోసం చీకటి ఒప్పందాలు చేసుకున్నారు. గోస్పాడు మండలంలో ఓ గ్రామంలో సామాజిక వర్గం ఓటర్ల కోసం ఓ పార్టీ నాయకులు ప్రలోభాలకు గురిచేసినట్లు సమాచారం. కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణం, ఓ ప్రార్థనా మందిరానికి మైకులు ఇప్పిస్తామంటూ రహస్య ఒప్పందాలు చేసుకొని ఓట్లన్నీ తమకే వేయాలంటూ ప్రమాణం చేయించుకున్నారని సమాచారం. నంద్యాల పట్టణంలో 3500 ఓట్లకు పైగా ఉన్న ఓ సామాజికి వర్గం నాయకులతో గత పరిచయాలు ఉన్న ఓ నాయకుడు ఈ ఎన్నికల్లో తమకు సహకరిస్తే మీ వర్గానికి ఏమి కావాలన్నా చేస్తామని, ఎన్నికలు అయ్యాక ఓ మంచి ప్రతిపాదనతో వస్తే స్వంత డబ్బులతో ఆ పని చేస్తామని వారికి ఒట్టు వేయించుకున్నట్లు తెలిసింది.

జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, సూర్య బ్యూరో : నంద్యాల ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుపై జుగుప్సాకరమైన ప్రసంగాలు చేసిన వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి నంద్యాల ప్రజలు దేశం అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించిన తీరు చూసైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్గ చేసారు. సోమవారం విజయవాడ జల వనరుల శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికలను సత్యానికి, అసత్యానికి, ధర్మానికి, అధర్మా నికి జరుగుతున్న యుద్ధంగా 2019 రిఫరెండంగా జగన్మోహన్‌రెడ్డి పేర్కొ న్నారని ఆయన అన్నట్లుగానే న్యాయం, ధర్మం వైపు నంద్యాల ఓటర్లు నిలబడ్డారని పేర్కొన్నారు. ఉప ఎన్నికల తీర్పును చూస్తే జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షపార్టీ నాయకునిగా పనికిరాడని నంద్యాల ఓటర్లు నాంది పలికారని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు ఓట్లు వేయరని అభివద్ధికే ప్రజలు పట్టం కడతారని ఇకనైనా జగన్మోహన్ రెడ్డి అండ్ కో పార్టీ గుర్తించాలని హితవు చెప్పారు.

నంద్యాల ప్రజల తీర్పును గౌరవిస్తాం



విజయవాడ, సూర్య బ్యూరో : నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఎపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు రఘువీరారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కానీ ఆ ఆదరణ ఓట్ల రూపంలో కనబడకపోవడానికి కారణం అందరికి తెలిసిన విషయమే. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలను సమీక్షించుకుని మరింత ముందస్తు కార్యచరణతో భవిష్యత్‌లో పని చేస్తామన్నారు. అధికారంతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు.

నంద్యాల.. 2019కి రహదారా?

- జగన్ వ్యాఖ్యలతోనే టీడీపీకి లాభం
- నోటి దురుసుకు ఓటరు తీర్పు
- కొంప ముంచిన జగన్ అతివిశ్వాసం
- డేరా బాబాతో జగన్‌ను పోల్చిన సీఎం చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికల్లో విజయంతో 2019 ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీకి మార్గం సుగమమైనట్లు రాజీకయ విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిపై ప్రతిపక్ష నేత చేసిన వ్యాఖ్యలతోపాటు తన తండ్రితో సమాన వయసు కలిగిన సీఎంపై జగన్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. నోటి దురుసుకు ఓటరు తీర్పు సరైందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జగన్ అతి విశ్వాసమే ఈ ఎన్నికల్లో కొంపముంచిందన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. న్యాయా నికి.. అన్యాయానికి పోటీ.. ! ధర్మానికి.. అధర్మానికి..పోటీ.. నంద్యాల ఉపఎన్నిక ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా వైకాపా అధినేత జగన్ చెప్పిన మాట ఇదే..! నంద్యాల ఎన్నికల్లో వైకాపా ఓటమికి దారితీసిన కారణాల్లో ఇదీ ఒకటి..! నంద్యాలలో వైకాపా ఓటమికి...తెలుగుదేశం పార్టీ అభివృద్ధి నినాదం.. వారు ఎన్నికను ఎదుర్కొన్న తీరుతో పాటు వైకాపా స్వయంర్కృతాపరాధాలు కూడా ఎక్కువుగానే ఉన్నాయనేది విశ్లేషకుల అభిప్రాయం. న్యాయానికి.. అన్యాయానికి.. ధర్మానికి.. అధర్మానికి అని ఆయన చేసిన ప్రచారాన్ని జనం బాగా విశ్లేషించు కున్నట్లుగా అర్థమవుతుంది. సాధారణంగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎవరైనా చనిపోయినప్పుడు ఆ సీటును కుటుంబ సభ్యులకు వదిలేయడం ధర్మం. కానీ నంద్యాలలో వైకాపా ధర్మానికి విరుద్ధంగా పోటీకి నిలిపింది అన్న భావన జనాల్లోకి వెళ్లింది. స్వయంగా జగనే ధర్మం గురించే పదే పదే మాట్లాడ్డంతో జనం దీని గురించే చర్చించుకున్నారు. గెలుపు ముందు నుంచీ ఆ పార్టీ అతి విశ్వాసంతో ఉంది. శిల్పా వంటి బలమైన అభ్యర్థి రావడంతో అది మరింత ఎక్కువైంది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక ఒక్కో తప్పు బయటపడుతూ వచ్చింది. నంద్యాల తొలి సభలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చేయాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద దుమారమే



రేగింది. అది చాలదన్నట్లు సీఎంను ఉరి తీయాలంటూ మరోసారి మాట్లాడారు. ఇవన్నీ జనంలో తీవ్ర దుమారం రేపాయి. ఓటర్లలో చర్చయనీయాంశాలయ్యాయి. జగన్ వైఖరిపై నిరసన వ్యక్తమైంది. మరోవైపు నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధినే అజెండాగా మలిచింది. వైకాపా దానికి ధీటుగా ఏం చేస్తుందో చెప్పాల్సింది పోయి అభివృద్ధి జరగడం లేదని వితండవాదం చేసింది. దీనిపై కూడా ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. జగన్‌కు తోడుగా శిల్పా చక్రపాణిరెడ్డి రోజా చేసిన వ్యాఖ్యలు మహిళల్లో వ్యతిరేకత పెంచాయి. తప్పు మాట్లాడిన తర్వాత కూడా వారు దానిపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేయకపోవడం పార్టీకి మరింత నష్టాన్ని తీసుకువచ్చినట్లు సమాచారం.

మూడు సార్లు ఓడి విజయం...

1999 తర్వాత తెలుగుదేశం పార్టీ ఇక్కడ వరుసగా మూడుసార్లు ఓడిపోయింది. 2014లో తెలుగుదేశం పార్టీతో ఉన్న శిల్పా కూడా వైకాపాకు వచ్చేశారు. కాంగ్రెస్‌లో ఉండగా శిల్పాకు ఉన్న వర్గంతో పాటు వైకాపాకు ఉన్న క్యాడర్ గెలిపిస్తాయని భావించారు. అయితే శిల్పా బలమైన అభ్యర్థే అయినప్పటికీ ఆయనపై వ్యతిరేకత కూడా వైకాపాను దెబ్బ తీసింది. కేవలం సీటు కోసమే ఉపఎన్నికకు ముందు శిల్పా పార్టీ మారారనే భావన కొన్ని వర్గాల్లో వచ్చింది. ఎన్నికల సభలో శిల్పా మోహనరెడ్డి సోదరుడు చక్రపాణిరెడ్డి కొన్ని సామాజిక వర్గాలపై చేసిన వ్యాఖ్యలు వారిలో వ్యతిరేకతను పెంచాయి. పార్టీ భ్యర్థిగా ఉండి కూడా శిల్పా మోహనరెడ్డి ప్రచారంలో ఎక్కువగా పాల్గొనకపోవడం చర్చయనీయాంశంగా మారింది. ముగ్గురు ముస్లిం యువతులపై అత్యాచారం చేసిన నిందితులకు అండగా నిలిచారన్న ప్రచారం ఆ వర్గంలో వ్యతిరేకతను పెంచింది. అధికారంలో ఉండగా ముస్లిం యువతను కేసులతో వేధించడం వారిని దూరం చేసింది. నంద్యాల రూరల్ లో దళితుల భూమిని పథకం ప్రకారం కాజేసిన వ్యక్తులకు శిల్పా అండదండలు అందించడం వివాదాస్పదైమ్ంది.

అభివృద్ధే టీడీపీ అజెండా...

నంద్యాల అభివృద్ధిని అధికార పార్టీ ఎన్నికల అజెండాగా మార్చింది. భూమా తెలుగుదేశం పార్టీలోకి వచ్చాకే నంద్యాల అభివృద్ధి మొదలైందన్న విషయాన్ని బాగా ప్రచారం చేసింది. అదే సమయంలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి కూడా శిల్పా నంద్యాలను పట్టించుకోలేదన్న విషయాన్ని చెప్పడంతో పాటు అభివృద్ధికి అడ్డుపడ్డారన్న విషయాన్ని జనాల్లోకి తీసుకెళ్లగలిగింది. వైకాపా మీద ఉన్న ఈ వ్యతిరేకతలతోపాటు వైకాపా నాయకుల వ్యాఖ్యలను తెదేపా హుందాగా ఎదుర్కోవడం, అభివృద్ధే ప్రధాన అజెండా అన్నట్లుగా సాగడం, తెలుగుదేశం పార్టీ అనుసరించిన ఎన్నికల వ్యూహం ఇవన్నీ ఆ పార్టీ విజయానికి బాటలు పరిచాయి.

మీ-కోసం అర్జీల పరిష్కారంలో
కృష్ణా జిల్లా రాష్ట్రంలో మొదటిస్థానం: కలెక్టర్



విజయవాడ, సూర్య బ్యూరో : మీ-కోసంలో 12 లక్షల 22వేల 385 అర్జీలు రాగా 12 లక్షల 16 వేల 178 అర్జీలు పరిష్కారించి 99.49 శాతంతో రాష్ట్రంలోనే కష్ణాజిల్లా మొదటి స్థానంలో వుందన్నారు. కాలంచెల్లిన అర్జీలు జిల్లాలో 40 వేలు వరకు వుండగా త్వరితగతిన పరిష్కరించి ప్రస్తుతం 1200 మాత్రమే వున్నాయన్నారు. అర్జీల పరిష్కారంలో ఆయా శాఖాధిపతులతో రోజువారీగా టెలికాన్ఫరెన్సులతో పాటు, వివిధ సమీక్ష సమావేశాల ద్వారా పర్యవేక్షిస్తున్నందున అర్జీల పరిష్కారంలో రాష్ట్రంలోనే కష్ణాజిల్లా మొదటి స్థానంలో నిలిచి మంచి ఫలితాలు సాధిస్తున్నామని కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు.

'సవాల్'కు ప్రతి సవాల్'గానే పాదయాత్ర



కాకినాడ, సూర్య ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిసారి గేటు దాటి రాలేదు అని సవాల్ విసిరారు. దాన్ని నిరూపించేందుకు నిన్న పాదయాత్రకు పూను కున్నాను. చేతకాని వాళ్ళమనుకున్నారు. నిన్న చూసారుగా మా పాదయాత్ర ఎలా ఉందో, నేను 6 కి.మీ. చేసా ఎక్కడైనా అవాంఛనీయ సంఘ టనలు జరిగాయా అని ఉద్యమనేత, కాపు ఉద్యమనేత, మాజీమంత్రి ముద్ర గడ పద్మనాభం అన్నారు. తన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మా వార్తలు ప్రచురిస్తే ఆ చానల్స్ నిలిపివేస్తారా అని ప్రశ్నించారు. నిన్న పాదయాత్రకు నేనే బాధ్యుణ్ణి, పోలీసులకు సంబంధం లేదు, డిఎస్‌పి, సిఐ, ఎస్ ఐ వంటి అధికారులను సస్పెండ్ చేయడం తగదు. మాకు చట్టంపై గౌరవం ఉంది, ఆ గౌరవం తోనే పాదయాత్రను ఆపి అరెస్ట్ అవ్వడం జరిగింది. అదికూడా ఇక్కడకు వచ్చిన అధికారులకు రిక్వెస్ట్ పై జరిగింది తప్ప ప్రభు త్వానికి కాదు అన్నారు. డిజిపి వ్యాఖ్యలపై మండిపడ్డ ముద్రగడతో పాటు మీ దగ్గర పెట్టుకుని అమాయకపులు బలిచేయడంతగదు. హుందాగా వ్యవహ రించడం డిజిపి ప్రభుత్వానికి, మాకు మధ్య రాయబారం నడిపిన సంగతి మరిచిపోయారా. మీరు అప్పుడు పూర్తిచేసి ఉంటే ఇప్పుడు సమస్య తీవ్రత కాదు. అయినా ముందు మీ ఇంటిలో విభాగం అధికారి అయిన ఆ వ్యక్తిని మార్పించండి తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ముందు అది సరిచేసుకుని అసలు ఇక్కడ ఏం జరుగుతుందో చంద్రబాబు ముందు ఉంచండి మీ మూడు సింహాలు ధరించి అధికారులను కిర్లంపూడిలో నలిగిపోకుండా చూడండి ప్రభుత్వం ఇచ్చిన మమ్మల్ని చెచ్చగొట్టిన చంద్రబాబు మంజునాథ కమిటీ వేసి 20 నెలలు గడుస్తున్నా నివేదిక ఎందుకు సమర్థించ లేదో తెలుసుకుని చక్కదిద్దే ప్రయత్నం చేయండి. జరిగిన సంఘటనలు బాధాకరం అయినా ఉద్యమాలు కొన్ని ఇబ్బందులు జరగకుండా చూసుకో వాలని బాధ్యుల అందరిపై ఉందన్నారు. 13 జిల్లాల కాపు జెఎసి నాయకుల చర్చించి 30 తేదితో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. ఈ రెండు రోజులు పాదయాత్రకు విరామం ప్రకటించారు.

నంద్యాల విజయంపై కాకినాడలో సంబరాలు

- విజయోత్సవంలో పాలుపంచుకున్న మంత్రులు
- స్వీట్లు పంచుకుని సంతోషం వ్యక్తం జేసిన నాయకులు

కాకినాడ, సూర్య ప్రతినిధి : బలమైన క్యాడర్ ఎన్నికల మెనేజ్‌మెంట్ చేయడంలో దిట్ట అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషితోపాటు క్యాడర్ మొత్తం చెమటోడ్చి చేసిన కృషి కారణంగా దక్కిన నంద్యాల ఫలితం కాకినాడ పార్టీ కేడర్‌లో నూతన ఉత్తేజాన్ని,ఉత్సాహాన్ని కల్గించింది. ఈ సందర్భంగా వివిధ డివిజన్లలో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులు తమకు మద్ధతు ఇస్తున్న నాయకులు,కార్యకర్తలతో కలిసి విజయోత్సవాన్ని నిర్వహించారు. తిమ్మాపురం లో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుని ఇంటి వద్ద ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఇన్‌ఛార్జి మంత్రి, పార్టీ రాష్ట అధ్యక్షులు కిమిడి కళావెంకట్రావుకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పార్లమెంట్‌సభ్యులు, పాల్గొన్నారు.సర్పవరం జంక్షన్‌లో జరిగిన విజయోత్సవంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తిలు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున డప్పుమోతలు, కేరింతలతో సర్పవరం జంక్షన్‌లో పార్టీనాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలతో తమ సంతోషాన్ని ప్రజలతో పంచుకున్నారు. అలాగే 43వ డివిజన్‌లో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి జె.డి పవన్‌కుమార్ తదితరులు తమ సంతోషాన్ని వ్యక్తంజేస్తూ స్వీట్లు పంచుకున్నారు. అలాగే 45వ డివిజన్‌లో టిడిపి అభ్యర్థి కర్రి శైలజ,శ్రీనివాస్



కూడా పెద్దఎత్తున స్వీట్లు డివిజన్ ప్రజలతో కలిసి పంపిణీ నిర్వహించారు.

11 నుంచి ఇంటింటికి 'దేశం'



విజయవాడ, సూర్య బ్యూరో : సెప్టెంబర్‌లో తెలుగు దేశం పార్టీ చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 11వ తేదీ నుంచి మైలవరం నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్య క్రమం జరుగుతుందని మంత్రి ఉమా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో, అన్ని గ్రామాల్లో దేశం శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. తాను కూడా గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్ళి దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని ప్రకటించారు. కరపత్రాలు తదితర రూపాలలో సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని దేశం నాయకులను ఆదేశించారు. జి.కొండూరు మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ మెంబర్ దగ్గుమల్లి భారతి నేతత్వంలో పలువురు దేశం పార్టీలో చేరారు. వీరంతా జలవనరుల శాఖ కార్యాలయంలో మంత్రి దేవినేని ఉమాను కలసి స్వచ్ఛంధంగా దేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఉమా వీరందరికి పసుపు కండువాలు కప్పి స్వాగతం పలికారు.

7న చింతలపూడికి సీఎం భూమి పూజ

కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మెట్ట రైతుల సిరుల పంటగా పేరొందిన చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు సెప్టెం బర్ 7న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చే భూమిపూజ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఏపి జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. కష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల లోని దాదావు ఏడు నియోజకవర్గాలలోని ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.4909.80కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకంను మహాసంకల్పంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ఏడాదిలోపే చింతలపూడి పనులను పూర్తి చేసి రైతులకు అంకి తం చేస్తామని తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం అభ్యర్థుల ఎంపిక

విజయవాడ, సూర్య బ్యూరో : ఆర్మీలో ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియలో భాగంగా కృష్ణాజిల్లా స్థానికతగల (ఆధార్ చిరునామా) యువకులకు ఉచితంగా ముందస్తు 30 రోజుల శిక్షణను యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి వై.యుగంధర్ తెలిపారు. 6.10.2017 నుండి 17.10.2017 వరకు రాజీవ్‌గాంధి క్రీడా మైదానము విజయనగరం నందు కృష్ణాజిల్లా నుండి శిక్షణాంతరం ఎంపికయిన అభ్యర్థులకు కల్నల్, డైరక్టర్ రిక్రూట్మెంట్, ఆర్మీ నియామక కార్యాలయము, విశాఖపట్నం వారిచే ఆర్మీలో ఉద్యోగ నియామక ఎంపిక నిర్వహించడం జరుగుతుందని యుగంధర్ పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్య క్రమము నాలుగు ప్రదేశాలలో 01.న ఉ॥7గం॥ల నుండి జరుగును.

ఆధునిక యాంత్రిక పద్ధతుల ద్వారా రైతుకు లాభం

వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి బి. రాజశేఖర్

విజయవాడ, సూర్య బ్యూరో : ఆధునిక యాంత్రిక పద్ధతులను ఉపయోగించి రైతు వ్యయాన్ని తగ్గించి, ఉత్పత్తిని పెంచి ఏ విధంగా లాభాలను ఆర్జించవచ్చో చూపే పద్ధతులను అవలంభించినపడే రైతు సంతోషంగా వ్యవసాయం చేయ గలుగుతాడని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. సోమ వారం నగరంలో రైతు కోసం రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను ఇక్రిశాట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి బి. రాజశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా రైతు కోసం పైలెట్ ప్రాజెక్టును ఇక్రిశాట్ రాష్ట్రంలో వివిధ గ్రామాలలో, జిల్లాలలో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో జరిగిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను వేరే ప్రాంతాలలో ఏ విధంగా అవలంబించాలి అనే విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రైతు కోసం పైలెట్ ప్రాజెక్టులో వివిధ పంటల వంగడాలు, ప్రత్యామ్నాయ పంటల వివరాలు, ఆధునిక యంత్రాలను ఉపయోగించే విధానాలను అవలంభించే పద్దతులను రైతులకు వివరించడంతో పాటు అమలు చేయడం జరిగింది. ఈ బెస్ట్ ప్రాక్టీసెస్‌లో వచ్చిన విధానాలను ఒక వుస్తక రూపంలో ఇక్రిశాట్ తీసుకురాగా దానిని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి అవిష్కరించడం జరిగిందన్నారు.



వ్యవసాయ శాఖ కమీషనర్ హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ రైతు ఆదాయాన్ని వివిధ బెస్ట్ మెథడ్లు ను అవలంభించి లాభాలను ఆర్జించే విధంగా చేయడానికి రైతు కోసం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు ఏ విధంగా మార్గదర్శకంగా నిలుస్తుందో ఈ వర్క్‌షాప్‌లో చర్చించడం జరిగిందన్నారు. ఇక్రిశాట్‌కి చెందిన సమన్వయ అధికారి డా. సుహాస్ పి వాణి మాట్లాడుతూ ప్రైమరీ సెక్టార్ మిషన్‌లో భాగంగా రైతు కోసం ప్రాజెక్టులో వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవనం, ఫిషరీస్, వాటర్ షెడ్ శాఖల సహకారంతో రాష్ట్రంలోని పదమూడు జిల్లాలలో దీన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 13 జిల్లాల జె.డి.ఏ లు, ఇక్రిశాట్ కోఆర్డినేటర్‌లు, ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ విశ్వవిద్యాలయాలకి చెందిన ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా ఫెలోషిప్ అవార్డుల ప్రదానం



విజయవాడ, సూర్య బ్యూరో : మదర్ థెరిస్సా జయంతిని వురస్క రించుకుని థెరిస్సా నేషనల్ ఫెలిషిప్ అవార్డ్స్2017 ప్రధానోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమీషన్, ఫిలంత్రోఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వ ర్యంలో నగరంలో జరిగింది. అనంతరం జరిగిన సభలో వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారికి నేషనల్ ఫెలోషిప్ అవార్డు ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న వారిలో డా. తుర్లపాటి పట్టాభిరాం (స్కోర్‌మోర్ ఫౌండేషన్), కె. సుబ్రహ్మణ్య వరప్రసాద్ (రంగస్థల నటులు), చొప్పల విజయకుమారి (సర్పంచ్), డాక్టర్ పి.కృష్ణంరాజు (నాడీ వైద్యం), డాక్టర్ ఎం.సత్యనారాయణ (హెల్త్‌కేర్ ఫౌండే షన్), జి.కె.బాబు (చారిటబుల్ ట్రస్ట్), కొండా పల్లవి (బహుముఖ ప్రజ్ఞాశీలి), ఎం.సత్యనారాయణ (సామాజికవేత్త), ఎ. నరేంద్రకుమార్ (ఆదరణాలయం), వై.విజయసాయి కుమార్ (సాయి ఆర్గనైజేషన్), మహ్మద్ ఖాసిం (సామాజిక వేత్త), ఎం.నాగకళ్యాణి (సామాజికవేత్త)లు వున్నారు. వీరికి ఫిలంత్రోఫిక్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ.రాజా, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, సీనియర్ జర్నలిస్ట్ గంటా విజయ కుమార్‌ల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు.




ప్రస్తుతం భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన క్రీడ ఏది అని ఎవరిని అడిగినా దాదాపుగా అందరూ చెప్పేది ఒక్కటే. అదే క్రికెట్ అని. కానీ మన దేశానికి క్రికెట్ జ్వరం పెట్టుకోక ముందు దేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న క్రీడ హాకీ. మన దేశానికి ఉన్న 9 ఒలింపిక్ బంగారు పతకాల్లో 8 హాకీలో సాధించినవే. కాకపోతే ఇదంతా గతం. ఇప్పుడు దీనిగురించి ఎందుకు చర్చించుకోవాల్సి వచ్చిందంటే, మన దేశం 3 ఒలింపిక్ బంగారు పతకాలు సాధించటంలో ప్రధాన పాత్ర వహించిన నాటి దిగ్గజ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయింతి నేడు (ఆగస్టు 29). . ప్రస్తుతం ఆయన పుట్టిన రోజైన ఆగష్టు 29 ని జాతీయ క్రీడల దినోత్సవంగా జరువుకుంటూ, ఆరోజున దేశ ప్రఖ్యాత క్రీడాకారులందరినీ రాష్ట్రపతి చేతుల మీదుగా సత్కరించటం జరుగుతుంది. క్రీడాకారులకు రాజీవ్ ఖేల్ రత్న, అర్జున్, ద్రోణాచార్య అవార్డులతో పాటు ద్యాన్ చంద్ అవార్డులతో సత్కరిస్తారు. ధ్యాన్‌చంద్....ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్‌లో ఆగష్టు 29, 1905లో ధ్యాన్ చంద్ జన్మించారు. డిసెంబర్ 3, 1979న పరమపదించారు. తన గోల్ స్కోరింగ్ విన్యాసాలతో, మొదట ఆటగానిగా తర్వాత కెప్టెన్ గా గుర్తించబడ్డారు. ధ్యాన్ చంద్ తన జట్టుతో మూడు ఒలింపిక్ బంగారు పతకాలు సాధించాడు. 1956లో పద్మభూషణ్ పురస్కారంతో భారత ప్రభుత్వం సత్కరించింది. భారత క్రీడా దిగ్గజం జయంతిని పురస్కరించుకొని మన దేశంలో క్రీడల స్థితిగతులపై ఓ లుక్కేద్దాం!

భారత క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్



క్రీడలు జీవితంలో ఓ భాగం..

క్రీడలకు జీవితాన్ని ప్రభావితం చెయ్యగల ఎంతటి శక్తి ఉంది. అంతే కాదు క్రీడాస్ఫూర్తి అలవరచుకోవడం వలన మనజీవితాలు మెరుగుపడతాయి. సమాజమూ దేశమూ ఎలా అభివృద్ధి చెందు తుంది. గ్రామీణ జీవితాలనీ, గ్రామీణ క్రీడాస్ఫూర్తినీ సుసంపన్నం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా క్రీడలు విద్యార్థులను చైతన్య పరుస్తాయి. అందుకే ప్రతి ఒక్కరి జీవితంలో ఓ భాగమైన క్రీడలను పాఠశాల విద్యా ప్రణాళి కలో చేర్చాలి. అంతేగాకుండా క్రీడలు మనిషిని ఆరోగ్యంగా, మానసి కంగా ధృడంగా చేస్తాయి. న్యాయకత్వలక్షణాలు పెంచుతాయి. ప్రస్తుతం క్రీడాకారుల జీవితాలపై సినిమాలు రావడం మంచి పరి ణామమే.అయినా ఇంకా ఆదిశలో కృషి విస్తృతం కావాలి. అంతటి ప్రాధాన్యత ఉంది కాబట్టే క్రీడలకు ఓ దినోత్సవం జరుపుకుంటు న్నాం.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మన దేశంలో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహం తదితర అంశాలను ఓసారి మననం చేసుకుందాం. క్రీడాస్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేస్తామని, క్రీడాభివృద్ధే లక్ష్యమని, కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నామని మన పాలకులు చెప్పే కబుర్లు ఎన్నో ఏళ్ళ నుంచీ వింటూనే ఉన్నాం. వాస్తవానికి దేశంలోనూ రాష్ట్రంలోనూ క్రీడల్లో ప్రగతి సాధిస్తున్నామా?అని ప్రశ్నించుకుంటే లేదనే సమాధానం వస్తుంది. బెర్లిన్ ఒలింపిక్స్‌లో నాజీ నియంత హిట్లర్‌ని సైతం తన అనన్య సామర్థ్యంతో ఆశ్చర్యచకితుడిని చేసిన భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి రోజునే 'జాతీయ క్రీడా దినోత్సవా'న్ని నిర్వహిస్తున్నారు. కానీ దేశంలో క్రీడా ప్రతిభ క్రమేపీ కొడిగడుతోందనే చెప్పాలి. 2012 లండన్ ఒలింపిక్స్‌లో 83 మంది అథ్లెట్ల బృందంతో పాల్గొన్న భారతజట్టు పేరుకు ఆరు పతకాలు సాధించినా, పతకాల పట్టికలో 55వ స్థానంలో నిలిచింది. ఇక 2016 రియో ఒలింపిక్స్‌లో 118 మంది సభ్యుల భారీ బృందంతో బరిలోకి దిగి కేవలం రెండు పతకాలతో పరువు దక్కించుకొంది. పతకాల పట్టిక 66వ స్థానానికి దిగజారిపోయింది. మన దేశంలో ఓ జిల్లా జనాభా సైతం లేని కొసావో, ఫిజీ, ఉక్రెయిన్, న్యూజిలాండ్, జపాన్, కొరియాలాంటి చిన్న చిన్న దేశాలు ఓవైపు బంగారు పతకాల మోత మోగిస్తుంటే, మనకి మాత్రం మొదటి యాభై దేశాల జాబితాలో కూడా చోటు వుండటం లేదు. అంతకు ముందు ఒలింపిక్స్ చరిత్రలోనే మనకు అత్యధికంగా ఎనిమిది బంగారు పతకాలు అందించిన ఒకే ఒక్క క్రీడ హాకీ. అందులో మూడు బంగారు పతకాలు సాధించిన రికార్డు డ్రిబ్లింగ్ యోధుడు ధ్యాన్ చంద్‌కు మాత్రమే ఉంది. ఒలింపిక్స్‌లలో భారత్ వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోవడంలో ధ్యాన్‌చంద్ ప్రధాన పాత్ర పోషించారు. ఈ రికార్డును ఇంత వరకు ఎవరూ అధిగమించలేదు. పేరుకే జాతీయ క్రీడ హాకీ, కానీ అనధికార జాతీయ క్రీడ క్రికెట్. అంతే కాదు క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లభించడం లేదు. రియో ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని తృటిలో చేజార్చుకున్న జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ సరైన ఆదరణ లేని కారణంగా ఎన్నో కష్టాలు పడింది. అందుకే ఆమె కోచ్, బిశ్వేశ్వర్ నంది అధికారుల తీరుపై పరో క్షంగా విమర్శలు గుప్పించారు. 'పతకాలు సాధించిన తర్వాత కోట్లకు కోట్లు కుమ్మరించడం కంటే, మేజర్ టోర్నీలకు వెళ్లే ముందే క్రీడాకా రులకు సరైన ప్రోత్సాహం ఇవ్వడం మంచిద'ని భారత హాకీ మాజీ కెప్టెన్ దిలీప్ టిర్కీ సైతం వ్యాఖ్యానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణి స్తూ దేశానికి పేరు తెచ్చే క్రీడాకారులకు ఇచ్చే అర్జున, రాజీవ్ ఖేల్ రత్న లాంటి అవార్డుల ఎంపి కలోనూ ఎప్పటికప్పుడు వివాదాలు చోటు చేసు కొంటూ విమర్శలకు తావిస్తున్నాయి.



విద్యార్థి దశనుంచే...

. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించేందుకు పాఠశాలల్లో తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్న పాలకుల హామీలు ఎక్కడా అమలు కావడం లేదు. కార్పొరేట్ విద్యాసంస్థల విజృంభణతో చదువులు తప్ప ఆటలు అనేవి లేకుండా పోయాయి. ప్రభుత్వ పాఠశాలల్లోనూ క్రీడా సామగ్రి కొనుగోలుకు ఒక్క పైసా కూడా అధికారులు కేటాయించడం లేదు. ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఒక పీరియడ్ క్రీడల కోసం కేటాయించాలని 2012లో జీవో 63 విడుదల చేసినా, అదీ అమలు కావడం లేదు. పాఠశాలల్లో పీఈటీలు, పీడీల కొరతపై సర్కారు దృష్టి పెట్టడం లేదు. దీంతో విద్యార్థులు క్రీడాంశాలపై దృష్టి సారించలేకపోతున్నారు. ఎంతో ఉత్సుకతతో క్రీడల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు కనీస గుర్తింపు లేకుండా పోతోంది. అన్ని పాఠశాలల్లోనూ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్‌తో పాటు ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, చెస్, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులకు ఆసక్తి ఉన్నా తగిన వసతులు లేవు. ఒక్కో స్కూల్లో ఒక్కో క్రీడకు క్రీడా సామగ్రిని కొనుగోలు చేయాలంటే వేలకు వేలు ఖర్చు అవుతుంది. ఇంత మొత్తాన్ని అటు క్రీడా ఉపాధ్యాయులు గానీ, ఇటు విద్యార్థులు గానీ సొంతంగా భరించలేకపోతు న్నారు. దీంతో నామ మాత్రంగా ఎలాంటి ఖర్చు లేని ఖోఖో, కబడ్డీలాంటి క్రీడలనే అడపాదడపా ఆడిస్తూ చేతులెత్తే స్తున్నారు.. పాఠశాల స్థాయి నుంచే క్రీడావిద్య అమలు జరగడం లేదు. దీంతో ఎంతోమంది మట్టిలో మాణిక్యాలు కనుమరుగవు తున్నారు. ప్రతిభ ఉన్నా గుర్తింపు లేకుండాపోతోంది. ఇప్పటికైనా రాజకీయ పెత్తనాన్నుంచి క్రీడారంగాన్ని విముక్తి చేయాలి. అంతేకాదు, క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అప్పుడే ధ్యాన్ చంద్‌కు మనం నిజమైన గౌరవం ఇచ్చిన వాళ్లమవుతాము.




ఇక 2016 రియో ఒలింపిక్స్‌లో 118 మంది సభ్యుల భారీ బృందంతో బరిలోకి దిగి కేవలం రెండు పతకాలతో పరువు దక్కించుకొంది. పతకాల పట్టిక 66వ స్థానానికి దిగజారిపోయింది. మన దేశంలో ఓ జిల్లా జనాభా సైతం లేని కొసావో, ఫిజీ, ఉక్రెయిన్, న్యూజిలాండ్, జపాన్, కొరియాలాంటి చిన్న చిన్న దేశాలు ఓవైపు బంగారు పతకాల మోత మోగిస్తుంటే, మనకి మాత్రం మొదటి యాభై దేశాల జాబితాలో కూడా చోటు వుండటం లేదు. అంతకు ముందు ఒలింపిక్స్ చరిత్రలోనే మనకు అత్యధికంగా ఎనిమిది బంగారు పతకాలు అందించిన ఒకే ఒక్క క్రీడ హాకీ. అందులో మూడు బంగారు పతకాలు సాధించిన రికార్డు డ్రిబ్లింగ్ యోధుడు ధ్యాన్ చంద్‌కు మాత్రమే ఉంది. ఒలింపిక్స్‌లలో భారత్ వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోవడంలో ధ్యాన్‌చంద్ ప్రధాన పాత్ర పోషించారు.


భారతరత్నకు ధ్యాన్ చంద్ పేరు సిఫారసు

భారతరత్న కు ధ్యాన్ చంద్ పేరు పరిశీలించ వలసినదిగా కేంద్ర క్రీడా శాఖ మంత్రి శ్రీ విజయ్ గోయల్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లిఖితపూర్వకంగా విన్నవించటం జరిగింది. క్రీడా మంత్రిత్వ శాఖ భారతరత్న అవార్డుకి ధ్యాన్ చంద్ పేరు పరిశీలనలోకి తీసుకోవటం ఇదే మొదటిసారి కాదు. క్రితం 2013 సంవత్సరంలో అప్పటి ఉప ప్రభుత్వం కూడా ధ్యాన్ చంద్ పేరుని పరిశీలించి చివరికి ఆ సంవత్సరంలోనే క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సచిన్ టెండూల్కర్ కి ప్రకటించటం జరిగింది. సచిన్ క్రికెట్ కి సరైన ముగింపుగా భావించిన అప్పటి ప్రభుత్వం ఆయనకీ రాజ్యసభ సీటు మరియు భారతరత్న ప్రకటించటం జరిగింది.

1928లో ఆంస్టర్ డాంలో, 1932లో లాస్ ఏంజెల్స్‌లో 1936లో బెర్లిన్‌లో జరిగిన ఒలింపిక్ క్రీడల్లో దేశ హాకీ జట్టు బంగారు పతకం సాధించటంలో ప్రముఖ పాత్ర పోషించారు ధ్యాన్ చంద్. ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా మాజీ హాకీ క్రీడాకారులు, పార్లమెంటు సభ్యులు ధ్యాన్ చంద్ కి భారత రత్న ప్రకటించాలని డిమాండు చేస్తూనే ఉన్నారు. ఏది ఏమైనా ఇప్పటికయినా ప్రభుత్వం కళ్ళు తెరిచి దేశానికి పేరు ప్రతిష్టలు సాధించి పెట్టిన దిగ్గజాలకు సరైన గుర్తింపు ఇవ్వాలని, దానివల్ల మరెంతోమంది ప్రోత్సాహం లభించి మరెంతోమంది ఆణిముత్యాలు వెలుగులోకి రావాలని క్రీడాభిమానులందరి తరువున కోరుకుందాము.







భారతదేశానికి మొట్టమొదటి వ్యక్తిగత ఒలంపిక్ పథకం తెచ్చిన కశాబ జాదవ్, మహారాష్ట్రలోని సతార జిల్లాలోని గోలేశ్వర్ అనే చిన్న గ్రామంలో 1926 జనవరి 15న జన్మించారు. . తండ్రి దాదాసాహెబ్ జాదవ్ కుస్తీ విధ్యలో ప్రావిణ్యుడు కావడంతో చిన్నతనం నుండే కసబ కుస్తీ పోటీలలో పట్టు సాధించారు. 8 ఏళ్ళ వయసప్పుడే ఆ మండలంలో పేరుగాంచిన వీరుడిని ఓడించి జిల్లా వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు.

ఆనాజ దళితుల పట్ల సమాజంలో ఉన్న చిన్న చూపు కారణంగా .. మద్రాసులో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో కావాలని కశబాకు తక్కువ పాయింట్లు వేసి 1948 లండను ఒలంపిక్స్ కు వెళ్ళకుండా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. సాహు మహరాజ్ వంశస్థుడైన కోల్హాపూర్ మహారాజు కల్పించుకుని కశబాను 1948 లండన్ ఒలంపిక్ పోటీలలో పాల్గనే అవకాశం కల్పించాడు.

మొదటి వ్యక్తిగత ఒలంపిక్ పతక విజేత – కశాబ జాదవ్

అందులో మునుపెన్నడూ ఏ భారతీయుడు సాధించని విధంగా 6వ స్థానానికి చేరుకున్నారు జాదవ్.. అంతర్జాతీయ నియమాల మీద అవగాహన లేకపోవడం.. మరియూ భారతీయ విధానమైన మట్టిలో కుస్తీ తప్ప గట్టినేల మీద కుస్తీ అలవాటు లేకపోవడంతో జాదవ్‌కు ఓటమి ఎదురైంది. ఆతర్వాత మరింత కఠోర శ్రమతో 1952 హెల్సింకీ ఒలంపిక్ క్రీడలకు అర్హత సాధించారు. స్వతహాగా పేద దళిత కుటుంబమైన కశాబకు ఈ సారి ఆర్థిక సహాయం చేసేందుకు కొల్హాపూర్ సంస్థానం కూడా లేకపోవడంతో అప్పటి బాంబే ప్రభుత్వానికి అభ్యర్థన పెట్టుకున్నారు.. కేవలం 4000 రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు నిరాకరించాడు బాంబే ప్రావిన్సు ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయ్. దీంతో కశాబా చదివిన కళాశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఖర్డికర్ గారు తన ఇంటిని అమ్మి వచ్చిన డబ్బుతో కశబాను 1952 హెల్సింకీ ఒలంపిక్ పోటీలకు పంపాడు. తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఉన్నప్పటికీ కశాబ ఏమాత్రం వెనకడుగు వేయలేదు.. ఆఖరికి సెమీ ఫైనల్లో ప్రపంచ చాంపి యన్ చేతులలో తడబడి కుస్తీలో కాంస్య పథకం సాధించి భారత్ తరవున మొట్టమొదటి వ్యక్తిగత ఒలంపిక్ పథకం సాధించిన ఘనతకెక్కారు. స్వతంత్రానికి ముందు హాకీలో స్వర్ణ పథకాలు ఉన్నప్పటికీ అవి టీమ్ ఈవెంట్సుకు దక్కాయి గానీ వ్యక్తిగత స్థాయిలో ఇదే మొదటి పతకం.

జాదవ్‌కు బ్రహ్మరథం..

ఒలంపిక్ పథకం సాధించి తిరిగి వచ్చిన కశబా జాదవ్ కు తన గ్రామం బ్రహ్మరథం పట్టింది. భారతదేశ పటంలో కూడాలేని తమ గ్రామానికి కశాబ సాధించిన ఒలంపిక్ పథకంతో దేశవ్యాప్త గుర్తింపు వస్తుందని సంబరాలు చేసుకున్నారు. ఆయన ఒలంపిక్ క్రీడలకు హాజరయ్యేందుకు ఆర్థిక సహాయం చేసిన ఖర్డికర్ గారికోసం తాను ఒక దేశవ్యాప్త కుస్తీ టోర్నీ నిర్వహించి గెలిచి ఆ మొత్తంతో ఖర్డికర్ గారితో మళ్ళీ అదే ఇల్లు కొనిపించారు.. తనను ఒలంపిక్ సెమీ ఫైనల్లో ఓడించిన జపాన్ చాంపియన్ భారతదేశ టూరుకు వచ్చిన సందర్భంలో అతన్ని మట్టి కరిపించి భారతదేశం సత్తా ఏమిటో ప్రపంచానికి చాటాడు.



అడుగడుగునా అడ్డంకులు:-

ప్రఎభుత్వం తోడ్పాటును, ఆర్థిక సహాయాన్ని అందించి ఉంటే కశబ కచ్చితంగా స్వర్ణ పతకం సాధించి తెచ్చేవాడే.కాని ఆయనకు అడుగుడుగునా సామాజిక, ఆర్థిక అడ్డంకులు ఎదురయ్యాయి. 1955లో మహారాష్ట్ర పోలీసు విభాగంలో సబ్ ఇన్స్పెక్టరుగా ఎంపికయ్యి... పోలీసు విభాగం తరవున ఎన్నో పోటీలు గెలిచి, జాతీయ స్థాయిలో కోచ్ గా సేవలందించినప్పటికీ., దాదావు 23 సంవత్సరాల పాటు ఎటువంటి రివార్డులు గానీ, ప్రమోషన్ గానీ దక్కలేదు. న్యాయపోరాటానికి దిగి ఆర్థికంగా మానసికంగా చితికిపోయాక రిటైర్ అవడానికి ఆరు నెలల ముందర అసిస్టెంట్ కమీషనరుగా పదోన్నతి లభించింది. కానీ రిటైర్ అయ్యాక పెన్షన్ ఇవ్వడానికి పేచీ పెట్టిన ప్రభుత్వాలు మళ్ళీ న్యాయపోరాటం చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. న్యాయం దక్కకుండానే 1984 ఆగస్టు 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు.

వేలానికి ఒలింపిక్ మెడల్

అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినా, భారత్‌కు వెలకట్టలేని పతకాలు తీసుకొచ్చినా.. స్వదేశంలో ప్రభుత్వ గుర్తింపు పొందాలంటే.. పతకం సాధించిన దాని కంటే ఎక్కువే శ్రమించాలి!. మెడల్ కోసం పడిన కష్టాల కంటే మిన్నగా భరించాలి. ప్రపంచ హాకీ మాంత్రికుడు, మేజర్ ధ్యాన్‌చంద్‌కే మన ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వలేదు. ఇక మిగతా వాళ్ల సంగతి సరేసరి. 1952 ఒలింపిక్స్‌లో రెజ్లింగ్‌లో కాంస్య పతకం సాధించిన మహారాష్ట్రకు చెందిన కశాబ జాదవ్ భారత్‌కు వ్యక్తిగత విభాగంలో పతకం సాధించిన తొలి క్రీడాకారుడిగా నిలిచాడు. 1948 ఒలింపిక్స్‌లో బల్బీర్ సింగ్ సారథ్యంలోని హాకీ ఇండియా స్వర్ణం సాధించినా.. వ్యక్తిగత విభాగంలో భారత్ అప్పటికీ ఖాతా తెరవలేదు. 27 ఏండ్ల వయసులో దేశానికి రెజ్లింగ్‌లో కాంస్య తీసుకొచ్చిన జాదవ్‌కు అప్పుడు ప్రభుత్వం గుర్తించలేదు. అతడి మరణాంతరం 16 ఏండ్ల తర్వాత అతడికి అర్జున అవార్డును అందించింది. కానీ జాదవ్ స్మారకంగా జాతీయ స్థాయి రెజ్లింగ్ అకాడమీ నెలకొల్పుతామని ప్రభుత్వం ఏండ్లుగా హామీ ఇస్తూ వచ్చింది. 2003లో ఏకంగా రూ. 1.58 కోట్లు కేటాయించింది. కానీ కార్యరూపంలోనే ప్రభుత్వ చిత్తశుద్ధి చూపలేదు. దీంతో అకాడమీ స్వప్నం ఇంకా కలగానే మిగిలింది. దీంతో విసిగిపోయిన జాదవ్ కుటుంబ సభ్యులు.. 1952 ఒలింపిక్స్ కాంస్య పతకాన్ని వేలానికి వేయటం ద్వారా వచ్చిన నిధులతో అకాడమీ స్థాపించాలని భావిస్తోంది. జాదవ్ కుటుంబ సభ్యులు ఒలింపిక్ పతకాన్ని వేలం వేయనుండటంతో ఇప్పుడైనా మహారాష్ట్ర ప్రభుత్వం సహా కేంద్రంలోని బీజేపీ సర్కార్ స్పందిస్తుందేమో చూడాలి. లేదంటో భారత్‌లో మరో క్రీడా యోధుడికి చేదు అనుభవం తప్పదు!.

1955లో మహారాష్ట్ర పోలీసు విభాగంలో సబ్ ఇన్స్పెక్టరుగా ఎంపికయ్యి... పోలీసు విభాగం తరవున ఎన్నో పోటీలు గెలిచి, జాతీయ స్థాయిలో కోచ్ గా సేవలందించినప్పటికీ. , దాదావు 23 సంవత్సరాల పాటు ఎటువంటి రివార్డులు గానీ, ప్రమోషన్ గానీ దక్కలేదు.




cinema@suryaa.com

సూర్య సినిమా



నటన ఒక వరం

నాగార్జున



వయసు అరవై ప్లస్....కెరీర్ థర్టీ ప్లస్...ఇంకా ఆయన సినిమాలు షేక్ ఆఫ్ బాక్సాఫీస్...ఆయనే వెండితెర మన్మథుడు నాగార్జున ... తెలుగు తెరపై ఈ పేరు ఓ సంచలనం...ఆయనో ట్రెండ్ సెట్టర్. డాన్స్ ... ఫైట్స్ ... కాస్ట్యూమ్స్ విషయంలో అప్పటి వరకూ కొనసాగుతోన్న విధానానికి వీడ్కోలు చెప్పి కొత్తదనానికి తెరతీసిన కథానాయకుడు. ఆకాశమంతటి అభినయాన్ని ఆవిష్కరించిన అక్కినేనికి నట వారసుడిగా సినీరంగ ప్రవేశం చేసి, తండ్రికి తగిన తనయుడు అనిపించుకున్న విలక్షణ కథానాయకుడు ఆయన. లవ్ ... సెంటిమెంట్ ... యాక్షన్ ... కామెడీ ... రొమాంటిక్ చిత్రాలపై తనదైన ముద్ర వేసిన నాగార్జున, 'విక్రమ్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. హిందీ సినిమా 'హీరో'కి రీమేక్‌గా వచ్చిన ఈ సినిమా యూత్‌ను ఆకట్టుకోవడమే కాకుండా చక్కని విజయాన్ని అందుకోగలిగింది. ఆగస్టు 29 నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం....

తెలుగు సినీ పరిశ్రమలో నటనలకు ఊపిరి పోసిన అగ్ర హీరోలు గా నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావుగార్లనే చెప్పుకుంటాము. అప్పుడు ఈ ఇద్దరు అయితే 1980లో నటనా వారసత్వంగా నలుగురు హీరోలు

పోటీ పడటం మాత్రం వాస్తవమే...

అందులో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్‌లు. ఈ నలుగురు వారి వారి బాడీ లాంగ్వేజ్ లకు తగ్గట్టు వైవిధ్యమైన కతాంశాలతో స్వయంగా కష్టపడి ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారు. ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది అక్కినేని నాగార్జున గురుంచి ఎందుకంటే ఒక అగ్ర హీరో గానే కాదు, వ్యాపారవేత్తగా, నిర్మాతగా, తెలుగు బుల్లి తెరకు మొదటి వ్యాఖ్యాతగా ఇలా పలు రకాలుగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని చోటు చేసుకున్నారు నాగార్జున. వైవిధ్యమైన కథలతో వివిధ రకాల పాత్రలతో నటనలో కింగ్ అనిపించుకున్నారు. లేడీ అభిమానుల మన్మథుడిగా పేరు తెచ్చుకున్నా, అన్నమయ్యగా ఆకట్టుకున్నా, శ్రీరామదాసుగా కళామతల్లికి సేవ చేసినా, హథీరామ్ బాబా గా ప్రేక్షకుల మనసుకు హత్తుకుపోయినా అక్కినేని నాగార్జునకే చెల్లింది. ఎన్నో చిత్రాలు, మరెన్నో పాత్రలు ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు తన 40 ఏళ్ళ కెరీర్‌లో అద్భుతమైన స్థానాన్ని పొందారు. ఇంతటి మహిన్నతమైన పేరు గడించిన అక్కినేని నాగార్జున జన్మదినోత్సవం నేడు కావున కింగ్ నాగ్ మీడియాతో ముచ్చటించారు ఆ విశేషాలు **మీకోసం...**



ఇదే మొదటి సారి: హారర్ చిత్రాలంటే నాకు ఇష్టం, చిన్నప్పుడు భయపడుతూ చూసేవాడిని, ఇప్పుడుకూడా ఎక్కువగా భయం వేస్తే చెవులు మూసుకొని చూస్తుంటాను, ఇప్పటివరకు రాజు గారి గది 2 లాంటి హారర్ కామెడీ థ్రిల్లర్ చిత్రంలో నటించడం ఇదే మొదటి సారి, ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ముగించుకొని రీ రికార్డింగ్ పనిలో ఉంది, నేను ఈ చిత్రంలో మాన సిక వైద్యుని పాత్ర చేసాను, ఈ పాత్ర కోసం ఇద్దరు ముగ్గరిని రియల్ డాక్టర్స్‌ను కలవడం జరిగింది, ఇక దర్శకుడు ఓంకార్‌తో కలసి పనిచేయడం మొదటి సారి, తాను చాలా క్లారిటీ తో ఉండటమే కాకుండా చిన్న విషయాన్ని కూడా పర్ఫెక్ట్‌గా ఉండేలా చూసుకుంటాడు. ఓంకార్ డైరెక్ట్ చేసిన మొదటి రాజుగారి గది చిత్రానికి ఇప్పుడు చేస్తున్న రాజుగారి గది చిత్రానికి చాలా డిఫరెన్స్ ఉంది, కేవలం టైటిల్ అందరికీ తెలిసిన జోనర్ కనుకే అదే టైటిల్ ను పెట్టడం జరిగిందంతే..

సమంతకు నాకు సంబంధం లేదు: రాజు గారి గది-2 చిత్రం లో సమంత కు నాకు ఈ చిత్రం లో ఎటువంటి రిలేషన్ ఉండదు కానీ మా పాత్రల మధ్య జరిగే డ్రామా.. నే ఈ చిత్ర కథ. తాను ఒక ఆత్మగా నటించింది.

ఈ సంవత్సరం చాలా బాగుంది: నాకు ఈ సంవత్సరం చాలా బాగుంది. నాగచైతన్య, సమంతల పెళ్లి, అఖిల్ నూతన చిత్రం, నా రాజు గారి గది చిత్రం ఇలా అన్నీ **మంచి గడియలే..**

నాకు ఆ టైంలోనే వస్తాయి ఐడియాలు: విక్రమ్ కుమార్ డైరెక్ట్ చేస్తున్న అఖిల్ 'హలో' చిత్రం చాలా బాగొస్తోంది. ఈ టైటిల్ ఈ చిత్రానికి చాలా అవసరం, అదే అప్ట్ కూడా.. ఎందుకంటె ప్రేమించిన అమ్మాయి పలకరింపు కోసం ప్రియుడు ఎదురు చూడటమే ముఖ్య కతాంశం. ఈ చిత్ర టైటిల్‌లు చాలా అనుకున్నాం మీడియాలోలో కూడా చాల కథనాలు వచ్చాయి. కానీ ఒక రోజు ఉదయం 6: 30 గంటలకు జిమ్ చేసి ఫ్రెష్ మైండ్ తో ఉన్నప్పుడు వచ్చిన ఆలోచన ఆ ఆలోచన తోనే హలో అనే టైటిల్ ఖరారు చేసాము. నాకెప్పుడూ ఆ టైం లోనే మంచి ఐడియాలు వస్తుంటాయి. ప్రేమ ఉండడం వల్లే ప్రెజర్‌గా ఫీల్ అవుతున్నా: రారండోయ్ వేడుక చూద్దాం, అఖిల్ 'హలో' చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించడం సంతృప్తి నిచ్చింది. చైతు, అఖిల్ లపై ఉన్న ప్రేమ ఊడడం వల్ల కూడా కొంచెం ఎక్కువ ఇన్వాల్వ్ అయ్యి ప్రెజర్‌గా కూడా ఫీల్ అవుతున్నా...

అన్నీ బాగున్నాయ్: నిన్నుకోరి, ఫిదా, అర్జునరెడ్డి ఇలా ఇప్పుడు వస్తున్న ప్రతి సినిమాలు బాగున్నాయి, ప్రతి రోజు బాహుబలి లాంటి పెద్ద సినిమా లు రావు కనుక చిన్న సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరించాలి అప్పుడే సినిమా పరిశ్రమ ఆరోగ్య కరంగా ఉంటుంది.

చైతు సినిమా బాగొస్తోంది: చైతన్య నటిస్తున్న యుద్ధం శరణం గచ్ఛామి చిత్రం చాలా బాగొస్తోంది, మైండ్ గేమ్ మూవీ... సోషల్ మీడియా నే వెపన్ గా ఎలా మార్చుకున్నాడు . అనేదే చిత్రం ముఖ్య కతాం శం.

అతిథినే: నాగ చైతన్య సమంతల పెళ్లి అక్టోబర్ 26 న జరగనుంది. అన్నీ వాళ్ళే చూసుకుంటున్నారు, జస్ట్ చెక్ పై సైన్ చేయమన్నారు . అంతే... నేనూ వీళ్ళ పెళ్ళికి అతిథిని అంతే (నవ్వుతూ).

ఎ ఎన్ ఆర్ అవార్డ్స్: ఒక వారం లోగా ప్రెసుమీట్ పెట్టి ఎ ఎన్ ఆర్ అవార్డ్స్ గురుంచి తెలువు తాము. ముఖ్య అతిథులు కొందరు ఫైనలైజ్ అవ్వాల్సి ఉంది.

యాక్టర్స్ కు వరం లాంటిది: తెలుగు ప్రేక్షకుల అభిమానం మాలాంటి యాక్టర్స్ కు ఒక వరం అని చెప్పాలి. నాన్నగారు ఉన్న ప్పుడు వచ్చే పచ్చళ్ళు, స్వీట్స్, ఇప్పుడు నాకొస్తున్నాయి అంతగా అభిమానించే వారు ఉండటం అదృష్టంగా భావిస్తున్నాం .... అంటూ ముగించారు..



నే న రా

మోక్షజ్ఞ వస్తున్నాడు...

★పైసా వసూల్ ఆడియో సక్సెస్ మీట్ లో బాలయ్య

భవ్య క్రియేషన్స్ బ్యానర్ పై నందమూరి బాలకృష్ణ హీరోగా పూరీజగన్నాద్ దర్శకత్వంలో వి.ఆనందప్రసాద్ నిర్మించిన చిత్రం 'పైసావసూల్'. ఈ సినిమా ఆడియో సక్సెస్ మీట్ ఆదివారం హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ, శ్రీయ, పూరి జగన్నాథ్, ముస్కాన్, కైరాదత్ వి.ఆనంద్ ప్రసాద్, ఆర్నే రవి, పులగం చిన్నారాయణ, భాస్కర్ భట్ల తదితరులు పాల్గొన్నారు. కల్లెక్షన్ కింగ్ మోహన్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథిగా ఎ.కోదండరామిరెడ్డి విచ్చేవారు. ఈ సందర్బంగా నందమూరి బాలక్రిష్ణ మాట్లాడుతూ సాధారణంగా నేను సినిమా పరిశ్రమలో పెద్దగా ఎవరినీ కలవను కానీ మోహన్‌బాబుగారిని వారి పిల్లలైనా మంచు లక్ష్మి, విష్ణు, మనోజ్ లను మాత్రమే కలుస్తాను. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన మోహన్ బాబు, కోదండ రామిరెడ్డి పైసా వసూల్ ఆడియో సక్సెస్‌మీట్‌కు వచ్చినందుకు థాంక్స్. ఆర్టిస్టులకు చాలెంజ్ ఎప్పుడు వస్తుందంటే ఒక మంచి సినిమా చేసిన తర్వాత ఇమేజ్ అడ్డు వచ్చినప్పుడు సవాల్ ఎదురవుతుంది. నేను అలాంటివి ఎక్కువగా ఆలోచించను. వివిధ నేపథ్యాల్లో సినిమాలు చేశాను.. నాన్నగారు అందించిన ధైర్యం, ఆవేశం, స్ఫూర్తితోనే నేను సినిమాలు చేస్తున్నాను. సినిమాల్లోని పాత్రలు పంచభక్ష పరమాన్నాన్ని పళ్లెంలో వడ్డించినట్టు చేయాలనే తపన ఉంటుంది. పూరిని ఎప్పుడూ టెంపర్‌లో లూజ్ కావడం, విసుక్కోవడం వంటివి ఎప్పుడూ చూడలేదు. పోర్చుగల్‌లో 36రోజులు షెడ్యూల్ చేశాం. ఈ సినిమాను 78 రోజుల్లో పూర్తి చేశాం. ఈ సినిమాను శ్రీయ చేసినందుకు కూడా థాంక్స్ చెప్పాలి. సినిమా అంటే సమిష్టి కృషి గా చూస్తా. షాట్ అయ్యాక నేనెప్పుడూ కెమెరామెన్‌నే చూస్తా. డైరక్టర్ ఐడియాను స్క్రీన్ మీద చూపించేది కెమెరామేన్. సినిమాను సెప్టెంబర్ 29న అనుకున్న వాళ్లం ఐదు వారాల ముందు విడుదల చేస్తున్నాం. సినిమా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాలేదు. అనూప్ రూబెన్స్ మంచి సంగీతాన్నిచ్చారు. ఫైటర్స్ అసోసియేషన్ 25సంవత్సరాల ఫంక్షన్ నాన్నగారు అటెండ్ అయితే, 50 సంవత్సరాల వేడుకకి నేను వెళ్లాను. అలాగే 75 సంవత్సరాల వేడుకకి మోక్షజ్ఞ ను , 100 సంవత్సరాల వేడుకకు దేవాన్ష్ ను పంపుతానని మాటిచ్చాను. ఈ సినిమాకు ముందు రైతు సినిమా అని అనుకున్నా.. నాన్నగారి బయోపిక్ కోసం కూడా చాలా చేస్తున్నా. కె.ఎస్.రవికుమార్ షూటింగ్ తొలి షెడ్యూల్ పూర్తయింది. రెండో షెడ్యూల్‌తో 60శాతం పూర్తవుతుంది. ఇండస్ట్రీ మీద చాలా మంది ఆధారపడి ఉన్నారు. క్వాలిటీలో కాంప్రమైజ్ కాను. బాలకృష్ణ సినిమాను ఎలా ఉండాల్ని అభిమానులు కోరుకుంటారో ఈ సినిమా అలాగే ఉంటుంది. తప్పకుండా అందరినీ మెప్పిస్తుంది అన్నారు. మంచు మోహన్ బాబు మాట్లాడుతూ ఈ సినిమా నిర్మాతకి, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అభినందనలు. బాలయ్యబాబు గురించి భారతదేశమే కాదు.. ప్రపంచమే గర్వించదగిన మహానటుడు మా అన్నయ్య. నాకూ, అన్నయ్యకున్న సంబంధం పూర్వజన్మసుకృతం. నా తల్లిదండ్రుల్ని, గురువును ఎలా గుర్తుపెట్టుకుంటానో, మా అన్నయ్యను కూడా ప్రతిరోజూ అనుకుంటూ ఉంటా. మా అన్నగారి కుమారుడి పట్ల చాలా ఆనందంగా ఉంది. మద్రాసు ప్రోగ్రామ్‌ని కేన్సిల్ చేసుకుని ఇక్కడికి వచ్చా. ఇది నా ఇంట్లో వేడుక కాబట్టి వచ్చాను. చంద్రబాబుకు మందుతాగే అలవాటు లేదు. ఎవరు ఇవ్వాలి?.. ఎందుకు పాడావో నాకు అర్థం కాలేదు. ధైర్యం చేసి ఒక పాట పాడటం మామూలు విషయం కాదు. రిథమ్‌కు తగ్గట్టు అద్భుతంగా పాడారు. సక్సెస్, ఫెయిల్యూర్ గోస్ టు ద డైరక్టర్ అని అన్నారు. పూరి జగన్నాథ్ మాట్లాడుతూ ఆనందప్రసాద్‌గారితో వర్క్ చేయడం చాలా బావుంది. ప్రొడక్షన్‌తో పాటు పబ్లిసిటీ కూడా బాగా చేస్తున్నారు. మావా ఏక్ పెగ్ లా రాకింగ్. పిల్లలు కూడా పాడేస్తున్నారు. బాలయ్యతో ఇన్నాళ్లు చేయక మిస్ అయ్యా. ఇప్పుడు షూటింగ్ పూర్తయ్యాక రోజూ మిస్ అవుతున్నా. ఇలాంటి హీరోని నేను ఇప్పటిదాకా చూడలేదు అన్నారు.

➔ ప్రపంచమే గర్వించదగిన మహానటుడు మా అన్నయ్య. నాకూ, అన్నయ్యకున్న సంబంధం పూర్వ జన్మసుకృతం. నా తల్లిదండ్రుల్ని, గురువును ఎలా గుర్తుపెట్టుకుంటానో, మా అన్నయ్యను కూడా ప్రతిరోజూ అనుకుంటూ ఉంటా.





యుద్ధం శరణం గీతావిష్కరణ

ప్రముఖ నిర్మాణ సంస్థ వారాహి చలన చిత్రం బ్యానర్ పై యువ సామ్రాట్ నాగ చైతన్య హీరోగా కృష్ణ ఆర్.వి.మారి ముత్తు దర్శకత్వంలో రజని కొర్రపాటి నిర్మాతగా రూపొందుతున్న చిత్రం యుద్ధం శరణం. సీనియర్ హీరో శ్రీకాంత్ ఈ చిత్రం నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు లావణ్య త్రిపాఠి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఆడియో కార్యక్రమం ఆదివారం హైద్రాబాద్ లో జరిగింది. వివేక్ సాగర్ సంగీతం అందించిన పాటల్ని ఆదివారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. రానా దగ్గుబాటి, కీరవాణి సీడీలను ఆవిష్కరించి రాజమౌళికి అందించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ మా ఆవిడకి ఓ పట్టాన ఏదీ నచ్చదు. నా సినిమాలో అయినా పాయింట్ నచ్చకపోతే నిర్మొహమాటంగా చెబుతుంది. ఈ సినిమాకు కాస్ట్యూమ్ డిజైనింగ్ చేయడం చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది అని మొదటిసారి వేరే సినిమా గురించి గొప్పగా మాట్లాడింది. అప్పుడే ఈ సినిమా మీద నమ్మకం ఏర్పడింది. షూటింగ్ చూడ్డానికి సెట్‌కెళితే.. ఓ ఫ్యామిలీ ఫంక్షన జరుగుతుంటే దానిని కెమెరాతో షూట్ చేస్తున్నట్లుగా అక్కడి వాతావరణం ఉంది. దాంతో నా నమ్మకం మరింత బలపడింది. ఆదివారం మధ్యాహ్నం ట్రైలర్ చూశాక ఈ సినిమా సూపర్‌హిట్ అవుతుందనిపించింది. చైతన్య కథలు ఎంచుకునే తీరు నచ్చింది. విలన్‌గా శ్రీకాంతగారి గెటప్ బావుంది. వివేక్‌సాగర్ సంగీతం చక్కగా కుదిరింది అని అన్నారు. హీరో నాగ చైతన్య మాట్లాడుతూ టీజర్ విడుదలైనప్పుడు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసి యూనిట్ కు ఎంతో బలం వచ్చింది. ఈ సినిమా డైరెక్టర్ కృష్ణ డేట్ ఆఫ్ బర్త్ నా డేట్ ఆఫ్ బర్త్ ఒకటే. చిన్నప్పటినుంచి కలసి చదువుకున్నాం. సెప్టెంబర్ 8న విడుదలయ్యే ఈ సినిమా యుద్ధం లో తను డైరెక్టర్ గా గెలిచి నిలుస్తాడు. ఓ సామాన్యుడు పవర్‌ఫుల్ విలన్ పై ఎలా గెలిచాడు అన్నది కథ. వివేక్‌సాగర్ సంగీతం సినిమాను మరోస్థాయికి తీసుకెళ్తుంది. సాధారణంగా సినిమాలకు అభిమానులు వచ్చి మమ్మల్ని కలుస్తుంటారు. కానీ నేనే ఈ సారి అభిమానులను వచ్చి కలుస్తాను అన్నారు. అనంతరం సంగీత దర్శకుడు వివేక్ సాగర్ మాట్లాడుతూ పాటలు బాగా రావడానికి నా ఒక్కడి కృషే కాదు. నా టీమ్ అందరి కృషి ఉంది అని చెప్పారు.

అక్టోబర్ 12న ఆక్సిజన్

గోపీచంద్ కథానాయకుడిగా ఏ.ఎం.జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్ టైనర్ ఆక్సిజన్ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. గోపీచంద్ సరసన రాశీఖన్నా, అను ఏమాన్యూల్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రాన్ని శ్రీసాయిరామ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్.ఐశ్వర్య నిర్మిస్తున్నారు. త్వరలో ఆడియో విడుదలకానున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 12న విడుదల చేసేందుకు దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ఎస్.ఐశ్వర్య మాట్లాడుతూ.. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. గోపీచంద్ కెరీర్ లో బిగ్గెస్ట్ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమా ఆక్సిజన్. ముంబై, గోవా, సిక్కిం, చెన్నై లాంటి ప్రదేశాల్లో నిర్మాణ విలువల విషయంలో ఎక్కడా రాజీపడకుండా ఆక్సిజన్ చిత్రాన్ని రూపొందించాం. యువన్ శంకర్ రాజా సంగీత దర్శకత్వంలో రూపొందిన ఆక్సిజన్ ఆడియో మన తెలుగు ప్రేక్షకులకి ఒక సరికొత్త అనుభూతిని కలిగిస్తుంది. ఇక జ్యోతికృష్ణ టేకింగ్ స్టాండర్డ్స్ విషయం సినిమా రిలీజయ్యాక ప్రేక్షకులకు అర్థమవుతుంది. త్వరలోనే యువన్ శంకర్ రాజా సంగీత సారథ్యంలో రూపొందిన ఆడియోను త్వరలో విడుదల చేసి.. అక్టోబర్ 12న చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

జగపతిబాబు, కిక్ శ్యామ్, అలీ, చంద్రమోహన్, నాగినీడు, బ్రహ్మాజీ, అభిమన్యు సింగ్, అమిత్, ప్రభాకర్, సాయాజీ షిండే, ఆశిష్ విద్యార్థి, వెన్నెల కిషోర్, తాగుబోతు రమేష్, సితార తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి యాక్షన్: పీటర్ హైన్స్-స్టంట్ సిల్వ.



ఇప్పటికీ తగ్గనంటోంది

ఇష్టం, నువ్వే నువ్వే.. లాంటి చిత్రాలతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అయిన అందమైన అమ్మాయి శ్రీయ. అమాయకంగా కనిపించే మోము తో, అందమైన నవ్వుతో ఆకట్టుకున్న ఈ హీరోయిన్ దాదావు టాలీవుడ్ లో స్టార్ హీరోలందరితో స్క్రిన్ షేర్ చేసుకుంది. మధ్యలో సినిమాలను తగ్గించేసింది. మళ్ళీ మనం చిత్రం తో నాగ్ కు జోడిగా కనిపించి అదరగొట్టింది, ఈమె అందానికి కింగ్ షాక్ అయ్యాడట కొత్తగా పరిశ్రమకు పరిచయం అయినప్పుడు ఎలా ఉందో ఇప్పుడు కూడా అలానే ఉందని, ఇదిలా ఉంటె గత కొంత కాలంగా వచ్చిన ఛాన్సులతోనే మెప్పిస్తూ తనదైన శైలిలో హిట్ అందుకుంటూ.. ప్రస్తుత హీరోయిన్స్ కి ధీటుగా అందాలను ఆరబోస్తోంది. రీసెంట్ గా జరిగిన పైసా వసూల్ ఆడియో వేడుకలో ఈ ముద్దుగుమ్మ వేసుకున్న డ్రెస్ అందరిని ఆకట్టుకుంది. మూడు పదుల వయసొచ్చినా ఇంకా అందాలను రెట్టింపు చేసుకుంటోంది. ఎక్కడికి వెళ్లినా క్లివేజ్ షో తో మతులుపోగొడుతోంది. అంతే కాకుండా ఇటీవల జరిగిన ఓ ఫ్యాషన్ షోలల్లో కూడా మోడల్స్ కి ధీటుగా క్లివేజ్ అందాలను ఆరబోసింది. ఇక ఈ అమ్మడు సెప్టెంబర్ 1న వచ్చే పైసా వసూల్ సినిమాలో ఇంకా ఎంత అందంగా ఉండనుందో అని సోషల్ మీడియాలో కామెంట్స్ వినబడుతున్నాయి. ఏమాత్రం ఈ అమ్మడికి 34 ఏళ్ల వయసుంటుందంటే నమ్మటం కష్టమే మరి. యూత్ అయితే ఈ భామ అందాల ఆరబోతకు ఫిదా అవుతున్నారట.

➔ మధ్యలో సినిమాలను తగ్గించేసింది. మళ్ళీ మనం చిత్రం తో నాగ్ కు జోడిగా కనిపించి అదరగొట్టింది, ఈమె అందానికి కింగ్ షాక్ అయ్యాడట కొత్తగా పరిశ్రమకు పరిచయం అయినప్పుడు ఎలా ఉందో ఇప్పుడు కూడా అలానే ఉందని, ఇదిలా ఉంటె గత కొంత కాలంగా వచ్చిన ఛాన్సులతోనే మెప్పిస్తూ తనదైన శైలిలో హిట్ అందుకుంటూ..

➔ రీసెంట్‌గా జరిగిన పైసా వసూల్ ఆడియో వేడుకలో ఈ ముద్దుగుమ్మ వేసుకున్న డ్రెస్ అందరిని ఆకట్టుకుంది. మూడు పదుల వయసొచ్చినా ఇంకా అందాలను రెట్టింవు చేసుకుంటోంది.

➔ ఎక్కడికి వెళ్లినా క్లివేజ్ షో తో మతులుపోగొడుతోంది. అంతే కాకుండా ఇటీవల జరిగిన ఓ ఫ్యాషన్ షోలల్లో కూడా మోడల్స్ కి ధీటుగా క్లివేజ్ అందాలను ఆరబోసింది. ఇక ఈ అమ్మడు సెప్టెంబర్ 1న వచ్చే పైసా వసూల్ సినిమాలో ఇంకా ఎంత అందంగా ఉండనుందో అని సోషల్ మీడియాలో కామెంట్స్ వినబడుతున్నాయి.



లింగ మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న నావికుడిపై వేటుకు సిద్ధమైన నేవీ

న్యూఢిల్లీ : మహిళనైన తాను మగాడి శరీరంలో ఇరుక్కుపోయానంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన నావికుడిపై వేటుకు రంగం సిద్ధమైంది. పురుషుడిగా ఉద్యోగంలో చేరిన అతడి ప్రవర్తనలో అనూహ్య మార్పు వచ్చింది. అంతే కాకుండా లింగమార్పిడి సైతం చేయించుకోవడంతో నేవీ అధికారులు ఆ విషయాన్ని రక్షణ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఆమెను తొలగించనున్నట్టు సమాచారం అందించారు. విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ ఏకశిలా బేస్‌లో పని చేస్తున్న అతడు (ఆమె) గత ఏడాది ముంబయి వెళ్లి లింగమార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. నేవీ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఏడేళ్ల క్రితం మగాడిగా ఆమె ఉద్యోగంలో చేరిందని అధికారులు తెలిపారు. కాగా, 1990 నుంచి సాయుధ దళాల్లోని ఆఫీసర్ల పోస్టులకు మహిళలను ఎంపిక చేస్తున్నా నావికులుగా, సైనికులుగా ఇప్పటి వరకు ఎవరినీ అనుమతించలేదు. దీంతో అతడిని (ఆమెను) విధుల నుంచి తప్పించాలని నిర్ణయించిన అధికారులు ఆ విషయాన్ని రక్షణ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఏడేళ్ల క్రితం నేవల్ మెకానికల్ ఇంజనీరింగ్ వింగ్‌లో చేరిన అతడికి (ఆమెకు) వివాహమై ఓ బాబు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పుడు ఆమెను (అతడిని) విధుల నుంచి తప్పిస్తే కనుక పెన్షన్ కూడా వచ్చే అవకాశం లేదు. ట్రాన్స్‌జెండర్లు యుఎస్ ఆర్మీలో చేరడంపై నిషేధం విధిస్తూ గతవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

హర్యానాలో మళ్లీ విధ్వంసం

- గుర్మీత్ బాబాకు శిక్ష ఖరారు నేపథ్యం
- దేరా సచ్ఛా సౌదాలో ప్రత్యేక నగదు వ్యవస్థ
- ప్లాస్టిక్ నాణెలు, టోకెన్ల చలామణి
- దేరా సచ్ఛా సౌదా వివాదంపై చైనా మీడియా వ్యాఖ్య
- తన కూతురు కూడా జైలులో ఉండాలని గుర్మీత్ బాబా పిటిషన్
- జైలు అధికారులను బెదిరించిన వైనం
- శాంతంగా ఉండండి: సచ్ఛా సౌదా చైర్‌పర్సన్ విజ్ఞప్తి



చండీగఢ్ : అత్యాచారం కేసులో దోషిగా తేలిన దేరా సచ్ఛా సౌదా చీఫ్, రాక్‌స్టార్ బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు రోహతక్ జైలులో సీబీఐ న్యాయస్థానం శిక్షను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హర్యానాలో మరోసారి అల్లర్లు చెలరేగుతున్నాయి. సిర్సాలో ఆందోళనకారులు పలు వాహనాలకు నిప్పంటించారు. పుల్కా ప్రాంతంలో రెండు కార్లను తగులబెట్టారు. పంజాబ్, హర్యానాల్లో అన్ని రహదారులపై కేంద్ర బలగాలతో పాటు ఆయా రాష్ట్రాల పోలీసులు మోహరించారు. రోహతక్ జైలు వద్ద కూడా భారీగా భద్రత ఏర్పాటు చేశారు. పంజాబ్‌లో శాంతి భద్రతలపై ఆ రాష్ట్ర సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలకూ పాల్పడవద్దని, శాంతితో ఉండాలని దేరా సచ్ఛా సౌదా చైర్‌పర్సన్ విపాసనా ఇన్సాన్ విజ్ఞప్తి చేశారు. బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అనుచరులు సిర్సాలోని దేరా సచ్ఛా సౌదా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక నగదు వ్యవస్థను రూపొందించుకున్నారు. ఇక్కడి క్యాంపస్‌లోని దుకాణాలు, కార్యాలయాల్లో చిల్లర కొరతను తగ్గించేందుకు వారు ప్రత్యేక నగదును సృష్టించుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ రూ. 10, రూ. 5 ప్లాస్టిక్ కాయిన్లు, టోకెన్లను వినియోగదారులకు అందజేస్తారు. ఈ టోకెన్లు, నాణెలపై 'ధన్ ధన్ సద్గురు తేరాహీ ఆసరా.. దేరా సచ్ఛా సౌదా, సిర్సా(అని ముద్రించి ఉంటుంది. వీటిని 800 ఎకరాల విశాల ప్రాంగణంలో ఉన్న అన్ని దుకాణాల్లో చలామణి చేయవచ్చు. అలా అని భారత కరెన్సీ చెల్లదని కాదు. వినియోగదారులు ఇచ్చిన సొమ్ముకు సరైన చిల్లర లేకపోతే మిగిలిన డబ్బు స్థానంలో ఈ టోకెన్లను అందజేస్తారు.

దేరా చీఫ్ గుర్మీత్ అరెస్టు నేపథ్యంలో వార్తలు అందించడానికి అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులకు భారత కరెన్సీ స్థానంలో ప్లాస్టిక్ కాయిన్స్ ఇవ్వడం గమనార్హం. ఇటీవల గుర్మీత్ సింగ్ అరెస్టు కారణంగా అతని అనుచరులు చేసిన హింసాకాండ భారతదేశ అంతర్గత సమస్యలను బట్టబయలు చేస్తోందని చైనా మీడియా వ్యాఖ్యానించింది. 'పంజాబ్ అల్లర్లు భారత్ అంతర్గత వ్యవహారం. త్వరలోనే వాటిని ప్రభుత్వం సద్దుమణిగేలా చేస్తుందని చైనా భావిస్తోంది. ఒకవేళ అల్లర్లు పేట్రేగినా అక్కడి హింసాకాండను తగ్గించడానికి భారత్ చైనాతో ఉన్న డోక్లామ్ వివాదాన్ని కారణంగా చూపే అవకాశాలు కూడా ఉన్నాయి' అని 'గ్లోబల్ టైమ్స్' సంపాదకీయంలో ప్రచురించింది. ఇలా అంతర్గత వివాదాలను, సరిహద్దు వివాదాలతో లింక్ చేయడంపై భారత్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అలాగే ఈ మధ్య డోక్లామ్ వివాదంపై కూడా భారత్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కానీ చైనా మాత్రం తన అధికారిక మీడియా ద్వారా భారత్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూనే ఉంటోంది. దేశంలో ఏ చిన్న పరిణామం చోటు చేసుకున్నా, ఏ దేశ ప్రతినిధి భారత్ విచ్చేసినా చైనా మీడియా తీవ్రంగా దృష్టి సారిస్తున్న సంగతి తెలిసిందే. పోలీసు కస్టడీలో ఉన్న దేరా సచ్ఛా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ తాజాగా ఓ పిటిషన్ వేశారు. జైలులో తనతో పాటు తన కుమార్తె హనీప్రీత్ ఇన్సాన్ కూడా ఉండాలని గుర్మీత్ ఆ పిటిషన్‌లో కోరారు.

తన దత్తత కూతురు, తాను ఒకే జైలులో ఉండాలనుకుంటున్నామని కోరారు. దీనిపై స్పందించిన సీబీఐ న్యాయస్థానం అందుకు ఒప్పుకోలేదు. ఈ విషయంలో సర్కార నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంది. తన తండ్రికి నడుము నొప్పి, మైగ్రేన్ ఉందని, ఆయనకి తరచు ఆక్యుప్రెజర్ చేస్తుండాలని హనీప్రీత్ కూడా కోర్టును కోరింది. అంతే కాదు, తన కూతురిని జైలుకు రప్పించాలంటూ రోహతక్ జైలు అధికారులను గుర్మీత్ బాబా బెదరించినట్లు తెలుస్తోంది. తన మాట వినకపోతే జైలు అధికారులను సస్పెండ్ చేయిస్తానని కూడా అన్నారు.

గుర్మీత్ బాబాకు శిక్ష పడినందుకు ఎలాంటి హింసాత్మక చర్యలకూ పాల్పడవద్దని దేరా సచ్ఛా సౌదా చైర్‌పర్సన్ విపాసన ఇన్సాన్ బాబా అనుచరులకు విజ్ఞప్తి చేశారు. గుర్మీత్ తరువాత ఆయన స్థానాన్ని భర్తీ చేయగల సామర్థ్యమున్న ఇద్దరిలో విపాసన ఒకరు. మరొకరు గుర్మీత్ దత్త పుత్రిక హనీప్రీత్. వీరిద్దరూ తమను తాము 'గురు బ్రహ్మచారిణి'లుగా చెప్పుకుంటారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే హనీప్రీత్, గుర్మీత్‌కు సంబంధించిన అన్ని అప్‌డేట్లను పోస్ట్ చేస్తుంటుంది. ఆమెకు ట్విట్టర్లో 10 లక్షల మంది ఫాలోయర్లు ఉన్నారు. ప్రత్యేకంగా ఓ వెబ్‌సైట్ కూడా ఆమె నిర్వహిస్తోంది. అలాగే గుర్మీత్ నటించిన 'ఎంఎస్‌జి' సీరీస్‌లకు దర్శకత్వం కూడా వహించింది. 'ఎంఎస్‌జి' రెండు, మూడు భాగాల్లో హనీప్రీత్ నటించింది కూడా. గుర్మీత్‌కు శిక్ష పడిన తరువాత ఆయనతో పాటు హెలికాప్టర్‌లో హనీప్రీత్ కూడా కనిపించింది. ఆయన తరువాత వీరిద్దరు కలసి దేరా సచ్ఛా సౌదా బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. గుర్మీత్‌కు ఇద్దరు కూతుళ్లు చరణ్ ప్రీత్, అమన్ ప్రీత్, ఒక కుమారుడు జస్మీత్ ఉన్నారు.

ఇద్దరు సీఎంల అత్యవసర భేటీ





చండీగఢ్ : లైంగిక వేధింపుల కేసులో దేరా సచ్ఛా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు సీబీఐ ప్రత్యేక కోర్టు జైలు శిక్ష విధించడంతో హర్యానా, పంజాబ్ ముఖ్యమంత్రులు అప్రమత్తమయ్యారు. తీర్పు వెలువడిన వెంటనే చండీగఢ్‌లోని తన నివాసంలో హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు, మంత్రులతో చర్చించారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఆందోళనలకూ అవకాశం ఇవ్వరాదని ఖట్టర్ ఆదేశించారు. విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ కూడా పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తమ రాష్ట్రంలో పరిస్థితి అదుపులో ఉందని, అవాంఛనీయ సంఘటనలను అదుపు చేసేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని అమరీందర్ సింగ్ తెలిపారు. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు కోర్టు విధించిన శిక్షను ప్రజలు ఆమోదించాలని, శాంతిని కాపాడాలని ఆయన కోరారు. మరో వైపు రోహతక్‌లోని సునారియా జైలు పరిసరాల్లో భద్రతను కట్టు దిట్టం చేశారు. కాగా, హర్యానాలోని సిర్సాలో దేరా సచ్ఛా సౌదా మద్దతుదారులు రెండు వాహనాలకు నిప్పు పెట్టారు. నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడకుండా చూసేందుకు సైనిక దళాలు కవాతు నిర్వహించాయి.

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా దీపక్ మిశ్రా



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఇటీవల నియమితులైన దీపక్ మిశ్రాతో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేహర్ స్థానంలో దీపక్ బాధ్యతలు స్వీకరించారు. 64 సంవత్సరాల దీపక్ మిశ్రా ఒడిశా హైకోర్టులో రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, రెవెన్యూ సేవలతో పాటు సర్వీస్ ట్రైబ్యునల్‌లో సేవలలు అందించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి తన వారసుడిగా మిశ్రాను స్వయంగా ఖేహర్ నామినేట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మిశ్రా ముంబయి దాడుల్లో యాకూబ్ మెమన్‌కు శిక్ష సహా పలు కీలక కేసుల్లో సంచలన తీర్పులు ఇచ్చారు. రామ మందిరం, బాబ్రీ మసీదుపై జరుగుతున్న విచారణ ధర్మాసనంలోనూ ఆయన న్యాయమూర్తిగా ఉన్నారు. 1977లో న్యాయవాద వృత్తి చేపట్టిన ఆయన ఒడిశా హైకోర్టుకు జనవరి 1996లో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆపై 1997లో మధ్య ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా, ఆపై 2009లో పాట్నా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేశారు. 2010 నుంచి ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఏడాది పాటు విధులు నిర్వహించిన మిశ్రాను 2011లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించారు.

మళ్లీ సీబీఐ ఎదుట కార్తీ చిదంబరం



న్యూఢిల్లీ : అవినీతి, ఫెరా ఉల్లంఘనల కేసులో కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి చిదంబరం కుమారుడు కార్తీ సోమవారం మరోసారి సీబీఐ ఎదుట హాజరయ్యారు. తన న్యాయవాదులతో కలసి వచ్చిన కార్తీని సీబీఐ అధికారులు దాదాపు 100కి పైగా ప్రశ్నలు అడిగినట్టు సమాచారం. ఈ నెల 23న విచారణ సందర్భంగా కార్తీని సీబీఐ ఎనిమిది గంటలకు పైగా ప్రశ్నించిన విషయం విదితమే. ఈ కేసులో సీబీఐ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈ నెల 18న సుప్రీం కోర్టు కార్తీ చిదంబరాన్ని ఆదేశించింది. ఇదే కేసులో సుప్రీం ఉత్తర్వులకు అనుగుణంగా మరి నలుగురిని సీబీఐ ప్రశ్నించనుంది. ముంబయికి చెందిన ఐఎన్ఎక్స్ మీడియాలో విదేశీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ లభించేలా వ్యవహరించినందుకు కార్తీకి రూ 3.5 కోట్ల ముడుపులు ముట్టాయని సీబీఐ ఆరోపిస్తోంది. ఆయనపై నేరపూరిత కుట్ర, మోసం, అక్రమ పద్ధతుల్లో డబ్బులు స్వీకరించారనే అభియోగాలపై ఈ ఏడాది మే 15న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

యూకేలో ఘోర రోడ్డు ప్రమాదం



లండన్ : బ్రిటన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది భారతీయులు దుర్మరణం పాలయ్యారు. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. గత 24 ఏళ్లలో ఇదే అత్యంత ఘోర రోడ్డు ప్రమాదమని అధికారులు తెలిపారు. బకింగ్‌హామ్‌షైర్‌లోని న్యూపోర్ట్ పాగ్నెల్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విప్రో ఐటీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో వెళుతున్న మినీ బస్ అదుపు తప్పి రెండు లారీలను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు విప్రో ఉద్యోగులు ఘటన స్థలంలోనే మృతి చెందగా మరో వ్యక్తి ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్ కూడా భారతీయుడే. మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు లారీ డ్రైవర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు పెట్టిన పోలీసులు కోర్టులో హాజరు పరచనున్నారు. 1993 నవంబర్ తరువాత బ్రిటిష్ మోటార్ వేపై జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదం ఇదేనని అధికారులు తెలిపారు. ఆ ప్రమాదంలో 12 మంది చిన్నారులు, వారి టీచర్ ప్రాణాలు కోల్పోయారు.

స్వైన్ ఫ్లూతో ఎమ్మెల్యే మృతి



జైపూర్ : రాజస్థాన్ బీజేపీ ఎమ్మెల్యే కిర్తీ కుమారి స్వైన్ ఫ్లూ కారణంగా మృతి చెందారు. భిల్వారా జిల్లాలోని మందల్‌ఘర్ నియోజకవర్గానికి ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్వైన్ ఫ్లూతో బాధపడుతున్న కిర్తీ కుమారిని జైపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఆదివారం ఆమె కుటుంబ సభ్యులు తరలించారు. అర్ధరాత్రి తరువాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో ఆమెను వెంటిలేటర్‌పై ఉంచారు. అయినప్పటికీ ఆమెను కాపాడలేకపోయారు. సోమవారం ఉదయం ఆమె తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరా రాజే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఆమె 83 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

పేలుడులో 13 మంది దుర్మరణం



కాబూల్ : ఆఫ్ఘనిస్తాన్ మరోమారు రక్తమోడింది. హెల్మాండ్ ప్రావిన్స్‌లో ఆదివారం జరిగిన కారు బాంబు దాడిలో 13 మంది దుర్మరణం పాలయ్యారు. మరి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడుకు సంబంధించి ఇప్పటి వరకు ఏ ఉగ్రవాద సంస్థా ప్రకటన చేయలేదు. ఇటీవల కాబూల్‌లోని ఓ షియా మసీదుపై ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 30 మంది మృతి చెందగా పలువురు గాయపడ్డారు. జిల్లా కేంద్రమైన నవాలో ఈ ఘటన జరిగినట్టు హెల్మాండ్ గవర్నర్ అధికార ప్రతినిధి ఒమర్ జ్వాక్ తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు పేర్కొన్నారు.

సైన్యానికి ట్రంప్ సూచన



వాషింగ్టన్ : ఉత్తర కొరియాతో దేశ భద్రతకు ముప్పు వచ్చే పరిస్థితి ఏర్పడితే, దాడికి వెనుకాడవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సైన్యానికి సూచించారు. అమెరికాతో పాటు దక్షిణ కొరియా కూడా ఉత్తర కొరియాను రెచ్చగొట్టేలా తొలి వ్యాఖ్యలు, చర్యలకు దిగరాదని సూచించిన ట్రంప్ సైన్యం మాత్రం యుద్ధం చేయడానికి ఏ క్షణమైనా సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చా రు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెడీగా ఉండాలని ట్రంప్ తెలిపి నట్టు అమెరికా రక్షణ శాఖ మంత్రి టిల్లర్సన్ తెలిపారు. తాము ఎదురు చూ స్తున్న సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు.

సన్నీ లియోన్‌పై సీఏఆర్ఏ మండిపాటు

న్యూఢిల్లీ : శృంగార తార సన్నీ లియోన్ దంపతులు దాదాపు రెండేళ్ల వయసు ఉన్న ఓ పాపను ఇటీవల దత్తత తీసుకున్నారు. సన్నీ లియోన్, ఆమె భర్త వెబర్ ఈ చిన్నారికి నిషా కౌర్ వెబర్ అని నామకరణం చేశారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకుంది. ఇదంతా బాగానే ఉంది కానీ, ఆ చిన్నారి ఫోటోను, ఆమె రంగు, రూపురేఖలను బయట పెట్టడం ద్వారా ఆమె ప్రైవసీ (గోప్యత)కి భంగం కలిగించారంటూ కేంద్ర ప్రభుత్వంలోని సీఏఆర్ఏ (సెంట్రల్ అడాప్షన్ అథారిటీ) ఆగ్రహం వ్యక్తం చేసింది.

చట్టం గొప్పదని రుజువైంది: రామ్‌దేవ్ బాబా



న్యూఢిల్లీ : దేశంలో చట్టానికి ఎవరూ అతీతులు కారని, తప్పు చేసిన వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని కోర్టు మరోసారి రుజువు చేసిందని యోగా గురువు రామ్‌దేవ్ బాబా అన్నారు. దేరా సచ్ఛా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు పదేళ్ల జైలు శిక్ష పడడంపై ఆయన స్పందించారు. గతంలో గుర్మీత్ కూడా రామ్‌దేవ్ బాబా 'పతంజలి' ఉత్పత్తులకు పోటీగా 'ఎంఎస్‌జి' పేరుతో 151కి పైగా రకాల సంప్రదాయ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకు వచ్చారు. ఈ ఉత్పత్తులకు పంజాబ్, హర్యానా ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. ఇప్పుడు అదే ప్రాంతాల్లో గుర్మీత్‌కు మద్దతుగా అల్లర్లు జరుగుతుండడం గమనార్హం.

ఫేస్‌బుక్‌తో వలేసి ముంచేసే ప్రభుత్వ కి'లేడీ' కటకటాల్లోకి



బెంగళూరు : ఫేస్‌బుక్‌లో తప్పుడు ఖాతాలు తెరిచి, అమ్మాయిలను పటాయించి, వారిని మోసం చేస్తున్న కేసులు ఎన్నో వెలుగులోకి వస్తున్న సంగతి తెలిసిందే. ఇక్కడ మాత్రం సీన్ రివర్స్ అయింది. ప్రభుత్వ ఉద్యోగినిగా ఉన్న ఓ యువతి ఫేస్‌బుక్‌లో తనకు పరిచయమైన వారిలో ధనవంతులను గుర్తించి, వారిని వలలో పడేసుకుని, ఆపై డబ్బు డిమాండ్ చేస్తూ తన పబ్బం గడుపుకుంటోంది. వారిని అలా ముంచుతున్న ఆ కిలేడీని కర్నాటక పోలీసులు కటకటాల వెనక్కు పంపారు. మరిన్ని వివరాల్లోకి వెళితే, మధుగిరి పట్టణంలోని రాష్ట్ర విద్యుత్ కార్యాలయంలో తుమకూరు జిల్లా దొగ్గనహళ్లికి చెందిన దొడ్డ మణి (28) క్లర్కుగా పని చేస్తోంది. గత మూడేళ్ల నుంచి ఫేస్‌బుక్ ఖాతాను నిర్వహిస్తూ, ధనవంతులైన వారిని గుర్తించి, వారికి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపేది. ఆపై వారితో స్నేహం చేసి, ప్రేమలోకి దింపి, సినిమాలకు, షికార్లకూ వెళ్లేది. ఆ సమయంలో వారితో సన్నిహితంగా ఉన్న ఫోటోలను తన మొబైల్‌లో నిక్షిప్తం చేసుకున్న తరువాత, తన అసలు స్వరూపాన్ని బయటపెట్టేది. తాను అడిగినంత డబ్బు ఇవ్వకుంటే, ఆ ఫోటోలను అప్‌లోడ్ చేస్తానని బెదరింపులకు పాల్పడుతుంది. ఆమె చేతిలో మోసపోయిన యువకుల్లో నలుగురు పోలీసులను ఆశ్రయించగా, మణిని అరెస్ట్ చేశారు. కేసును విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

మోడీ కూడా ఒక బాబానే: రాధే మా



న్యూఢిల్లీ : ఒకరి తరువాత ఒకరి చొప్పున బాబాలు కేసుల పాలై అరెస్టు కావడంపై రాధే మాను ప్రశ్నించగా 'మోడీకూడా ఒక బాబానే... మరి ఆయన ఎందుకు అన్నీ మంచి పనులే చేస్తున్నారు?' అంటూ అర్థం కాకుండా సమాధానం ఇచ్చింది. అలాగే ఆమెను దొంగ దేవతగా వర్ణిస్తూ బాలీవుడ్ నటుడు రిషి కపూర్ చేసిన ట్వీట్‌పై కూడా రాధే మా స్పందించింది. 'రిషి కపూర్ చాలా మంచి వ్యక్తి. అతను ఇంత వరకు ఏ తప్పూ చేయలేదు. నన్ను అవ మానించడం వల్ల శివుడు అతనికి తప్పు చేసే సౌకర్యం కల్పించాడు. త్వరలోనే ఆ మాటలకు ఆయనే సరైన సమాధానం చెబుతాడు' అని అంది. హర్యానా, పంజాబ్‌లలో రామ్ రహీమ్ అనుచరులు చేస్తున్న హింసాకాండ గురించి అడగగా 'నేను నిరంతరం శివుని భక్తిలోనే మునిగి తేలుతాను. ఒక సాధువురాలిగా నా బిడ్డల బాధ్యతలను చూసుకోవడానికే నాకు సమయం చాలడం లేదు. అందుకే బయట ఏం జరుగుతుందో పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకవేళ ఏదైనా జరిగినా అది శివుని ఆదేశం మేరకే జరిగిందని భావిస్తాను' అని వివరించింది.

తమిళ 'బిగ్‌బాస్'కు అతిథిగా మహేశ్ బాబు?



హైదరాబాద్ : సరాసరి తమిళంలో మొదటిసారి విడుదలవుతున్న తన చిత్రం 'స్పైడర్' ప్రచారం కోసం మహేశ్ బాబు తమిళ 'బిగ్‌బాస్' కార్యక్రమానికి అతిథిగా వెళ్లనున్నారని ఫిల్మ్ నగర్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. దసరా సందర్భంగా విడుదలవుతున్న ఈ చిత్రానికి తమిళనాడులో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడానికి మహేశ్ బిగ్‌బాస్ కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కమలహాసన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమానికి తమిళ ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో సినిమా ప్రచారం కోసం ఈ కార్యక్రమాన్ని ఎంచుకోవడంపై సినీ వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే ఈ వార్తకు సంబంధించి ఎలాంటి అధికారిక సమాచారమూ రాలేదు.

ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న 'స్పైడర్' చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో నిర్మించారు.

గుర్మీత్ బాబాకు జీవిత ఖైదు కరెక్టు

న్యూఢిల్లీ : రాక్ స్టార్ బాబాగా ఇంత వరకు కీర్తనలు, భజనలు విన్న రామ్ రహీమ్ గుర్మీత్ బాబాకు జైలు శిక్ష ఖరారు కావడంతో ఆయన మద్దతుదారులు విధ్వంసానికి దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గుర్మీత్ బాబాతో పాటు ఆయన మద్దతుదారులపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు జీవిత ఖైదు వేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. బాబా పేరుతో గుర్మీత్ చేసిన ఘోరాలు ఒకఎత్తు అయితే, ఆయన అనుచరులు చేసిన విధ్వంసం మరొక ఎత్తు అని వారు అంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి, తీవ్ర ఆస్తి నష్టానికి పాల్పడడంతో పాటు ప్రజలను భయభ్రాంతులను చేశారని వారు ఆరోపిస్తూ, ఇలాంటి వ్యక్తులకు కఠినమైన శిక్షలు విధించాల్సిందేనని డిమాండ్ చేశారు.

బాధితుల మద్దతుదారుల ఆక్షేపణ

రోహతక్: రాక్ స్టార్ బాబాగా పేరొందిన రామ్ రహీమ్ గుర్మీత్ సింగ్ బాబాకు రోహతక్ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 20 ఏళ్లు జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. దీనిపై బాధితుల మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిగా నిర్ధారణ అయిన తరువాత 20 జైలు శిక్ష విధించడమేమిటని ప్రశ్నించారు. గుర్మీత్‌కు విధించిన శిక్షను వారు కంటితుడుపు చర్యగా అభివర్ణించారు. శిక్ష విధించడంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని వారు ఆరోపించారు. అనామకుడు నిందితుడైతే శిక్ష ఇలా ఉండేది కాదని వారు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈ కేసులో చిత్తశుద్ధితో వ్యవహరించలేదని వారు పేర్కొన్నారు. బాధితుల తరపున ఈ శిక్షను ఎలా అంగీకరించగలరని వారు ప్రశ్నించారు. అత్యాచారాలకు ఇలాంటి శిక్షలు విధిస్తే భవిష్యత్‌లో అత్యాచారాలు ఆగుతాయా అని వారు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి పళనిస్వామికి షాక్



- పార్టీ జిల్లా పదవి నుంచి తొలగించిన దినకరన్
- డీఎంకేతో కలసి ప్రభుత్వం ఏర్పాటుకు యత్నాలు
- పళని, పన్నీర్‌లకు కొత్త తలనొప్పి
- 40 మంది ఎమ్మెల్యేల జంప్?

చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామికి టీటీవీ దినకరన్ ఝలక్కిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడి పదవి నుంచి ఆదివారం ఆయనను తప్పించారు. అంతేకాక పళని, పన్నీర్ వర్గానికి చెందిన పలువురిని తప్పించి వారి స్థానంలో తన మద్దతుదారులను నియమించారు. దినకరన్ ఆదేశాలపై పళని, పన్నీర్ వర్గాలు స్పందించాయి. పార్టీ కార్యకలాపాల్లో తలదూర్చే ఎటువంటి అధికారమూ అతడికి లేదని తేల్చి చెప్పాయి. ఆయన ఆదేశాలు చెల్లవని పేర్కొన్నాయి. కాగా, మరో వైపు దినకరన్ పక్షంలో చేరుతున్న ఎమ్మెల్యేల సంఖ్య క్రమంగా పెరుగుతుండడంతో పళని, పన్నీర్ వర్గాల్లో గుబులు రేగుతోంది. ఇంకో వైపు ప్రతిపక్ష డీఎంకేతో కలసి దినకరన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారని, ఈ మేరకు డీఎంకే, దినకరన్ మధ్య ఒప్పందం జరిగిందని సీనియర్ అడ్వొకేట్ సుబ్రహ్మణ్యస్వామి చెప్పడంతో తమిళ రాజకీయాలు మరోమారు వేడెక్కాయి. జయలలిత మరణానంతరం పార్టీలో అప్పట్లో చోటు చేసుకున్న పరిణామాల వంటివి మరోసారి మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తన మద్దతుదారులైన 22 మంది ఎమ్మెల్యేలతో రిసార్టులో కూర్చున్న టీటీవీ దినకరన్ ఏ క్షణమైనా పార్టీని అధికారంలోంచి దించేస్తానని, తన వైపు మరి కొంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం పళనిస్వామి, డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వం దీటుగా స్పందించారు. తమిళనాడులోని రాయపేట వేదికగా జరిగిన సర్వసభ్య సమావేశంలో పార్టీ చీఫ్ పదవి నుంచి వీకే శశికళను బహిష్కరిస్తూ తీర్మానం చేశారు. అంతే కాకుండా పార్టీ చీఫ్‌గా శశికళ జైలుకు వెళ్లకముందు చేపట్టిన పార్టీ నియామకాలన్నిటిని రద్దు చేశారు. శశికళతో పాటు ఆమె సోదరి కుమారుడు టీటీవీ దినకరన్‌ను కూడా పార్టీలోని అన్ని పదవుల నుంచి బహిష్కరిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. అంతే కాకుండా తమిళనాట అత్యంత ప్రజాదరణ కలిగిన జయ టీవీతో పాటు నమదు ఎంజీఆర్ మేగజీన్‌లను కూడా ఇకపై పార్టీ నిర్వహిస్తుందని ప్రకటించారు. దీంతో పన్నీర్‌సెల్వం పట్టిన పంతాన్ని నెగ్గించుకున్నట్లు అయింది. దీనిపై దినకరన్ ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. ఎన్డీయే ప్రభుత్వంలో చేరాలని అన్నా డీఎంకే నిర్ణయం తీసుకున్న వేళ, ఆ ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యేల సంఖ్య గణనీయంగా పెరిగింది. సోమవారం జరిగిన కీలక సమావేశానికి 40 మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంతో తమిళనాడు సీఎం ఎడప్పాడి పళనిస్వామి, డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వంలకు కొత్త తలనొప్పి మొదలైంది. దినకరన్ వర్గం బలం పెరుగుతోందన్న సంకేతాలు మరింత బలంగా వెలువడుతున్నాయి. శశికళ వర్గీయులపై పూర్తిగా వేటు వేసే దిశగా, సోమవారం రాయపేటలోని కార్యాలయంలో సమావేశం కావాలని అన్నా డీఎంకే శాసనసభా పక్షం పిలుపు ఇవ్వగా, 40 మంది ఎమ్మెల్యేలు రాలేదు. ఇప్పటికే 22 మంది దినకరన్ వర్గ ఎమ్మెల్యేలు పుదుచ్చేరిలోని ఓ రిసార్టులో మకాం వేయగా, ఇప్పుడు మరింత మంది పళనికి వ్యతిరేకంగా మారడం గమనార్హం. ఇక దినకరన్‌కు అనుకూలంగా స్లీపర్ సెల్స్ కూడా ఉన్నాయని, ఏ క్షణమైనా దినకరన్ వెంట వెళ్లిపోతారని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
29 ఆగస్టు 2017

యార్కర్ల కింగ్‌కు పాండ్యా విషెస్



కొలంబో : భారత యువ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా యార్కర్ల కింగ్, శ్రీలంక పేసర్ లసిత్ మలింగాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు. సోమవారంతో 34వ ఏట అడుగుపెట్టిన ఈ యార్కర్ల దిగ్గజానికి పాండ్యా అతనితో దిగిన సెల్ఫీ ఫోటోను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంటు మలింగాకు విషెస్ చెప్పాడు. 'హ్యాపీ బర్త్‌డే యార్కర్ల కింగ్.. నవ్వుల రాజా' అంటూ ఈ ఏడాది నీ జీవితంలో గొప్పది కావాలని ఆశిస్తున్నానని ట్వీట్ చేశాడు. ఇక ఈ ఇద్దరు ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో 2009 నుంచి మలింగా ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తుండగా పాండ్యా తన క్రికెట్ ప్రయాణాన్ని 2005లో ముంబయితోనే మొదలు పెట్టారు. ఐపీఎల్‌లో 110 మ్యాచ్‌లు ఆడిన మలింగా 154 వికెట్లు పడగొట్టి పొట్టి క్రికెట్‌లో మంచి గుర్తింపు పొందాడు. శ్రీలంక తరపున 202 వన్డేల్లో ఒకే మ్యాచ్‌లో 7 సార్లు 5 వికెట్లు పడగొట్టిన మలింగా మొత్తం 299 వికెట్లు తీసుకున్నాడు. ఇక భారత్‌తో జరుగుతున్న 5 వన్డేల సీరీస్‌లో ఇప్పటికే భారత్ 3 గెలిచి సీరీస్ నెగ్గగా అంతకు ముందు 3-0తో టెస్టు సీరీస్‌ను కూడా కైవసం చేసుకుంది.

ఛేదనలో ధోనీనే టాప్

కొలంబో : భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ మ్యాచ్‌లను విజయవంతంగా ముగించడంలో దిట్ట అని అందరికీ తెలుసు. ఎన్నో మ్యాచ్‌లకు తనదైన శైలిలో విన్నింగ్ షాట్ కొట్టి నాటౌట్‌గా నిలిచి జట్టుకు విజయాలు అందజేశాడు. తాజాగా భారత్, శ్రీలంక మధ్య జరిగిన మూడో వన్డేల్లోనూ ధోనీ 67 పరుగులతో నాటౌటగా నిలిచిన సంగతి తెలిసిందే. గొప్ప ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న ధోనీ ప్రపంచ క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డును అందుకున్నాడు. ఛేదనలో నాటౌట్‌గా నిలిచి జట్టుకు విజయాలు అందించిన ఆటగాళ్ల జాబితాలో ధోనీ అగ్ర స్థానంలో నిలిచాడు. ఇప్పటి వరకు 299 వన్డేలు ఆడిన ధోనీ మొత్తం 121సార్లు నాటౌట్‌గా నిలిచాడు. లక్ష్య ఛేదనలో



40 సార్లు నాటౌట్‌గా నిలిచి రికార్డు సృష్టించాడు. ఆ తరువాతి స్థానాల్లో జాంటీ రోడ్స్ (33), ఇంజమామ్ ఉల్ హక్ (32), రికీ పాంటింగ్ (31) ఉన్నారు.

సింధూను చూసీ చూసీ
నా పెట్రోల్ అయిపోయింది : సైనా నెహ్వాల్

గ్లాస్గో : ఆదివారం రాత్రి గ్లాస్గోలో జరిగిన వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లో అద్భుత రీతిలో పోరాడి రజత పతకానికే పీవీ సింధూ పరిమితమైనప్పటికీ, వేనోళ్ల ప్రశంసలను అందుకుంటోంది. ఆమె హైదరాబాద్ స్నేహితురాలు, మ్యాచ్ ఆసాంతం అభిమానుల మధ్య కూర్చుని వీక్షించిన ఏస్ షట్లర్ సైనా నెహ్వాల్, సింధూ ఆట తీరుపై స్పందిస్తూ, పొగడ్తలు గుప్పించింది. ఈ మ్యాచ్‌లో సింధూ ఆటతీరు అద్భుతమని, ఫైనల్‌లో తాను ఆడి ఉంటే, కచ్చితంగా ఓడిపోయి ఉండేదాన్నని అంది. 'సింధూ మ్యాచ్‌ను చూసీ చూసీ, నాలో పెట్రోల్ అయిపోయింది. నేను చూసిన మ్యాచ్‌లలో ఇదో అద్భుతం. సింధూను ప్రోత్సహిస్తూ నేను అలసిపోయాను' అని వ్యాఖ్యానించింది. కాగా, సైనా నెహ్వాల్ వరల్డ్ చాంపియన్‌షిప్ షటిల్ పోటీల్లో ఇండియాకు తొలి పతకాన్ని సాధించిన మహిళగా రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే.



జిల్లా పోలీసింగ్ ఆధునికీకరణకు శ్రీకారం

- సైబర్ క్రైమ్‌పై ఉక్కుపాదం
- పటిష్ఠ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం
- సైబర్, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఏర్పాటుకు కసరత్తు
- ప్రతి జిల్లా, కమిషనరేట్‌కు రూ. 3 కోట్లు విడుదల

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలో శాంతిభద్రతలు పటిష్టంగా అమలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిడవిల్లాలని, శాంతినెలకొంటే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ పలు మార్లు ప్రకటించిన విషయం తెలిసిందే!. ఇందులో భాగంగానే పోలీస్ శాఖ ఆధునీ కరణలో భాగంగా జిల్లా పోలీస్ కమిషనరేట్లలో టెక్నాలజీ పరిచయానికి ఉన్నతాధికారులు కసరత్తు మొదలుపెట్టారు. సీసీటీవీల ఏర్పాటుపై ఇప్పటికే కార్యాచరణ ప్రకటించిన పోలీస్ అధికారులు సైబర్ ల్యాబ్‌లు, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్టు ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. ఇందుకుగాను రూ.150 కోట్లు కేటాయించగా, ప్రతీ జిల్లా/కమిషనరేట్‌కు రూ.3 కోట్ల చొప్పున విడుదల చేసినట్టు తెలిసింది. సైబర్ క్రైమ్‌ను నియంత్రించేందుకు ప్రతీ జిల్లా పోలీస్/కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్ వింగ్, దానికి అనుసంధానంగా ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. అక్కడి నుంచే జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ నియంత్రణపై శిక్షణ ఇవ్వనున్నట్టు ఉన్నతాధికారులు తెలిపారు.

మరో 100 కోట్లకు ప్రతిపాదనలు : హైదరాబాద్ కమిషనరేట్‌లో ఉపయోగిస్తున్న సెక్యూరిటీ యాప్స్‌ను జిల్లాల్లో కూడా ప్రవేశపెట్టేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టనున్నారు. సంచలనాత్మకంగా మారే కేసుల్లో కీలక ఆధారాల సేకరణకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కీలకం కావడంతో రీజియన్ల వారీగా ఏర్పాటుకు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. అదే విధంగా జిల్లాకో అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ఫోరెన్సిక్ వ్యవస్థ ఏర్పాటుకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు మొదటి దశలో భాగంగా రూ.150కోట్లు కేటాయించగా, మరో దఫాలో రూ.100కోట్లకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిసింది.



అప్పుడు గాయంతో...
ఇప్పుడు పతకంతో...



న్యూఢిల్లీ : తాజాగా ముగిసిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. సెమీ ఫైనల్‌లో జపాన్ క్రీడాకారిణి ఒకుహర చేతిలో ఓడిన సైనా కాంస్యంతో సరిపెట్టుకుంది. ఏడాది క్రితం సైనా కాలికి గాయంతో శస్త్రచికిత్స చేయించుకుంది. 2016 కాలికి గాయం కారణంగా ఏడాది క్రితం రియో ఒలింపిక్స్‌లో సైనా తనదైన ప్రదర్శన చేయలేకపోయింది. దీనితో మధ్యలోనే ఇంటి ముఖం పట్టింది. భారత్ చేరుకోగానే సైనా ఏమాత్రం ఆలోచించకుండా కాలికి శస్త్ర చికిత్స చేయించుకుంది. దీనితో కొంత కాలం ఆటకు దూరమైంది. 2016 చివర్లో రాకెట్ పట్టిన సైనా పలు టోర్నీలు ఆడింది. తాజాగా ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని గెలిచింది. సోషల్ మీడియాలో తరచూ చురుగ్గా ఉండే సైనా తాజాగా ఓ పోస్టు పెట్టింది. 'సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున మోకాలి గాయానికి శస్త్ర చికిత్స చేయించుకున్నాను. ఈ ఏడాది ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాను. ఎంతో సంతోషంగా ఉంది' అని పేర్కొన్న సైనా శస్త్రచికిత్స సంబంధించిన ఫోటోతో పాటు పతకం గెలిచిన ఫోటోను జత చేసి అభిమానులతో పంచుకుంది. 2015లో ఇదే టోర్నీలో సైనా రజతం గెలిచిన సంగతి తెలిసిందే.

'అవార్డు అందుకోలేను'



న్యూఢిల్లీ : భారత క్రికెటర్ చతేశ్వర పుజారాకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మక అర్జున అవార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. మంగళవారం రాష్ట్ర పతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా సుమారు 17 మంది క్రీడాకారులు అర్జున అవార్డులను అందుకోను న్నారు. మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అర్జున అవార్డు దక్కిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చతేశ్వర పుజారా మాట్లాడుతూ, 'అర్జున అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నాను. ఇంగ్లాండ్‌లోని నాటింగ్‌హామ్‌షైర్ కౌంటీ క్రికెట్‌తో చేసుకున్న ఒప్పందం కారణంగా మ్యాచ్‌లు ఆడేందుకు వెళుతున్నాను. అందు వల్లే అందులేక పోతున్నాను' అని తెలిపాడు. ఈ అవార్డు దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉందని, తన ఆటకు సరైన గుర్తింపు లభించిందని అతను చెప్పా డు. క్రికెట్ ఆడేందుకు ఏ అవకాశం వచ్చినా వదులుకోను అని పుజారా తెలిపాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన టెస్టు సీరీస్‌లో పుజారా 309 పరుగులు సాధించాడు. ఇప్పటి వరకు 51 టెస్టులు ఆడిన పుజారా 4,107 పరుగులు చేశాడు.

సైనా, సింధుకు రాష్ట్రపతి అభినందనలు

న్యూఢిల్లీ : ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో తొలిసారి రెండు పతకాలు సాధించిన భారత క్రీడాకారిణులు పివి సింధు, సైనా నెహ్వాల్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభినందించారు. వీరి విజయాలకు దేశం గర్విస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా వీరి విజయాలను అభినందిస్తూ ట్వీట్ చేశారు. సింధు ఆటను చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రజతం సాధించి సింధు, కాంస్యం సాధించిన సైనాకు ప్రోత్సాహకరంగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నగదు బహుమతులను ప్రకటించింది. సింధుకు రూ. 10 లక్షలు, సైనా నెహ్వాల్‌కు రూ. 5 లక్షలు అందజేస్తామని బాయ్ అధ్యక్షుడు హిమాంత బి శర్మ తెలిపారు.

ఓ కాలు లేకున్నా పాక్‌పై క్రికెట్ ఆడే తీరుతానన్న ధోనీ

గుర్తు చేసి పొగడ్తలు గుప్పించిన ఎమ్మెస్కే

కొలంబో : సరిగ్గా రెండు వారాల క్రితం భారత్, శ్రీలంక దేశాల మధ్య జరిగే వన్డే సీరీస్‌కు టీమ్‌ను ఎంపిక చేస్తున్న వేళ, చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ, మహేంద్ర సింగ్ ధోనీ భారత క్రికెట్ జట్టులో 'ఆటోమేటిక్ చాయిస్' ఏమీ కాదు అని వ్యాఖ్యానించి విమర్శల పాలైన సంగతి తెలిసిందే. కట్ చేస్తే... ఇప్పుడాయన అభిప్రాయం పూర్తిగా మారిపోయింది. లంకతో రెండవ, మూడవ వన్డే మ్యాచ్‌లలో ఇండియా విజయం సాధించడానికి ధోనీ బ్యాటింగ్ ఎంతగా సహకరించిందో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఇక ఆదివారం మ్యాచ్ తరువాత ప్రసాద్ స్పందిస్తూ, ధోనీని పొగడ్తలతో ముంచెత్తాడు. ఆసియా కప్‌లో పాకిస్తాన్ తో జరిగిన మ్యాచ్ ముందు జరిగిన ఓ ఘటనను గుర్తు చేసుకున్నాడు. ఆ సమయంలో ధోనీ వెన్నునొప్పితో బాధ పడుతున్నాడని, అదే విషయాన్ని తాను ప్రస్తావించగా, తనకు ఓ కాలు విరిగినా పాక్‌తో మ్యాచ్ ఆడి తీరుతానని ధోనీ స్పష్టం చేశాడని, అతని నిబద్ధత తనకెంతో నచ్చిందని చెప్పాడు.

ఐపీఎల్ ప్రసార హక్కుల ఇ-వేలం పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రసార హక్కులను ఇ-వేలం ద్వారా కేటాయించాలని కోరుతూ బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టివేసింది. వినోద్ రాయ్ నేతృత్వంలో కోర్టు నియమించిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ కూడా ఇ-వేలం ప్రక్రియకు విముఖత తెలియజేసింది. ప్రసార హక్కులను సాధారణ వేలం ద్వారా జారీ చేయడమే లాభదాయకమని కమిటీ సూచించింది. ఇ-వేలం ద్వారా ప్రసార హక్కులను జారీ చేయడం వల్ల బీసీసీఐకి రూ. 360- 700 కోట్ల వరకు నష్టం వస్తుందని కమిటీ అభిప్రాయపడింది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని సుప్రీం కోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది.

కాకినాడపై నంద్యాల నీడ పడేనా



- కార్పొరేషన్ ఎన్నికలకు పోలింగ్ నేడు
- కాకినాడలో 48 డివిజన్లకు ఎన్నికలు
- నంద్యాల ఫలితంతో కొత్త జోష్‌తో టీడీపీ
- మేయర్ సీటు తమ మాదేనంటున్న వైసీపీ
- 17 సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్

కాకినాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు మంగళవారం పోలింగ్ జరగనుంది. నంద్యాల విజయంతో అధికార పార్టీ కొత్త జోష్‌తో ఉండగా ప్రతిపక్ష వైసీపీ నేతలు మాత్రం అధిక డివిజన్లలో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించి మేయర్ సీటు సొంతం చేసుకుంటామని చెబుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రభావం ఈ ఎన్నికలపై కూడా ఉంటుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. మరోవైపు ప్రతిపక్ష వైకాపా నేతలు మాత్రం ఆ ఎన్నికలకు, ఈ ఎన్నికలకు తేడా ఉంటుందని చెబుతున్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. చివరి రోజున టీడీపీ, వైసీపీ అధినేతలు చంద్రబాబు, జగన్ ఆయా పార్టీల అభ్యర్థుల తరపున రోడ్‌షోలు నిర్వహించారు. పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి కూడా పార్టీ అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. మొత్తం 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. టీడీపీ 39 స్థానాల్లో, మిత్రపక్షం బీజేపీ 9 స్థానాల్లో, వైసీపీ 48 డివిజన్లలోనూ పోటీ చేస్తోంది. కాంగ్రెస్ 17 సీట్లలో పోటీ చేస్తుండగా ఆరు చోట్ల ప్రభావితం చూపే అవకాశం ఉంది. కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగిసింది. ఈనెల 17 నుంచి 10 రోజుల పాటు ప్రచార పర్వం ఉధృతంగా సాగింది. 48 డివిజన్లలో ఎక్కడ చూసినా మైకులహోరు వినిపించింది. ఆదివారం సాయంత్రం అయిదు గంటలతో మైకులు మూగబోయాయి. చివరి రెండు రోజులు ప్రచారంలో ప్రధాన పార్టీల ముఖ్య నేతలు పోటీ పడ్డారు. తెలుగుదేశం పార్టీ తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైకాపా అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ చివరి రోజు ప్రచారం నిర్వహించారు. ఇక బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి ఆయా పార్టీల అధ్యక్షులు ప్రచారంలో పాల్గొన్నారు. నగరపాలక ఎన్నికల పోలింగ్ ఈనెల 29వ తేదీన జరగనుంది. మరోవైపు ఎన్నికల ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంపై దృష్టి నిలిపారు. ఆదివారంతో ప్రచారం ముగియడంతో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ఆయా పార్టీల నాయకులు భారీగా నజరానాలు అందిస్తున్నారు. ఓటుకు రూ.రెండు వేల నుంచి రూ. అయిదు వేల వరకు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిసింది. గుట్టుచప్పుడు కాకుండా ఈ పంపకాలు జరిగిపోతున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు కాకినాడకు అయిదు కిలోమీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు ఇదీ నిబంధన

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చును నిర్ణయించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం కార్పొరేటర్గా పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.1.50 లక్షలు మించడకూడదని ఉత్తర్వులు ఇచ్చారు. అభ్యర్థి నామపత్రాలు దాఖలు చేసిన నాటి నుంచి ఖర్చు చెప్పాలా, లేక నామపత్రాల ఉపసంహరణ గడువు పూర్తయిన తరువాత ప్రచారం కోసం అయ్యే ఖర్చును లెక్క కడతారా అనేది అధికారులు స్పష్టత ఇవ్వలేదు. ఎన్నికల నిమిత్తం చేసే ప్రతీ పైసాకు అభ్యర్థులు లెక్కలు చెప్పాల్సిన అవసరం ఉంది. లెక్కల పత్రాలను నగరపాలక సంస్థకు సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం రూ.1.50 లక్షలు మాత్రమే ప్రతీ అభ్యర్థి ఖర్చు చేయాలని నిబంధన విధించారు. కాకినాడ నగరపాలక సంస్థలో 50 డివిజన్లు ఉండగా ప్రస్తుతం 48 డివిజన్లకే ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్కో డివిజన్ నుంచి ముగ్గురు, నలుగురు అభ్యర్థులు పోటీ చేసినా మొత్తం ఖర్చు రూ.25 కోట్లకు మించకూడదు. మరి జిల్లా కేంద్రం కాకినాడలో ఏడేళ్లు తరువాత జరుగుతున్న ఎన్నికల్లో ధన ప్రవాహం జోరుగా సాగినట్లు సమాచారం.



నంద్యాలలో హస్తం భూస్థాపితం?

- నోటాకు దీటుగా కాంగ్రెస్‌కు ఓట్లు
- నేతల్లో నైరాశ్యం... కార్యకర్తల్లో నిరుత్సాహం
- 2019 నాటికి కాంగ్రెస్ కోలుకునే అవకాశం లేదు

(హైదరాబాద్, న్యూస్ నెట్‌వర్క్): నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం విజయం సాధించింది. తెలుగుదేశం అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి తన సమీప ప్రత్యర్థి పార్టీ వెకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై భారీ ఆధిక్యంతో గెలుపొందారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో సీమాంధ్రలో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కనీసం గట్టి పోటీ ఇవ్వాలని తీవ్రంగా యత్నించింది. అయితే తాజా ఫలితాలు వారి ఆశలపై నీళ్లు జల్లాయి. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు కేవలం 1382 ఓట్లు మాత్రమే పోల్‌కావడం పార్టీ ఎంత పతనావస్థలో ఉందో వెల్లడిస్తోంది.రాష్ట్ర విభజన అనంతరం 2014లో లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్‌కు చెందిన లోక్‌సభ అభ్యర్థులు, అసెంబ్లీ అభ్యర్థులు సీమాంధ్రలో దారుణంగా ఓటమి పాలయ్యారు. కనీసం ఒక్క సీటులో కూడా విజయం సాధించలేకపోయారు. కొన్ని స్థానాల్లో ఓట్లు భారీగా సాధించినప్పటికీ అది కేవలం అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్టపై వచ్చిన ఓట్లు కావడం గమనార్హం. పార్టీ అధినేత్రి సోనియాగాంధీతో సహా పలువురు కీలక కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రచారసభలకు ప్రజలు అధికసంఖ్యలో రాకపోవడం విశేషం. 2014లో నంద్యాల ఎన్నికలో వైకాపా అభ్యర్థిగా పోటీచేసిన భూమా నాగిరెడ్డి విజయం సాధించారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ తరపున రంగంలోకి దిగిన రాకేశ్‌రెడ్డికి కేవలం 2459 ఓట్లు మాత్రమే వచ్చాయి.

తాజా ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు 1382 ఓట్లు సాధించింది. దీంతో కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో పునర్వైభవం సాధించాలన్న ఆశలు ఇప్పట్లో వాస్తవరూపం దాల్చే సూచనలు లేవని చెప్పవచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో భిన్నంగా జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థికి పోలైన ఓట్లు చూస్తే.. నోటాకు వచ్చిన ఓట్లతో పోటీ పడినట్లుగా అనిపించక మానదు. తొలి రౌండ్ ప్రారంభమైనప్పటి నుంచి ఏ ఒక్క రౌండ్‌లోనూ 100 ఓట్లు దాటి పోలవకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.మరో 30ఏళ్ల వరకు కాంగ్రెస్ కోలుకోలేదని రాజకీయ పండితులు జోస్యం చెబుతున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044